


సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 15 | సంచిక: 343

SUNDAY Special | ఆదివారం 5-3-2023

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



మహిళల ప్రీమియర్ లీగ్ షురూ

తొలిసారి నిర్వహిస్తున్న మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) శనివారం ముంబైలో ఘనంగా ప్రారంభమైంది. ఐదు జట్లు పాల్గొంటున్న ఈ టోర్నీ తొలి మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ 143 పరుగుల భారీ తేడాతో గుజరాత్ జెయింట్స్‌పై ఘన విజయం సాధించింది. మ్యాచ్‌కు ముందు జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమం ఆకట్టుకుంది. -12లో



ప్రగతి పథంలో భారత్

నూతన ఆవిష్కరణల కోసం పెద్దఎత్తున పెట్టుబడులను కేటాయిస్తే భారత్ మరింత సర్వతోముఖాభివృద్ధిని సాధిస్తుందని బిల్‌గేట్స్ అన్నారు. - వివరాలు 6లో▶



టాప్ గేర్‌లో మౌలికాభివృద్ధి

మౌలికాభివృద్ధి టాప్‌గేర్‌లో కొనసాగితే 2047కల్లా భారత్ సంపన్న దేశంగా అవతరించగలదని ప్రధాని మోదీ అభిలషించారు. - వివరాలు 6లో▶



స్పుత్నిక్ టీకా సృష్టికర్త హత్య

రష్యా శాస్త్రవేత్త, స్పుత్నిక్ టీకా సృష్టికర్తల్లో ఒకరైన ఆండ్రీ బొటికోవ్ మాస్కోలోని తన అపార్ట్‌మెంట్‌లో హత్యకు గురయ్యారు. - వివరాలు 6లో▶



చందమామ మరింత దూరమా?

ఏటా 3.8 సెంటీమీటర్లు భూమికి దూరంగా జరుగుతున్న జాబిల్లి. లూనార్ రిసెషన్‌పై లండన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ పరిశోధనలు. - వివరాలు 6లో▶

‘రిజర్వ్’ కావాల్సిందే!

రాష్ట్రంలోని 31 ఎస్సీ, ఎస్టీ రిజర్వ్‌డ్ అసెంబ్లీ స్థానాలు దక్కించుకోవడంపై కాంగ్రెస్ ఫోకస్

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శులకు సమన్వయకర్తలుగా బాధ్యతలు
- వారం రోజుల్లో నియమించేందుకు ఏర్పాట్లు
- దళిత, గిరిజన సమస్యలను గుర్తించి కేడర్‌కు ప్రత్యేక అవగాహన కార్యక్రమం
- ‘లీడర్‌షిప్ డెవలప్‌మెంట్ మిషన్’ పేరిట ప్రత్యేక కసరత్తు
- ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వ్యూహాల రూపకల్పన
- అసెంబ్లీ నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రత్యేక కమిటీలు
- రాష్ట్ర కమిటీ చైర్మన్‌గా రేవంత్‌రెడ్డి



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని 31 ఎస్సీ, ఎస్టీ రిజర్వ్‌డ్ అసెంబ్లీ నియోజకవర్గాలపై కాంగ్రెస్ పార్టీ ప్రత్యేకంగా ఫోకస్ చేసింది. గత ఎన్నికల్లో వీటిలో పదింటిని గెలుచుకున్న ఆ పార్టీ.. ఈసారి మొత్తం స్థానాలను తన ఖాతాలో వేసుకునే దిశగా వ్యూహాలకు పదును పెడుతోంది. ఇందుకోసం రిజర్వ్‌డ్ నియోజకవర్గాల్లో సమన్వయకర్తల నియామకం, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గాల స్థాయి కమిటీల ఏర్పాటు, స్థానిక సమస్యల గుర్తింపు, కేడర్‌కు శిక్షణ, అవగాహన, రాష్ట్ర స్థాయిలో ‘సామాజిక న్యాయ సదస్సు’ నిర్వహణ వంటి కార్యక్రమాలకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ మేరకు ‘లీడర్‌షిప్ డెవలప్‌మెంట్ మిషన్ (ఎల్‌డీఎం)’ పేరిట ప్రత్యేకంగా కసరత్తు చేస్తోంది. దీనిపై ఏర్పాటు చేసిన పార్టీ కమిటీ శనివారం గాంధీభవన్‌లో భేటీ అయింది. ఈ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే, ఏఐసీసీ నేత కొప్పుల రాజు, ఏఐసీసీ కార్యదర్శులు నదీమ్ జావేద్, మిగతా 3వ పేజీలో ▶

విభేదాలు పక్కన.. యాత్రలు పక్కాగా..

మండల కాంగ్రెస్ అధ్యక్షుల భేటీలో మాణిక్‌రావ్ ఠాక్రే - 3లో



గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు వేదికపై ప్రముఖ పారిశ్రామికవేత్తలతో కేంద్ర మంత్రులు సర్బానంద సోనోవాల్, కిషన్‌రెడ్డి, ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

పెట్టుబడుల సదస్సు సూపర్ హిట్

- దేశ పారిశ్రామిక దిక్సూచి ఏపీ అంటూ జీఐఎస్‌లో కార్పొరేట్ దిగ్గజాల ప్రశంసలు
- రెండు రోజుల్లో 378 ఒప్పందాలు.. రూ.13.41 లక్షల కోట్ల పెట్టుబడులు
- 6.09 లక్షల మందికి ఉపాధి అవకాశాలు

- వివరాలు 10లో▶

స్టీల్ బ్రిడ్జి నగరానికే తలమానికం..: కేటీఆర్



ఇందిరాపార్క్ నుంచి వీఎస్‌టీ వరకు రూ.440 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఎలివేటెడ్ స్టీల్ బ్రిడ్జి పనులను పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పరిశీలించారు. వంతెన పనులు నత్తనడకన సాగుతుండటంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జూన్ 2వ తేదీలోపు పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

- వివరాలు 7లో▶

క్లిష్టమైన సర్జరీలకు ఢిల్లీ ఎయిమ్స్ తర్వాత నిమ్సే!



- విదేశీ నిపుణులను తీసుకొచ్చి క్లిష్టమైన సర్జరీలు చేసిన ఘనత ఢిల్లీ ఎయిమ్స్ తర్వాత నిమ్స్‌కే ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. నిమ్స్ విస్తరణకు ఏర్పాట్లు చేస్తున్నామని, మరో 2 వేల పడకలు అందుబాటులోకి వస్తాయని ఆయన వెల్లడించారు.

- వివరాలు 14లో▶

ఎన్నికల ‘రూట్’లో బీజేపీ రథయాత్రలు!

రాష్ట్రంలో ముఖ్యనేతలంతా పాల్గొనేలా ఒకేసారి ఐదు యాత్రలు

- స్థానికంగా లోక్‌సభ స్థానాల పరిధిలోనూ నిర్వహణకు నిర్ణయం
- పార్టీ శ్రేణులంతా క్షేత్రస్థాయిలోనే ఉండేలా కార్యాచరణ ప్రణాళిక
- అమిత్ షా, నడ్డా, రాజ్‌నాథ్ సహా జాతీయ నేతల వరుస పర్యటనలు
- తొలుత 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో.. తర్వాత 10 ఉమ్మడి జిల్లాల్లో సభలు
- ఏప్రిల్ చివరిలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో మోదీ బహిరంగ సభ
- తెలంగాణ ఎన్నికలకు రోడ్‌మ్యాప్ సిద్ధం చేసిన బీజేపీ అధినాయకత్వం



సాక్షి, హైదరాబాద్: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైనా కాషాయ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా బీజేపీ రథయాత్రలకు సిద్ధమైంది. వీలైనంత ఎక్కువ మంది ముఖ్య నేతలను భాగస్వాములను చేయడంతోపాటు.. తక్కువ సమయంలో ఎక్కువ మంది ప్రజలను కలుసుకోవడానికి రథయాత్రలే ఉత్తమమనే నిర్ణయానికి వచ్చింది. నిర్దిష్ట గడువు ప్రకారం 8 నెలల్లోగా అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉన్నందున.. రాష్ట్రంలోని 17 లోక్‌సభ, 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో వివిధ రూపాల్లో పార్టీ కార్యక్రమాల వేగం పెంచాలని రాష్ట్ర నేతలను జాతీయ నాయకత్వం ఆదేశించింది. రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఐదు విడతలుగా చేపట్టిన ‘ప్రజా సంగ్రామ యాత్ర’ ద్వారా ఇప్పటివరకు 56 అసెంబ్లీ నియోజకవర్గాలు కవర్ చేశారు. మిగతా 63 స్థానాల్లో పాదయాత్ర నిర్వహించేంత సమయం లేనందున.. రథయాత్రలకు బీజేపీ మొగ్గు చూపింది. ఇందుకోసం 5 ఎన్నికల రథాలను సిద్ధం చేస్తున్నారు.

ఒకే దఫాలో రాష్ట్రమంతా పూర్తయ్యేలా..

రాష్ట్రం మొత్తాన్ని ఒకే దఫా పూర్తి చేసేలా ఐదు వైపుల నుంచి ఐదు రథయాత్రలను నిర్వహించాలని బీజేపీ నేతలు నిర్ణయానికి వచ్చారు. ఈ యాత్రల రూట్లు, షెడ్యూల్‌పై చర్చించి త్వరలోనే తుదిరూపు మిగతా 2వ పేజీలో ▶

రేపు బండి సంజయ్ నిరసన దీక్ష

మహిళలు, విద్యార్థినులపై దాడులకు నిరసనగా చేపడుతున్నట్లు ప్రకటన

- వివరాలు 2లో▶

క్లుప్తంగా...



తెలంగాణ మహిళా వర్సిటీ ఇన్‌చార్జి వీసీగా విజ్ఞులత

ఉన్నత విద్యలో మహిళలు ముందంజలో ఉండాలి: సబిత

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ మహిళా విశ్వ విద్యాలయం ఇన్‌చార్జి వైస్‌చాన్స్‌లర్‌గా ప్రొఫెసర్ ఎం.విజ్ఞులత నియమితులయ్యారు. అనంతరం ఆమె విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఉన్నత విద్యలో మహిళలు ముందంజలో ఉండేలా తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం కృషి చేయాలని ఆకాంక్షించారు. విజ్ఞులత నియామకం పట్ల సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నూతన కోర్సులను ప్రవేశపెట్టాలని సూచించారు. ఈ వర్సిటీ అభివృద్ధికి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.100 కోట్లు కేటాయించిన విషయాన్ని ఈ సందర్భంగా సబిత గుర్తుచేశారు. వర్సిటీ అవసరాలు, ఇతర పరిస్థితులకు సంబంధించి కార్యాచరణ రూపొందించాలని ఉన్నత విద్యా మండలి చైర్మన్ లింబాద్రికి సూచించారు. బోధనా సౌకర్యాలు, విద్యార్థినులకు కావాల్సిన వసతులు, మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ రవీందర్ యాదవ్ తదితరులున్నారు.

ఎమ్మెల్యే రాజాసింగ్‌కు హైకోర్టులో ఊరట

పోలీసులు దాఖలు చేసిన పిటిషన్ కొట్టివేత



సాక్షి, హైదరాబాద్: ఎమ్మెల్యే రాజాసింగ్‌కు హైకోర్టులో ఊరట లభించింది. ఆయన రిమాండ్ కోరుతూ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. రాజాసింగ్ రిమాండ్ కోరుతూ వేసిన పిటిషన్‌ను లోయర్ కోర్టు తిరస్కరించిన విషయం తెలిసిందే. దీన్ని సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై సీజే జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ధర్మాసనం విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరఫున ఏజీ బీఎస్ ప్రసాద్, రాజాసింగ్ తరఫున న్యాయవాది దామోదర్‌రెడ్డి వాదనలు వినిపించారు. లోయర్ కోర్టు రిమాండ్‌ను తిరస్కరించిన మరుసటిరోజే.. రాజాసింగ్‌పై పీడీ యాక్ట్ మోపి జైలుకు పంపారని, 77 రోజులు కారాగారంలో ఉంచారని దామోదర్‌రెడ్డి తెలిపారు. ప్రజాప్రతినిధిగా ఉన్న వ్యక్తిని అరెస్టు చేయడం ఆక్షేపణీయమన్నారు. 41ఏ కింద నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేయడాన్ని లోయర్ కోర్టు తప్పుబట్టిందని వివరించారు. అనంతరం ఏజీ వాదనలు వినిపిస్తూ.. ప్రతీ కేసులో 41ఏ కింద నోటీసులు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. వాదనలు విన్న ధర్మాసనం.. లోయర్ కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది.

సింగరేణి విద్యుత్‌కు రెండు పురస్కారాలు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో 1200 మెగావాట్ల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని రెండు పురస్కారాలు వరించాయి. కేంద్ర ఇరిగేషన్, ఇంధన బోర్డు (సీబీఐపీ) శుక్రవారం రాత్రి ఢిల్లీలో నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సులో.. అత్యుత్తమ పనితీరు కలిగి విద్యుత్ కేంద్రంగా సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం పురస్కారాన్ని అందుకుంది. కేంద్ర విద్యుత్‌శాఖ మంత్రి ఆర్‌కే సింగ్ నుంచి సింగరేణి డైరెక్టర్ డి.సత్యనారాయణ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. అత్యుత్తమ ఉత్పత్తి సామర్థ్యం(పీఎల్ఎఫ్)తో పాటు కాలుష్య నివారణ చర్యల్లో ఉత్తమ ప్రమాణాలు పాటిస్తున్నందుకు ఈ పురస్కారం వరించింది. ముంబయికి చెందిన మిషన్ ఎనర్జీ సంస్థ శనివారం గోవాలో నిర్వహించిన సదస్సులో.. బూడిద వినియోగంలో అత్యుత్తమ విద్యుత్ కేంద్రం పురస్కారాన్ని సింగరేణి ప్లాంట్ పొందింది. మహా జెన్కో ఈడీ నితిన్‌నాగ్ నుంచి సింగరేణి ప్లాంట్ ఏజీఎం కె.శ్రీనివాసులు, ఎస్ఈ కె.కిరీటీ, ఈఈ డి.రమేశ్ ఈ పురస్కారాన్ని స్వీకరించారు.

వెజిటబుల్స్ ఆన్ వీల్స్!

తక్కువ ధర.. తాజా కూరగాయలు

మార్కెటింగ్ శాఖ ప్రారంభించిన మొబైల్ కూరగాయల మార్కెట్లకు మంచి స్పందన లభిస్తోంది. తాజా కూరగాయలను రైతులే తమ ప్రాంతానికి తెచ్చి అమ్ముతుండటం, ధరలు కూడా ఇతర మార్కెట్లతో పోల్చుకుంటే చాలా తక్కువగా ఉంటుండటంతో వినియోగదారులు సంచార వాహనాల వద్దకు వచ్చి కొనుగోలు చేస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో రెండు దఫాలుగా చాలావరకు కూరగాయలు అమ్ముడుపోతుండటంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ప్రజల నుంచి విశేష స్పందన నేపథ్యంలో మార్కెటింగ్ శాఖ ఫోన్ లేదా ఈమెయిల్ చేస్తే వినియోగదారులు కోరుకున్న ప్రాంతానికి ఈ మొబైల్ రైతు బజార్లను పంపించే వెసులుబాటు కల్పించింది. - సాక్షి, హైదరాబాద్

- నగరంలోని బస్తీలు, కాలనీల్లో మొబైల్ రైతుబజార్లు..
- రాష్ట్ర మార్కెటింగ్ శాఖ వినూత్న ఆలోచన..
- రైతుబజార్ల నుంచి రైతులే వాహనాల్లో తీసుకెళ్లి అమ్ముకునే ఏర్పాటు.. కోరుకున్న ప్రాంతానికీ కూరగాయల సరఫరా..
- ఫోన్ లేదా ఈ మెయిల్‌తో మొబైల్ మార్కెట్ రెడీ..
- ప్రస్తుతం 3 రైతుబజార్ల నుంచి 30 వాహనాలు నడుపుతున్న వైనం
- త్వరలో 125 మొబైల్ మార్కెట్ల పరుగులు..



నిర్ధారించిన ధరలకే.. కూరగాయల ధరలను మార్కెటింగ్ శాఖే నిర్ణయిస్తోంది. ఆయా ధరలను రైతులు తమ వాహనం వద్ద బోర్డుపై ప్రదర్శిస్తున్నారు. ఆయా వాహనాలను జీపీఎస్ ద్వారా ట్రాక్ చేస్తూ మార్కెటింగ్ శాఖ మొత్తం ప్రక్రియను పర్యవేక్షిస్తోంది. రైతులు ఇష్టమొచ్చిన ధరలకు అమ్మకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది. ప్రస్తు తం ఒక్కో రైతుబజార్ నుంచి 10 చొప్పున మొత్తం 30 వాహనాలు ఈ విధంగా బస్తీలకు కూరగాయలు తీసుకెళుతున్నాయి. ప్రజల నుంచి స్పందన లభిస్తున్న నేపథ్యంలో నగరంలో మొత్తం 11 రైతుబజార్లు ఉండగా..మరికొన్ని ప్రధాన రైతుబజార్ల నుంచి మొత్తం 125 వాహనాలు నడిపే ఆలోచనలో మార్కెటింగ్ శాఖ ఉంది.

రైతులు నష్టపోతుండటంతో

కూరగాయలు సైతం వివిధ యాప్‌ల ద్వారా ఆన్‌లైన్‌లో డోర్ డెలివరీ అవుతుండటం, వారానికో రోజు మండే మార్కెట్, ట్యూస్‌డే మార్కెట్‌ల వంటివి వీధి మలుపుల్లోనే కొనసాగుతుండటం, ఇళ్లకు సమీపంలోనే భారీ దుకాణాల్లో అందుబాటులో ఉండటంతో ఇటీవలి కాలంలో రైతుబజార్లకు వెళ్లే వారి సంఖ్య కొంత తగ్గింది. గతంలో మాదిరి కిటకిటలాడటం లేదు. చాలా సందర్భాల్లో శ్రమకోర్చి తెచ్చిన కూరగాయలు అమ్ముడుపోక రైతులు నష్టపోతున్నారు. కొన్నిసార్లు పాడైన కూరగాయలను అక్కడే పారబోసి వెళ్ళాల్సి వస్తోంది. పరిస్థితిని గమనించిన మార్కెటింగ్ శాఖ వినూత్నంగా ఆలోచించింది. వాహనాలు సమకూర్చి రైతులే కూరగాయల్ని బస్తీలు, కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్ సముదాయాలకు తీసుకెళ్లి విక్రయించుకునే ఏర్పాటు చేసింది. రైతు బజార్లకు వచ్చే రైతులు అక్కడినుంచి కూరగాయలను వాహనాల్లో పెట్టుకుని ఆయా ప్రాంతాలకు వెళతారన్నమాట. ప్రయోగాత్మకంగా హైదరాబాద్‌లోని మూడు ప్రధాన రైతుబజార్ల నుంచి మార్కెటింగ్ శాఖ వాహనాలు పంపిస్తోంది. రైతులు వాహనాలకు సంబంధించిన డీజిల్, ఇతరత్రా ఖర్చులు ఏవీ భరించాల్సిన అవసరం లేకుండా తానే వ్యయాన్ని భరిస్తోంది. ప్రస్తుతం ఎర్రగడ్డ, ఫలక్‌నుమా, మెహిదీపట్నం రైతుబజార్ల నుంచి రైతులు వాహనాల్లో కూరగాయలు తీసుకెళ్లి అమ్ముకుంటున్నారు. ఆన్‌లైన్‌లో వచ్చే కూరగాయలు తాజాగా ఉన్నాయో లేదో చూసుకుని తీసుకోవాల్సి ఉంటుంది. ఇక్కడ తాజా కూరగాయలు కళ్లెదుటే కన్పిస్తుండటం వల్ల వినియోగదారులు ఆకర్షితులవుతున్నారు.

రైతుబజార్లకు తగ్గిన తాకిడి..



నగరవాసులు అన్ని వస్తు వులు ఆన్‌లైన్ ద్వారా డోర్ డెలివరీ పొందుతున్నారు. దీంతో రైతుబజార్లకు తాకిడి తగ్గింది. రైతులు కష్టపడి తెచ్చిన కూరగాయలు పూర్తిగా అమ్ముడవ్వక నష్టపోతున్నారు.దీంతో రైతులు వాహనాల్లో బస్తీలకు తీసుకెళ్లి విక్ర యించుకునేలా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించాం.
– లక్ష్మీబాయి, డైరెక్టర్, మార్కెటింగ్ శాఖ

ధరలు తక్కువ ఉంటున్నాయ్..



మా ఏరియాలో హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ కానీ రైతుబజార్ కానీ లేదు. దీంతో కూరగాయలు కొనాలంటే చాలా దూరం వెళ్లాల్సి వచ్చేంది. ధరలు కూడా ఎక్కువగా ఉండేవి. ప్రస్తుతం వారానికి రెండుసార్లు బాలానగర్ బస్తీకి మొబైల్ రైతుబజార్ వస్తోంది. ధరలు కూడా తక్కువగానే ఉంటున్నాయి.
– గణపతి, బాలానగర్ నివాసి

కూరగాయల కోసం కాల్ చేయాల్సిన నంబర్లు..

ఎర్రగడ్డ రైతుబజార్.. 7330733746
ఫలక్‌నుమా.. 7330733743
మెహిదీపట్నం.. 7330733745

ఈమెయిల్..

ఎర్రగడ్డ రైతుబజార్.. MRB.E.HYD@gmail.com
మెహిదీపట్నం.. MRB.M.HYD@gmail.com
ఫలక్‌నుమా.. MRB.F.HYD@gmail.com

ప్రతిభకు పట్టం కడదాం..

'సాక్షి ఎక్సలెన్స్ అవార్డు'లకు ఎంట్రీల ఆహ్వానం ● చివరి తేదీ: మార్చి 31, 2023



సాక్షి,హైదరాబాద్: 'ప్రతిభ ఏదైనా పట్టం కడదాం. రంగం ఏదైనా ప్రతిభే కొలమానం.'అంటూ ప్రతి ఏటా వివిధ రంగాల్లో ప్రతిభావంతులను గుర్తించి 'సాక్షి'ఎక్సలెన్స్ అవార్డులను ప్రకటిస్తున్న సంగతి తెలిసిందే. త్యాగం, నైపుణ్యం, ప్రతిభ, కళ ఎక్కడ ఏ రూపంలో ఉన్నా.. 'సాక్షి' వెలికితీసి గౌరవిస్తోంది. సమాజ హితం కోరే ముఖ్యులతో ఏర్పాటైన 'జ్యూరీ'అవార్డుల కోసం వచ్చిన ఎంట్రీల నుంచి విజేతలను నిర్ణయించి ప్రకటిస్తోంది. ప్రతీ ఏడాదిలాగే ఈసారి కూడా 'సాక్షి' ఎక్సలెన్స్ అవార్డుల'కోసం ఎంట్రీలను ఆహ్వానిస్తోంది. 2022కు సంబంధించి ఎంట్రీలు పంపవచ్చు. అవార్డుల ఎంపిక ప్రక్రియ మొదలైంది. ఆసక్తి గల వారు మార్చి 31, 2023 సాయంత్రం 6 గంటల వరకు ఎంట్రీలను పంపించవచ్చు. ఈసారి కూడా ఎంట్రీలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసే వెసులుబాటు ఉంది. ప్రతిభను గుర్తెరిగిన ఇతరులెవరైనా.. ఆయా వ్యక్తులు, సంస్థల తరఫున కూడా ఎంట్రీలను పంపవచ్చు. కొన్ని అంశాల్లో యువతరానికి, ప్రవాస భారతీయులకు కూడా అవార్డులు ఉన్నాయి. సందర్భాన్ని బట్టి 'జ్యూరీ ప్రత్యేక ప్రశంస' కూడా లభించవచ్చు. నైపుణ్యాలను ప్రశంసించడం, సేవలను కొనియాడటం, సాధనను అభినందించడం ఎవరైనా చేయదగినవే. ఈ భావన కలిగినవారంతా తమ ఎరుకలో ఉన్న ఇటువంటి ప్రతిభామూర్తులను గుర్తించి, వారి పేర్లను ప్రతిపాదిస్తూ అవార్డుల కోసం ఎంట్రీలను పంపుతారని 'సాక్షి' అభిలషిస్తోంది. 'సాక్షి' చేస్తున్న ఈ కృషికి అందరూ చేయూతనివ్వండి. నామినేషన్‌ల ఎంట్రీలను నేరుగా అప్లికేషన్‌ఫారంలో ఇచ్చిన చిరునామాకు పంపించవచ్చు. లేదా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసేందుకు www.sakshiexcellenceawards.com వెబ్‌సైట్‌కు లాగిన్ కావచ్చు. పూర్తి వివరాల కోసం పనిదినాల్లో ఉద యం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు 040 – 23256134 నంబర్‌పై గానీ, మెయిల్ ఐడీలో గానీ సంప్రదించవచ్చు.
sakshiexcellenceawards@sakshi.com

కేటగిరీలు ఇలా:

ప్రధాన అవార్డులు (జ్యూరీ బేస్డ్)

- ఎక్సలెన్స్ ఇన్ ఎడ్యుకేషన్
- ఎక్సలెన్స్ ఇన్ సోషల్ డెవలప్ మెంట్
- ఎక్సలెన్స్ ఇన్ హెల్త్ కేర్ – వ్యక్తి/ సంస్థ
- ఎక్సలెన్స్ ఇన్ ఫార్మింగ్
- బిజినెస్ పర్సన్ ఆఫ్ ద ఇయర్– లార్జ్ స్కేల్
- బిజినెస్ పర్సన్ ఆఫ్ ద ఇయర్ – స్మాల్/ మీడియం
- ఎక్సలెన్స్ ఇన్ ఎన్విరాన్‌మెంట్ కన్జర్వేషన్ – ఇండివిడ్యువల్
- ఎక్సలెన్స్ ఇన్ ఎన్విరాన్‌మెంట్ కన్జర్వేషన్– కార్పొరేట్
- ఎక్సలెన్స్ ఇన్ ఎన్విరాన్‌మెంట్ కన్జర్వేషన్ – ఎన్‌జీఓ

యంగ్ అచీవర్స్ (జ్యూరీ బేస్డ్)

- యంగ్ అచీవర్ ఆఫ్ ద ఇయర్ – ఎడ్యుకేషన్
- యంగ్ అచీవర్ ఆఫ్ ద ఇయర్ – సోషల్ సర్వీస్
- యంగ్ అచీవర్ ఆఫ్ ద ఇయర్ ఎన్విరాన్‌మెంట్ కన్జర్వేషన్ – ఇండివిడ్యువల్
- యంగ్ అచీవర్ ఆఫ్ ద ఇయర్ ఎన్విరాన్‌మెంట్ కన్జర్వేషన్ – కార్పొరేట్
- యంగ్ అచీవర్ ఆఫ్ ద ఇయర్ ఎన్విరాన్‌మెంట్ కన్జర్వేషన్ – ఎన్‌జీఓ

కృష్ణా బోర్డులో అంత జీతాలా?

- 25% అధిక వేతనాల చెల్లింపుపై కేంద్రం ఆగ్రహం.. రికవరీకి ఆదేశం
- లేకుంటే తీవ్ర చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

సాక్షి, హైదరాబాద్: కృష్ణా నది యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ)లో పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మూలవేతనంపై 25శాతం అధికంగా చెల్లిస్తుండడంపై కేంద్ర ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది. తక్షణమే అధిక వేతనం చెల్లింపులను నిలుపుదల చేయాలని, ఇప్పటిదాకా అదనంగా చెల్లించిన వేతనాలను తిరిగి వసూలు చేయాలని కృష్ణా బోర్డును ఆదేశించింది. లేకుంటే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

అవి కేంద్ర పాలన పరిధిలోనే..

తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖలోని అంతర్రాష్ట్ర విభాగం ఇంజనీర్లకు మూలవేతనంపై 25శాతం అధికంగా చెల్లిస్తుండగా, సమానంగా తమ ఉద్యోగులకు సైతం 25శాతం మూలవేతనాన్ని అధికంగా చెల్లించాలని 2020 అక్టోబర్ 20న కృష్ణా బోర్డు తీర్మానం చేసింది. దాదాపు రెండేళ్ల నుంచి అధిక వేతనాలు చెల్లిస్తూ వస్తోంది. గోదావరి బోర్డు సైతం తమ ఉద్యోగులకు ఇదే తరహాలో అధిక వేతనాలను చెల్లిస్తామని కేంద్ర జలశక్తి శాఖకు ప్రతిపాదనలు పంపగా, ఈ విషయం కేంద్రం దృష్టికి వచ్చింది. అధిక వేతనాలను నిలిపేయాలని 2021 జూలైలో కృష్ణా బోర్డుకు కేంద్ర జలశక్తి శాఖ ఆదేశించింది. స్వయంప్రతిపత్తి కలిగి ఉన్న నేపథ్యంలో కేంద్రం ఆదేశాలను అమలు చేయాల్సిన అవసరం లేదని కృష్ణా బోర్డు కేంద్రానికి తెలియజేసింది. ఈ నేపథ్యంలో ఏపీ పునర్విభజన చట్టంలోని సెక్షన్ 85(3)ను ప్రయోగిస్తూ తక్షణమే అధిక వేతనాల చెల్లింపులను నిలుపుదల చేయాలని తాజాగా కేంద్ర జలశక్తి శాఖ కృష్ణా బోర్డును ఆదేశించింది.

కార్పొరేట్ కాలేజీలను నిషేధించాలి: కృష్ణయ్య

ముషీరాబాద్ (హైదరాబాద్): విద్యార్థులను ఫీజులు, ర్యాంకుల పేరుతో పీల్చి పిప్పి చేస్తూ ఆత్మహత్యలకు కారణమవుతున్న కార్పొరేట్ కాలేజీలను నిషేధించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్‌లోని విద్యానగర్‌లో రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం సమావేశం వేముల రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణయ్య మాట్లాడుతూ బీసీ కాలేజీ, హాస్టల్‌కు సొంత భవనాలు నిర్మించాలని.. బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. శ్రీచైతన్య, నారాయణ కాలేజీలు ఎక్కువ ఫీజులు లాగుతూ విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకుంటున్నాయని, బట్టీర, బలవంతపు చదువులతో విద్యార్థులను వేధిస్తుండటంతో రోజుకొకరు చనిపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. సమావేశంలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నీల వెంకటేశ్, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

‘స్వచ్ఛ సుజల్ శక్తి సమ్మాన్’

ముఖరా(కె) సర్పంచ్‌కు

సాక్షి, న్యూఢిల్లీ/ఇచ్చోడ: ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ముఖరా (కే) సర్పంచ్ గాడ్గె మీనాక్షి 'స్వచ్ఛ సుజల్ శక్తి సమ్మాన్–2023' అవార్డును అందుకున్నారు. శనివారం ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో స్వచ్ఛ్ భారత్ గ్రామీణ్ విభాగంలో కేంద్ర జలశక్తి శాఖమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ మీనాక్షికి ఈ అవార్డును అందించారు. 220 ఇళ్లు ఉన్న ముఖరా(కె) గ్రామం ఓడీఎఫ్ ప్లస్ కేటగిరీలో చోటుదక్కించుకుంది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు తమ గ్రామాభివృద్ధి వివరాలను మీనాక్షి వివరించారు.



కేంద్ర జలశక్తి మంత్రి షెకావత్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న సర్పంచ్ మీనాక్షి

హనుమకొండలో రాష్ట్రస్థాయి మహిళా దినోత్సవం

- హైదరాబాద్‌కు బదులు కాకతీయ వర్సిటీలో నిర్వహణకు నిర్ణయం
- ప్రభుత్వం ఆదేశాలతో అధికారులతో మంత్రి సత్యవతి భేటీ

సాక్షి ప్రతినిధి, వరంగల్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం రాష్ట్రస్థాయి వేడుకలకు హనుమకొండ వేదిక కానుంది. ఈనెల 8న హైదరాబాద్‌లో నిర్వహించే ఈ వేడుకలను హనుమకొండ కాకతీయ యూనివర్సిటీలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యదర్శి భారతి హోలికేరి, హనుమకొండ, వరంగల్ కలెక్టర్లు సిక్తా పట్నాయక్, గోపి, మున్సిపల్ కమిషనర్ ప్రావీణ్య, సంగీత నాటక అకాడమీ చైర్‌పర్సన్ దీపికారెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో శనివారం స్త్రీ, శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ భేటీ అయ్యారు. హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఈసారి హనుమకొండలో చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో అందరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం కాకతీయ యూనివర్సిటీలో ఆడిటోరియం, పార్కింగ్ తదితర స్థలాలను పరిశీలించారు.



కలెక్టర్లు సిక్తా పట్నాయక్, గోపి, ఇతర అధికారులతో భేటీ అయిన మంత్రి సత్యవతి

వేదిక నిర్మాణ ఏర్పాట్లు, రూట్ మ్యాపులు, బారికేడ్లు, సీటింగ్ అరేంజ్మెంట్, మొబిలైజేషన్, వంటి అంశాలపై అధికారులకు మంత్రి సత్యవతి పలు సూచనలు చేశారు. కాగా, హైదరాబాద్ తర్వాత అత్యంత ప్రాముఖ్యత గల నగరంగా వరంగల్‌కి పేరు ఉంది. ఈ నేపథ్యంలో అనేక రంగాల్లో సేవలందించిన ప్రముఖులను గుర్తించేందుకు ఒక కమిటీని కూడా వేశారు. ప్రతిభ గల వారిని గుర్తించి మహిళల్లో స్ఫూర్తి నింపేవారిని ఎంపిక చేసి, అవార్డులు ప్రదానం చేయనున్నారు. లక్ష రూపాయల పారితోషికం, సన్మానపత్రం, షీల్డ్, శాలువాతో సన్మానించనున్నారు.

రేపు సంజయ్ నిరసన దీక్ష

- మహిళలు, విద్యార్థినులపై దాడులకు నిరసనగా చేపడుతున్నట్టు ప్రకటన
- కేంద్రంపై, గ్యాస్ ధరల పెంపుపై బీఆర్ఎస్ నిరసనలకు ప్రతిగా వ్యూహం
- రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను జనంలోకి తీసుకెళ్లేలా ఆందోళనలు

సాక్షి, హైదరాబాద్: కేంద్రం, ప్రధాని మోదీ, బీజేపీలను లక్ష్యంగా చేసుకుని అధికార బీఆర్ఎస్ నిర్వహిస్తున్న నిరసనలను తిప్పికొట్టేందుకు రాష్ట్ర బీజేపీ సిద్ధమవుతోంది. ఇదే సమయంలో కేసీఆర్ సర్కార్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని బీజేపీ భావిస్తోంది. గ్యాస్ సిలిండర్ ధరల పెంపు నేపథ్యంలో కట్టెల పొయ్యిలు, ఇతర రూపాల్లో బీఆర్ఎస్ చేపట్టిన నిరసనలకు ప్రతిగా.. రాష్ట్రంలో వివిధ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎత్తిచూపాలని నిర్ణయించింది. కొంతకాలం నుంచి మహిళలు, యువతులపై పెరుగుతున్న దాడులు, వేధింపులతో భద్రత కొరవడటం, పెట్రో ధరలపై రాష్ట్ర ప్రభుత్వం వ్యాట్, సెస్సు తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు ముందుకు రాకపోవడం వంటి అంశాలపై నిరసనలకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. రాష్ట్రంలో ఇటీవల విద్యార్థినులు, మహిళలపై వేధింపులు, దాడులు పెరగడాన్ని ఎండగడుతూ సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఒకరోజు నిరసన దీక్ష నిర్వహించాలని బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ నిర్ణయించారు. ఈ దీక్షలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర ఇన్‌చార్జులు తరుణ్‌చుగ్, సునీల్ బన్సల్, కార్యదర్శి, సహ ఇన్‌చార్జి అర్వింద్ మీనన్ పాల్గొనే అవకాశాలు ఉన్నాయని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. కాగా సీనియర్ వేధింపులతో పీజీ మెడికల్ విద్యార్థిని ఆత్మహత్య, విద్యార్థినులు, మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలను నిరసిస్తూ శుక్రవారం పలుచోట్ల బీజేపీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శనలు నిర్వహించారు.

ఇదండీ సంగతి



ప్రపంచం ఆల్రెడీ మిమ్మల్ని గుర్తించి, మర్చిపోయే సమయానికి మళ్లీ ఎందుకుసార్!

ఎన్నికల ‘రూట్’లో బీజేపీ రథయాత్రలు!

▶ మొదటి పేజీ తరువాయి

ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. వీటితోపాటు ఏప్రిల్ తొలివారంలో రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాల వారీగా కూడా రథయాత్రలు నిర్వహించనున్నారు. ప్రతి లోక్‌సభ స్థానంలో ఒక్కోరోజు ఒక్కో అసెంబ్లీ స్థానం పరిధిలో ఈ యాత్రలు సాగేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. మొత్తంగా రాష్ట్రంలోని ఒక్కో లోక్‌సభ స్థానం పరిధిలోని రెండేసి అసెంబ్లీ సీట్లలో సంజయ్ రథయాత్ర నిర్వహించేలా తుది షెడ్యూల్ సిద్ధం చేయనున్నట్టు సమాచారం. యూపీలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆరు ప్రాంతాల నుంచి ఒక్కో బృందం 11 జిల్లాల చొప్పున కవర్ చేసేలా 'జన్‌విశ్వాస్' రథయాత్రలను నిర్వహించారు. అదే తరహాలో తెలంగాణలోనూ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ యాత్రలలో కేంద్ర మంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు, పార్టీ జాతీయ నాయకులు పాల్గొనేలా పర్యటనల షెడ్యూల్‌లను తయారు చేస్తున్నారు.

సీనియర్లంతా రంగంలోకి..

కర్ణాటకతో పాటు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలపై అధినాయకత్వం ఫుల్ ఫోకస్ పెట్టిన నేపథ్యంలో.. రాష్ట్రంలో ఎన్నికల సమన్వయ బాధ్యతలను అమిత్ షా, జేపీ నడ్డా, రాజ్‌నాథ్‌సింగ్, స్మృతీ ఇరానీలకు అప్పగించాలని నిర్ణయించినట్టు తెలిసింది. ఇకపై వరుసగా కర్ణాటక ప్రచారంలో పాల్గొనే బీజేపీ అగ్రనేతలు, కేంద్ర మంత్రులు, ఇతర జాతీయనేతలు తెలంగాణలోనూ పర్యటించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. తొలుత 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో , ఆ తర్వాత 10 ఉమ్మడి జిల్లాల్లో సభలు, ఏప్రిల్ చివర్లో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రధాని మోదీ బహిరంగసభతో ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించనున్నట్టు సమాచారం.

బీఆర్ఎస్ వైఫల్యాలను ఎండగడుతూ..

అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండటంతో వెంటనే వివిధ రూపాల్లో కార్యక్రమాలను ఉధృతం చేయాలని జాతీయ నాయకత్వం ఆదేశించింది. వచ్చే ఆరు నెలల పాటు పూర్తిగా ప్రజల్లోనే ఉంటూ.. బీఆర్ఎస్ సర్కార్ వైఫల్యాలను ఎండగట్టాలని రాష్ట్ర ముఖ్య నేతలకు అమిత్‌షా, నడ్డా స్పష్టం చేసినట్టు తెలిసింది. పార్టీ శ్రేణులంతా ప్రజల్లోకి వెళ్లేలా కార్యాచరణ ప్రణాళికను, ఎన్నికల రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేసుకోవాలని సూచించినట్టు సమాచారం. బీఆర్ఎస్ ప్రభుత్వంపై వివిధ వర్గాల ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని.. రాష్ట్రంలోని ఇతర విపక్షాల తీరును ప్రజలకు వివరించి, బీఆర్ఎస్‌కు బీజేపీనే ప్రత్యామ్నాయమని చాటాలని స్పష్టం చేసినట్టు తెలిసింది. కేంద్రంలో బీజేపీ నేతృత్వంలో బలమైన మోదీ ప్రభుత్వం, నాయకత్వం ఉన్నందున ధైర్యంగా ముందుకెళ్లాలని సూచించినట్టు సమాచారం.

కలిసి సాగాల్సిందే..

రాష్ట్ర నాయకత్వం మొదలు గ్రామ స్థాయి వరకు ఎలాంటి రాగద్వేషాలకు అవకాశం ఇవ్వకుండా సమష్టిగా, కచ్చితమైన కార్యాచరణ ప్రణాళికలతో ముందుకెళ్లాలని బీజేపీ అధినాయకత్వం రాష్ట్ర నేతలకు స్పష్టం చేసినట్టు తెలిసింది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల కోసం మిషన్–90లో భాగంగా 90 సీట్లు గెలవడమే లక్ష్యంగా అడుగులు వేయాలని పేర్కొన్నట్టు సమాచారం. వచ్చే అసెంబ్లీ ఎన్నికలు పార్టీకి రాజకీయంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా మారినందున.. తగిన వ్యూహాలతో, కచ్చితంగా గెలుపొందేలా ముందుకు సాగాలని దిశానిర్దేశం చేసినట్టు తెలిసింది.

ప్రజలు మార్పు కోరుతున్నారు

రాష్ట్రంలో ఎప్పుడైనా ఎన్నికలు రావొచ్చు: బండి సంజయ్

- కేసీఆర్ బిడ్డ కవితను చూసి మహిళలు నవ్వుతున్నారని వ్యాఖ్య
- బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీయేనని వెల్లడి

సాక్షి, ఆదిలాబాద్: రాష్ట్రంలో అధికార మార్పు జరగాలని ప్రజలు కోరుకుంటున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. బీఆర్ఎస్‌ను ఎదుర్కొనేది బీజేపీ మాత్రమేనని.. ప్రజలు బీజేపీకి ఓటేసి రామ రాజ్యం తీసుకురావాలని కోరారు. శనివారం సాయంత్రం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఇతర పార్టీల స్థానిక నేతలు కొందరు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ''తెలంగాణలో పరిస్థితులు చక్కబడాలంటే కోతల రాయుడిని సాగనంపాలి. కుంటాల జలపాతంలో ఎత్తిపడేయాలి. రాష్ట్రంలో పోడు భూముల పరిష్కారానికి, రుణమాఫీకి, ఉద్యోగుల జీతాలకు పైసల్లేవంటున్న కేసీఆర్.. తన బిడ్డ కవిత ఢిల్లీలో దొంగ సారా దందా చేసుకునేందుకు రూ.100 కోట్లు ఇచ్చారు. దొంగ సారా దందా చేస్తున్న కవితను చూసి రాష్ట్రంలో మహిళలు నవ్వుతున్నారు.''అని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో హిందువులు ప్రశాంతంగా పండుగలు జరుపుకొనే పరిస్థితి లేదని, అన్నింటికీ సర్కారు నుంచి అనుమతులు తీసుకోవాల్సిన పరిస్థితి ఉందని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే ఎవరికీ భయపడకుండా పండుగలు జరుపుకోవచ్చన్నారు. దేశంలో 80 శాతం జనాభా ఉన్న హిందువుల కోసం కొట్లాడితే బీజేపీని మతతత్వ పార్టీగా చిత్రీకరిస్తున్నారని ఆరోపించారు. 12శాతం జనాభా ఉన్న మైనార్టీల నుంచి ఎంఐఎం బిహార్‌లో పోటీచేస్తే 5 సీట్లు గెలుచుకొందని.. మరి హిందువులు ఐకమత్యంగా ఉంటే ఎన్ని సీట్లు గెలుస్తామో వచ్చే ఎన్నికల్లో చూపించాలని పిలుపునిచ్చారు. ఎంఐఎంకు తాను సవాల్ విసురుతున్నానని, పౌరుషం ఉంటే ఆదిలాబాద్ గడ్డ మీద పోటీ చేయాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎప్పుడైనా ఎన్నికలు రావచ్చని, కార్యకర్తలు అందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీ సోయం బాపురావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు అభివాదం చేస్తున్న బండి సంజయ్, చిత్రంలో ఎంపీ బాపురావ్ తదితరులు

క్లుప్తంగా...

ప్రభుత్వ విప్‌గా పాడి కౌశిక్‌రెడ్డి బాధ్యతలు

హాజరైన మంత్రులు హరీశ్‌రావు, ఎర్రబెల్లి



సాక్షి, హైదరాబాద్: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో హుజూరాబాద్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని శాసనమండలిలో ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి ధీమా వ్యక్తంచేశారు. శనివారం ఆయన ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు స్వీకరించారు. మంత్రులు హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ బండ ప్రకాశ్, శాసనసభ కార్యదర్శి నర్సింహాచార్యులు తదితరులు హాజరయ్యారు. కార్యక్రమం అనంతరం కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో హుజూరాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థిగా తొలి టికెట్‌ను తనకు ప్రకటించినందుకు ఆయన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. కాగా, విప్‌గా బాధ్యతలు స్వీకరించిన కౌశిక్‌రెడ్డిని హరీశ్‌రావు, దయాకర్‌రావు ప్రత్యేకంగా అభినందించారు. హుజూరాబాద్‌కు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు.

శాంతిభద్రతల సాకుతో రేవంత్ యాత్రను అడ్డుకునే యత్నం

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్



సాక్షి, హైదరాబాద్: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన పాదయాత్ర పెద్దఎత్తున విజయవంతం అవుతుండటంతో బీఆర్‌ఎస్ ప్రభుత్వం బెంబేలెత్తిపోతోందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్ వ్యాఖ్యానించారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రలకు ప్రజల నుంచి వస్తున్న మద్దతు చూసి ఓర్వలేక రేవంత్ యాత్రకు అడ్డంకి కల్పించే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని ఆయన ఆరోపించారు. శనివారం గాంధీభవన్‌లో దయాకర్ విలేకరులతో మాట్లాడుతూ భద్రత కల్పించాల్సిన ప్రభుత్వమే దాడులు చేస్తోందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే రేవంత్‌రెడ్డికి సరైన భద్రత కల్పించి పాదయాత్ర అనుకూల వాతావరణాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి భద్రత పెంచకపోతే కాంగ్రెస్ పార్టీ ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుంటుందని దయాకర్ హెచ్చరించారు.

వైఎస్సార్‌టీపీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా దేవేందర్

సాక్షి, హైదరాబాద్: వైఎస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం కమిటీ చైర్మన్‌గా తూడి దేవేందర్‌రెడ్డి నియమితులయ్యారు. శనివారం ఈ మేరకు ఆ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల నియామక ఉత్తర్వులను జారీ చేశారు. కమిటీ సభ్యులుగా సయ్యద్ ముజ్తబా అహ్మద్, భుజాల వెంకటేశ్వర్‌రెడ్డి నియమితులయ్యారు.

రాహుల్ సందేశం ప్రతీ ఇంటికీ తీసుకెళ్దాం

నిర్మల్ కార్నర్ మీటింగ్‌లో మాణిక్‌రావు ఠాక్రే

నిర్మల్: దేశాన్ని ఏకం చేసేందుకు కన్యాకుమారి నుంచి కశ్మీర్ దాకా నాలుగు వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసిన రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర సందేశాన్ని ఇంటింటికీ చేరవేయడమే కాంగ్రెస్ పోరుయాత్ర లక్ష్యమని, ప్రతీ కార్యకర్త ఈ పనిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే పిలుపునిచ్చారు. బీజేపీ దేశాన్ని విడగొట్టేందుకు ప్రయత్నిస్తుంటే, రాహుల్‌గాంధీ నాలుగువేల కిలోమీటర్లు నడిచి దేశాన్ని ఏకం చేసేందుకు శ్రమిస్తున్నారని మాణిక్‌రావు ఠాక్రే అన్నారు. భారత్‌జోడో సందేశాన్ని రాష్ట్రవ్యాప్తంగా తీసుకెళ్లేందుకే పార్టీ యాత్రలు చేపడుతోందన్నారు. హాథ్ సే హాథ్ జోడో యాత్ర కొనసాగింపుగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన తెలంగాణ పోరుయాత్ర శనివారం నిర్మల్ చేరుకుంది. జిల్లా కేంద్రంలో శనివారంరాత్రి కార్నర్ మీటింగ్ నిర్వహించారు.

అన్నీ కాంగ్రెస్ ఇచ్చినవే...

ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఢిల్లీలో మోదీ, తెలంగాణలో కేసీఆర్ ప్రజలను అణగదొక్కుతున్నారని, కుల, మత, వర్గాల విభేదాలను సృష్టిస్తున్నారని మండిపడ్డారు. కుటిల రాజకీయ శక్తులు హిందువులను, ముస్లింలను వేరు చేస్తూ ఓట్లు దండుకుంటున్నాయని మాజీ ఎంపీ వీహెచ్ ఆరోపించారు. మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లు, పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, బాసరలో ట్రిపుల్ ఐటీ, చివరకు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని కూడా ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహా అన్నారు. మహేశ్వర్‌రెడ్డి మాట్లాడు తూ మాయమాటలు చెప్పి అక్కడ కేసీఆర్, ఇక్కడ నిర్మల్‌లో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పదవులు అనుభవిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో ఏఐసీసీ నేత, ఆదిలాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి నదీమ్ జావీద్, నేతలు మదన్‌మోహన్‌రావు, డాక్టర్ శ్రవణ్‌రెడ్డి, అనిరుధ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

9న రాష్ట్ర కేబినెట్ భేటీ!

- కీలక అంశాలపై చర్చలు, నిర్ణయాలు
- ఎన్నికలు సమీపిస్తుండటంతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష... గతంలో ప్రకటించినా అమలుకాని హామీలపై పరిశీలన
- కొత్త పథకాలు, కార్యక్రమాల అమలు యోచన
- కీలక ప్రకటనలు వెలువడే అవకాశం

సాక్షి, హైదరాబాద్: శాసనసభ ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండటంతో ప్రస్తుత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమీక్షించడం, కొత్త పథకాలపై నిర్ణయం తీసుకోవడం కోసం రాష్ట్ర కేబినెట్ ఈ నెల 9న సమావేశం కానుంది. ఆ రోజున మధ్యాహ్నం 2 గంటలకు ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన ఈ భేటీ మొదలుకానుంది. ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించి కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్టు సమాచారం. గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలలో ఇంకా అమలుకాని వాటిని సమీక్షించనున్నట్టు తెలిసింది. నిరుద్యోగ భృతి, సొంత స్థలాలున్న వారికి ఇంటి నిర్మాణం కోసం రూ.3లక్షల చొప్పున ఆర్థికసాయం వంటి పథకాల అమలుకు అవకాశాలపై చర్చించనున్నట్టు సమాచారం. ఇక పేదలకు ఇళ్ల పట్టాలు, గిరిజన రైతులకు పోడు పట్టాల పంపిణీ, దళితబంధు అమలు, రైతు రుణమాఫీ, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి మరిన్ని నోటిఫికేషన్లు, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు తదితర అంశాలు కూడా చర్చకు వచ్చే అవకాశం ఉంది. చివరిగా గత నెల 5న ప్రగతిభవన్‌లో రాష్ట్ర మంత్రివర్గం సమావేశమైనా.. కేవలం బడ్జెట్ ప్రతిపాదనలను ఆమోదానికి పరిమితమైంది.

మంత్రివర్గ ఉప సంఘం ప్రతిపాదనలపై చర్చ

రుణ పరిమితిపై కేంద్ర ప్రభుత్వ ఆంక్షల కారణంగా రాష్ట్రం కొత్త రుణాలను సమీకరించలేకపోతోంది. రాష్ట్రంలో కీలక సాగునీటి ప్రాజెక్టులు, ఇతర మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల పనులు ముందుకు సాగడం లేదు. ఈ క్రమంలో ప్రత్యామ్నాయ మార్గాల్లో ఆదాయ సమీకరణకు ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘం పలుమార్లు సమావేశమై ప్రతిపాదనలను సిద్ధం చేసింది. గతంలో బాలానగర్ కో–ఆపరేటివ్ సొసైటీ, హఫీజ్‌పేట మినీ ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఆజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియాల నుంచి పలు పరిశ్రమలను నగర శివార్లలోకి తరలించారు. ఈ నేపథ్యంలో వీటికి సంబంధించిన స్థలాలను క్రమబద్ధీకరించాలని మంత్రివర్గ ఉపసంఘం ప్రతిపాదించింది. దీనిద్వారా ప్రభుత్వానికి రూ.3వేల కోట్ల ఆదాయం రానుంది. వాలంతరి భూములను ప్లాట్లుగా విభజించి విక్రయించాలనే ప్రతిపాదన కూడా సిద్ధమైంది. వీటిపై కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. మొత్తంగా కేబినెట్ భేటీలో కీలక ప్రకటనలు వెలువడవచ్చని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

ఉద్యమకారులను విస్మరించి ద్రోహులకు పదవులా?

- ప్రజల రక్త, మాంసాలను దోచుకొని ఆస్తులు సంపాదించాడు
- సిరిసిల్ల సభలో సీఎం కేసీఆర్‌పై రేవంత్‌రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు



తంగళ్లపల్లి నుంచి సిరిసిల్లకు పాదయాత్రగా వస్తున్న రేవంత్‌రెడ్డి. చిత్రంలో షబ్బీర్, పొన్నం తదితరులు

సిరిసిల్ల: తెలంగాణ వచ్చినంక కాపలా కుక్కలాగా ఉంటానన్న సీఎం కేసీఆర్ ఇప్పుడు పిచ్చి కుక్కలాగా మారారని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆ కుక్కను తరిమికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. భారత్ జోడో యాత్రలో భాగంగా రాజన్నసిరిసిల్ల జిల్లాలో శనివారం హాథ్ సే హాథ్ జోడో యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల నేతన్నచౌక్‌లో రేవంత్ ప్రసంగించారు.

ఉద్యమకారులెవరూ ఆస్తులు కూడబెట్టలేదు..

చరిత్రలో ఎందరో ఉద్యమకారులున్నా ఎవరూ ఆస్తులు కూడబెట్టుకోలేదని, కానీ సీఎం కేసీఆర్‌కు మాత్రం వంద ఎకరాలు, ఫామ్‌హౌస్‌లు ఎలా వచ్చాయని రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల రక్తమాంసాలను ఆయన దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమకారులను విస్మరించి ఉద్యమ ద్రోహులకు పదవులు ఇచ్చారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ల్యాండ్, స్యాండ్, మైనింగ్ మాఫియాలు రాజ్యమేలుతున్నాయని ఆరోపించారు. హైదరాబాద్‌లో ఓ చిన్నారిని కుక్క కరిచి చంపితే సీఎం ఆ కుటుంబాన్ని పరామర్శించలేదని, ఆదుకోవాలనే సోయి కేసీఆర్‌కు లేదన్నారు.

తెలంగాణ ఇచ్చినోళ్లకు అవకాశం ఇవ్వండి..

'తెలంగాణ తెచ్చానని చెప్పే కేసీఆర్‌కు రెండుసార్లు అవకాశమిచ్చారు. మరి తెలంగాణ ఇచ్చినోళ్లకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలి' అని రేవంత్‌రెడ్డి ప్రజలను కోరారు. 2004లో కరీంనగర్ సభలో ఇచ్చిన మాట ప్రకారం సోనియాగాంధీ రాష్ట్రాన్ని ఇచ్చిందని గుర్తుచేశారు. అలాంటి సోనియాకు కృతజ్ఞతగా కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వాలని కోరారు.

సిరిసిల్ల నేతన్నలనూ మోసం చేస్తూ..

బతుకమ్మ చీరల పేరిట, మ్యాక్స్ సంఘాల పేరిట మంత్రి కేటీఆర్ సిరిసిల్ల నేతన్నలను మోసగిస్తూ మాఫియాలను పెంచి పోషిస్తున్నారని రేవంత్ ఆరోపించారు. నేతన్నలకు నూలు డిపోలు అందుబాటులోకి రాలేదని, అపెరల్ పార్క్ పూర్తి కాలేదని, నేత కార్మికులు ఓనర్లు కాలేదన్నారు. కాగా, నేరెళ్ల దళితులపై పోలీసులు దాడి చేసినప్పుడు మాట్లాడిన బండి సంజయ్ ఇప్పుడు ఎందుకు మాట్లాడడం లేదని, ఎవరికి లొంగిపోయారని రేవంత్ ప్రశ్నించారు. సభలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, కార్యక్రమ ఇన్‌చార్జి గిరీశ్, నేతలు షబ్బీర్‌అలీ, అంజన్‌కుమార్‌యాదవ్, బలరాం నాయక్, పొన్నం ప్రభాకర్, కె.కె.మహేందర్‌రెడ్డి, ఆది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కమీషన్లు వస్తేచాలా?: రేవంత్

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ సెంటిమెంట్ పుణ్యమాని రాష్ట్రాన్ని శాసిస్తున్న కేటీఆర్.. సొంత నియోజకవర్గంలో శ్రీపాదసాగర్ ప్రాజెక్టు 9వ ప్యాకేజీ కాల్వ పనులు పడకేసినా ఎందుకు పట్టించుకోవడం లేదని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ మేరకు శనివారం ఆయన ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. 'మీకు కమీషన్లు వచ్చేస్తే చాలా?.. కాల్వల్లోకి నీళ్లు రావాల్సిన అవసరం లేదా?' అని ఆ ట్వీట్‌లో రేవంత్ ప్రశ్నించారు.

రేవంత్‌రెడ్డి కాన్వాయ్‌లో అపశ్రుతి

ఎల్లారెడ్డిపేట (సిరిసిల్ల): హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట శివారులోని సింగసముద్రం 9వ ప్యాకేజీ పనులను పరిశీలించారు. సింగసముద్రంలోకి వెళ్లే కాల్వను పరిశీలించి సిరిసిల్లకు తిరిగి వస్తుండగా రాచర్లతిమ్మాపూర్ స్టేజీ సమీపంలోని తుర్కపల్లి వద్ద రేవంత్‌రెడ్డి కాన్వాయ్‌లోని ఆరు వాహనాలు ఒకదాన్ని ఒకటి ఢీకొన్నాయి. ప్రమాదంలో రాగట్లపల్లికి చెందిన రవితోపాటు పలువురు విలేకరులు గాయపడ్డారు. రేవంత్ క్షతగాత్రులను సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తరలించారు.

'రిజర్వ్' కావాల్సిందే!

▶ మొదటి పేజీ తరువాయి

రోహిత్ చౌదరి, ఆదివాసీ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బెల్లయ్యనాయక్, టీపీసీసీ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ విభాగాల అధ్యక్షులు, ఓబీసీ జాతీయ కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 31 రిజర్వుడ్ నియోజకవర్గాల్లో గెలుపే ధ్యేయంగా రూపొందించాల్సిన కార్యాచరణపై ఇందులో చర్చించారు. వారం రోజుల్లోగా సదరు నియోజకవర్గాలకు సమన్వయకర్తలను నియమించాలని నిర్ణయించారు.

ఏఐసీసీ ఆధ్వర్యంలో..

దేశవ్యాప్తంగా రిజర్వుడ్ లోక్‌సభ నియోజకవర్గాల్లో (పార్టీ బలంతో పాటు స్థానిక పరిస్థితుల మేరకు పోటీచేసే వీలు ఆధారంగా) కొన్నింటిని ఏఐసీసీ ఎంచుకుంది. ఇందులో 28 ఎస్టీ, 56 ఎస్సీ నియోజకవర్గాలు ఉన్నాయి. దీనిలో రాష్ట్రానికి చెందిన ఐదు లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. ఇక దేశవ్యాప్తంగా ఉన్న రిజర్వుడ్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో కొన్నింటిని ఏఐసీసీ ఎంపిక చేసింది. అందులో తెలంగాణలో ఉన్న మొత్తం 12 ఎస్టీ, 19 ఎస్సీ రిజర్వుడ్ అసెంబ్లీ స్థానాలు ఉండటం గమనార్హం. ఈ పార్లమెంటు, అసెంబ్లీ సెగ్మెంట్లలో గెలుపే ధ్యేయంగా కాంగ్రెస్ కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలోనే రిజర్వుడ్ నియోజకవర్గాల కోసం ప్రత్యేకంగా 'ఎల్‌డీఎం' కార్యక్రమాన్ని రూపొందించింది. ఈ కార్యక్రమంలో రిజర్వుడ్ స్థానాలకు చెందిన నాయకులతోపాటు ఆయా నియోజకవర్గాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విభాగాలను భాగస్వాములను చేసి.. పార్టీ గెలిచేందుకు అవసరమైన వ్యూహాలను సిద్ధం చేస్తోంది. ఇందుకోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలను సమీకృతం చేయడం, బూత్, బ్లాక్, నియోజకవర్గ స్థాయిలో కేడర్‌కు శిక్షణ ఇవ్వడం ద్వారా నాయకత్వ మెళకువలు నేర్పడం, పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయడం, స్థానిక సమస్యలను గుర్తించి వాటిపై కేడర్‌కు అవగాహన కల్పించి ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి కార్యాచరణను అమలు చేయాలని పార్టీ రాష్ట్ర విభాగాలను ఆదేశించింది.

రాష్ట్రంలో చేపట్టే చర్యలు ఏమిటంటే..

రాష్ట్రంలోని ఆసిఫాబాద్, బోథ్, ఖానాపూర్, డోర్నకల్, మహబూబాబాద్, దేవరకొండ, పినపాక, ఇల్లెందు, అశ్వారావుపేట, భద్రాచలం, వైరా, ములుగు (12) నియోజకవర్గాలు ఎస్టీలకు రిజర్వ్ కాగా.. చెన్నూరు, బెల్లంపల్లి, జుక్కల్, ధర్మపురి, చొప్పదండి, మానకొండూరు, జహీరాబాద్, ఆందోల్, చేవెళ్ల, వికారాబాద్, కంటోన్మెంట్, అచ్చంపేట, ఆలంపూర్, నకిరేకల్, తుంగతుర్తి, స్టేషన్ ఘన్‌పూర్, వర్ధన్నపేట, మధిర, సత్తుపల్లి (19) అసెంబ్లీ నియోజకవర్గాలు ఎస్సీలకు రిజర్వు అయ్యాయి. 2018లో జరిగిన ఎన్నికల్లో ఏడు ఎస్టీ స్థానాలు, మూడు ఎస్సీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్, ఆ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిచారు. మిగతా చోట్ల బీఆర్‌ఎస్ (టీఆర్‌ఎస్) అభ్యర్థులు విజయం సాధించారు.

త్వరలో సమన్వయకర్తల నియామకం

మొత్తం 31 రిజర్వుడ్ స్థానాల్లో 10 చోట్ల కాంగ్రెస్, మద్దతు తెలిపిన అభ్యర్థులు గెలవడం, కాంగ్రెస్ ఆ ఎన్నికల్లో గెలిచిన మొత్తం స్థానాల్లో సగం ఇవే ఉండటంతో.. ఈసారి మొత్తం 31 స్థానాలపై టీపీసీసీ ప్రత్యేక దృష్టి పెట్టింది. ఏఐసీసీ సూచనలు, సమన్వయంతో ఆయా నియోజకవర్గాలకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శులను సమన్వయకర్తలుగా నియమించనుంది (పార్లమెంటు స్థానాలకు సమన్వయకర్తలను ఏఐసీసీ నియమిస్తుంది). ఈ సమన్వయకర్తలు ఆయా నియోజకవర్గాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విభాగాలకు చెందిన కేడర్, నాయకత్వాన్ని భాగస్వాములను చేస్తూ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయనున్నారు. ఆయా నియోజకవర్గాల్లో జరుగు తున్న కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు రాష్ట్రస్థాయిలో టీపీసీసీ అధ్యక్షుడు చైర్మన్‌గా, అనుబంధ విభాగాల్లో జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహిస్తున్న నేత కన్వీనర్‌గా, మిగతా అనుబంధ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు సభ్యులుగా పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు కానుంది. ఈ కమిటీకి అనుబంధంగా జిల్లా, నియోజకవర్గ స్థాయి కమిటీలను కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ కమిటీల పర్యవేక్షణలో ఎన్నికలు ముగిసేంతవరకు ఆయా నియోజకవర్గాల్లో అవసరమైన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

విభేదాలు పక్కన.. యాత్రలు పక్కాగా!

- మండల కాంగ్రెస్ అధ్యక్షుల భేటీలో రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని పిలుపు
- గాంధీభవన్‌లో సమీక్ష సమావేశం.. హాజరైన ఉత్తమ్, భట్టి తదితరులు
- 16 నుంచి భట్టి పాదయాత్ర.. ఠాక్రే గ్రీన్‌సిగ్నల్



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని అన్ని స్థాయిల్లో ఉన్న పార్టీ నేతలు విభేదాలను పక్కనపెట్టి హాథ్ సే హాథ్ జోడో యాత్రలను కలిసికట్టుగా విజయవంతం చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలని సూచించారు. రాష్ట్రంలో జరుగుతున్న హాథ్ సే హాథ్ జోడో యాత్రలపై శనివారం ఆ పార్టీ మండలాల అధ్యక్షులతో గాంధీభవన్‌లో ఆయన సమీక్ష నిర్వహించారు. మాణిక్‌రావ్ ఠాక్రే మాట్లాడుతూ జోడో యాత్రల్లో భాగంగా ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ సందేశం తెలంగాణలోని ప్రతి ఇంటికీ చేరేలా పనిచేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజల ఆస్తులన్నింటినీ అదానీకి కట్టబెడుతుంటే రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వం పేదల భూములు గుంజుకుంటోందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను, కాంగ్రెస్ పాలనలో జరిగిన మంచి పనులను ప్రజలకు వివరించేందుకు యాత్రలను వినియోగించుకోవాలన్నారు. రానున్న 15 రోజులపాటు రాష్ట్రంలో జోడో యాత్రలను జోరుగా నిర్వహించాలని, ఆ తర్వాత సమీక్ష జరుపుతామని ఠాక్రే చెప్పారు. సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకారులుగా మారాయని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో కట్టిన పవర్ ప్రాజెక్టులతో రాష్ట్రంలో కరెంటు ఇస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఆ ఘనతను తన ఖాతాలో వేసుకునేందుకు తాపత్రయపడుతోందని విమర్శించారు. కాగా, ఈనెల 16 నుంచి సీఎల్పీ నేత భట్టివిక్రమార్క పాదయాత్ర చేపట్టనున్నారు. ఈ యాత్రకు పార్టీ నేతలంతా సహకరించి విజయవంతం చేయాలని ఠాక్రే పార్టీ శ్రేణులకు సూచించారు.

రాజకీయాలు కలుషితం: ఉత్తమ్

టీపీసీసీ మాజీ అధ్యక్షుడు, నల్లగొండ ఎంపీ కెప్టెన్ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లో అత్యంత కష్టమైన పని గడపగడపకూ ప్రచారమేనని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఆ పనినే భుజాన పెట్టుకుందని అన్నారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చాక రాజకీయాలు కలుషితం అయ్యాయని, మొత్తం డబ్బు మయం చేశారని విమర్శించారు. ఈ నేపథ్యంలో ఖర్చు తగ్గించుకునేందుకు ఇంటింటికీ ప్రచారం ఉపయోగపడుతుందని చెప్పారు. మాజీ ఎంపీ వి. హనుమంతరావు మాట్లాడుతూ పార్టీలో నేతలు గొడవలు పడితే కార్యకర్తలే కొట్టే పరిస్థితుల్లో ఉన్నారని వ్యాఖ్యానించారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమీక్షకు జోడో యాత్రల తెలంగాణ సమన్వయకర్త గిరీశ్ చోడంకర్, ఇన్‌చార్జి ఏఐసీసీ కార్యదర్శులు రోహిత్ చౌదరి, నదీమ్ జావెద్, ఏఐసీసీ కార్యదర్శులు చిన్నారెడ్డి, వంశీచంద్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు హర్కర వేణుగోపాల్, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, డీసీసీల అధ్యక్షులు, మండల పార్టీల అధ్యక్షులు పాల్గొన్నారు.

రెండు చేతులా సంపాదిస్తున్నా సరిపోవడం లేదని కొందరు వాపోతుంటారు.. అదే మరో చేయి కూడా ఉంటే..?
పక్షుల్లా ఆకాశంలో ఎగరాలని ఎందరో కలలు కంటుంటారు.. అలా మనకూ రెక్కలు వచ్చేస్తే..?

.. ఇవన్నీ మరికొన్ని ఏళ్లలో సాధ్యమేనని.. ఇప్పటికే సిద్ధం చేసిన 'మూడో బొటనవేలు (థర్డ్ థంబ్)' సాక్ష్యమని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. ఒక చేతికి ఈ 'థర్డ్ థంబ్'ను అమర్చుకుంటే.. రెండు చేతులతో చేసే పనిని ఒక చేతితోనే చేసేయవచ్చని స్పష్టమైందని, ఇదే సాంకేతికతతో భవిష్యత్తులో రెక్కలు, టెంటకిల్స్ వంటివీ పెట్టేసుకోవచ్చని వివరిస్తున్నారు. అసలు 'థర్డ్ థంబ్' ఏంటి? ఎలా పనిచేస్తుంది? ఈ టెక్నాలజీ మిగతా వాటికి ఎలా దారిచూపుతుందో తెలుసుకుందామా..

– సాక్షి సెంట్రల్ డెస్క్



ఇది 'మూడో బొటన వేలు'

త్వరలో రెక్కలు, టెంటకిల్స్ కూడా వస్తాయ్..

కోల్పోయినా.. కావాలన్నా..



ప్రమాదాలు, యుద్ధాలు, దాడుల్లో కొందరు కాళ్లు, చేతులు కోల్పోతుంటారు. అలాంటి వారి కోసం పూర్తి స్థాయిలో పనిచేయగల కృత్రిమ అవయవాలను రూపొందించడంపై శాస్త్రవేత్తలు పరిశోధనలు చేస్తున్నారు. మరోవైపు మనుషుల సామర్థ్యం పెరిగేలా పరికరాల సృష్టికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే కేంబ్రిడ్జ్ వర్సిటీ కాగ్నిటివ్ న్యూరోసైన్స్ ప్రొఫెసర్లు డానీ క్లోడ్, తమర్ మకిన్ కలసి కృత్రిమ బొటనవేలిని రూపొందించారు. 'థర్డ్ థంబ్'గా పిలుస్తున్న ఈ పరికరాన్ని త్రీడీ ప్రింటింగ్ ద్వారా ముద్రించి, పలు రకాల సెన్సర్లను అమర్చారు. చేతిపై చిటికెన వేలికి కాస్త కిందుగా దీన్ని ఏర్పాటు చేస్తారు. దీనికి అనుసంధానంగా కాలి బొటనవేలి వద్ద ఒత్తిడిని గుర్తించే) సెన్సర్లను అమర్చుతారు. కాలి బొటనవేలి కదలికలు, ఒత్తిడిని బట్టి.. చేతికి అమర్చిన 'థర్డ్ థంబ్' కదులుతుందన్న మాట.

20 మంది వలంటీర్లకు ఈ 'థర్డ్ థంబ్'ను ప్రయోగాత్మకంగా అమర్చి.. పనితీరు, కదలికలపై ఐదు రోజుల పాటు శిక్షణ ఇచ్చారు. వారి మెదడు ఈ పరికరాన్ని శరీరంలో భాగంగా పరిగణించి, తగినట్టుగా స్పందించడానికి త్వరగానే అలవాటు పడింది. వలంటీర్లు ఒకే చేతితో కాఫీ


శరీరంలో భాగమే అనుకునేలా..



కప్పు పట్టుకుని,దానిలో చక్కెర వేసి కలపడం, సూదిలో దారం ఎక్కించడం, ఒకే సమయంలో ఎక్కువ వస్తువులను పట్టుకోవడం వంటివి ఈ 'థర్డ్ థంబ్'తో చేయగలిగారు. ఒకదశలో ఇది శరీరంలో భాగమనే స్థాయిలో ఫీల్ అయ్యారు. దీనికి సంబంధించిన వీడియోలను శాస్త్రవేత్తలు విడుదల చేశారు.

మరిన్ని అవయవాలు కూడా..

'థర్డ్ థంబ్'ను మెదడు దాదాపుగా స్వీకరించిందని.. అంటే భవిష్యత్తులో మరింత పెద్దవైన, సంక్లిష్టమైన రెక్కలు, టెంటకిల్స్ వంటి అవయవాలనూ జత చేసుకోగలమని ప్రొఫెసర్ తమర్ మకిన్ చెప్పారు. ఇప్పటికే అలాంటి టెక్నాలజీలు కొంతమేర అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రస్తుతం 'థర్డ్ థంబ్'ను నియంత్రించడానికి కాలి బొటనవేలి కదలికలను ఉపయోగించుకున్నామని.. నేరుగా మెదడు నుంచి అందే సిగ్నల్స్‌తో కదిలించే స్థాయికి చేరాల్సి ఉందని వివరించారు. కృత్రిమ రెక్కలు, టెంటకిల్స్ తేలికగా, సమర్థవంతంగా, తక్కువ విద్యుత్‌తో పనిచేయాలని.. భవిష్యత్తులో దీనికి దారి చూపగలదని ఆశాభావం వ్యక్తం చేశారు.



ఇప్పటికే రోబోటిక్ టెంటకిల్..

ప్రొఫెసర్ డానీ క్లోడ్ ఇప్పటికే 'వైన్ 2.0' పేరిట ఒక రోబోటిక్ టెంటకిల్‌ను కూడా రూపొందించారు. వెన్నెముక తరహాలో 26 భాగాలను అనుసంధానం చేసి రూపొందించిన ఈ టెంటకిల్‌ను.. పాదాల వద్ద ఏర్పాటు చేసిన ఒత్తిడి సెన్సర్ల ద్వారా నియంత్రించవచ్చు. అది అచ్చంగా ఆక్టోపస్ తరహా కదలికలను చూపడం గమనార్హం.



హోంగార్డులను పర్మినెంట్ చేయాలి



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో పనిచేస్తున్న హోంగార్డులను పర్మినెంట్ చేయాలని సంగారెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యే టి.జగ్గారెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన శనివారం సీఎం కేసీఆర్‌కు లేఖ రాశారు. రాష్ట్రంలో 16వేల మంది వరకు హోంగార్డులు పనిచేస్తున్నారని తెలిపారు. వారి ప్రయోజనాలను కాపాడతామని, పేస్కేల్, డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేస్తామని అసెంబ్లీలో స్వయంగా సీఎం హామీ ఇవ్వడాన్ని గుర్తుచేశారు. హోంగార్డులకు ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని సీఎంకు రాసిన లేఖలో జగ్గారెడ్డి విజ్ఞప్తి చేశారు.



కేసీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన మహారాష్ట్ర నేతలు హరిబాహు, సందీప్ కరపే తదితరులు

బీఆర్‌ఎస్‌లోకి మాజీ ఎంపీ, ఆప్ నేత హరి బాహు

సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో చేరిక

సాక్షి, హైదరాబాద్: భారత్ రాష్ట్ర సమితి (బీఆర్‌ఎస్)లోకి మహారాష్ట్ర నుంచి ప్రముఖుల చేరికలు ఊపందుకుంటున్నాయి. దేశ రాజకీయాలకు విస్తరించాలని నిర్ణయించిన అనంతరం ప్రధానంగా పొరుగు రాష్ట్రాలపై దృష్టి పెట్టిన ముఖ్యమంత్రి, బీఆర్‌ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావు మహారాష్ట్ర నుంచి నాయకులను పార్టీలోకి చేర్చుకునే కార్యక్రమాలకు చేపట్టారు. ఇప్పటికే నాందేడ్‌లో పర్యటించిన ముఖ్యమంత్రి.. శనివారం ప్రగతిభవన్‌లో పలువురు నేతలను పార్టీలో చేర్చుకున్నారు. మహారాష్ట్ర సీనియర్ రాజకీయ నాయకుడు, మాజీ ఎంపీ, 'ఆప్' మహారాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్న హరిబాహు రాథోడ్ తన పదవికి, ఆప్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఆయనతోపాటు చంద్రాపూర్ జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్ సందీప్ కరపే, గోండ్ పిప్రి నగర్ సేవక్, బీజేపీ తాలూకా అధ్యక్షుడు బాబన్ నికోడే, శివసేన తాలూకా కోఆర్డినేటర్ ఫిరోజ్‌ఖాన్, బీజేపీ నాయకుడు శైలేశ్‌సింగ్ బీఆర్‌ఎస్‌లో చేరారు.

క్లుప్తంగా...

పద్ధతి మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు

సంజయ్‌కి ఎర్రబెల్లి హెచ్చరిక



సాక్షి ప్రతినిధి, వరంగల్: 'బండి సంజయ్ నీ అరాచకాలు పరాకాష్టకు చేరాయి. ఇప్పటికైనా నీ పద్ధతి మార్చుకో.. లేదంటే తీవ్ర పరిణామాలు ఉంటాయి. తెలంగాణ ప్రజలు నీకు తగిన బుద్ధి చెబుతారు'అని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హెచ్చరించారు. శనివారం చీఫ్‌విప్ వినయ భాస్కర్, ఎమ్మెల్యేలు అరూరి రమేశ్, నరేందర్‌లతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. సంజయ్ ఎమ్మెల్సీ కవితపై చేసిన వ్యాఖ్యలపై గవర్నర్ స్పందించాలని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ల కోసం కవిత ఉద్యమించడాన్ని జీర్ణించుకోలేక ఈడీతో దాడులు చేస్తోందని మండిపడ్డారు.

సంజయ్ క్షమాపణ చెప్పాలి



సాక్షి, హైదరాబాద్: ఎమ్మెల్సీ కవితపై బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని, బేషరతుగా క్షమాపణ చెప్పాలని అటవీశాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి డిమాండ్ చేశారు. సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు దిగజారుడు రాజకీయాలకు పరాకాష్టని ఒక ప్రకటనలో ఖండించారు. మహిళా ఎమ్మెల్సీని అవమానపరిచే విధంగా మాట్లాడటం తగదని పేర్కొన్నారు.

బీఆర్ఎస్ నాయకులవి చిల్లర రాజకీయాలు

బీజేపీ నేత డీకే అరుణ



సాక్షి, హైదరాబాద్: ఎమ్మెల్సీ కవితపై ఈడీ చేస్తున్న విచారణ నుంచి ప్రజల దృష్టి మరల్చడానికే బీఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతలు నిర్వహిస్తున్న నిరసనలు, ఆందోళనలను ఆమె తప్పుబట్టారు. తెలంగాణలో మహిళలకు రక్షణ కల్పించలేనందుకు సీఎం కేసీఆర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అధికార పార్టీ ఎమ్మెల్యే తనను లైంగికంగా వేధిస్తున్నారని దళిత మహిళా సర్పంచ్ బోరుమన్నప్పుడు రాష్ట్ర మహిళా కమిషన్, బీఆర్ఎస్ నేతలు ఎక్కడున్నారని అరుణ ప్రశ్నించారు. మహిళా గవర్నర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నోటికి వచ్చిన కూతలు కూస్తే చర్యలు తీసుకోకపోగా అతడికి మండలి విప్ ఇచ్చి అందలం ఎక్కించారని మండిపడ్డారు. రాష్ట్రంలో మహిళ అంటే కేవలం సీఎం కూతురు కవిత మాత్రమే కాదనే విషయాన్ని బీఆర్ఎస్ నేతలు గుర్తుంచుకోవాలని హితవు పలికారు.

'తెలంగాణ యాసనే సంజయ్ ఉపయోగించారు'

సాక్షి, హైదరాబాద్: దొంగసారా వ్యాపారంతో ఎమ్మెల్సీ కవిత తెలంగాణ మహిళల గౌరవానికి భంగం కలిగిస్తే, బీఆర్ఎస్ నాయకులు నిరసనలు, దిష్టిబొమ్మలు దగ్ధం చేయడం ఏమిటని బీజేపీ జాతీయ మహిళామోర్చా నాయకురాలు ఆకుల విజయ ప్రశ్నించారు. వేరే రాష్ట్రంలో దొంగసారా వ్యాపారం చేసిన వారిని దొంగ అనక ఎవరైనా ముద్దు పెట్టుకుంటారా అని నిలదీశారు. కవితపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తెలంగాణ భాష, యాసను ఉపయోగించారే తప్ప అవి అనుచిత వ్యాఖ్యలు కావని ఆమె స్పష్టంచేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందనే అర్థంతో సంజయ్ ఆ వ్యాఖ్య చేశారన్నారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ దొంగ సారా కేసులో ఇరుక్కుని మహిళాలోకానికి మచ్చ తెచ్చే పరిస్థితిని కవిత తీసుకొచ్చారని విమర్శించారు. మద్యం వ్యాపారంలో దొంగతనం బయటపడినందున ఈడీ విచారణకు పిలిచిన విషయాన్ని బీఆర్ఎస్ నాయకులు మరచిపోతే ఎలా అని ప్రశ్నించారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి జయశ్రీ మాట్లాడుతూ సంజయ్ వ్యాఖ్యలను బూతద్దంలో చూపుతూ వివాదాస్పదం చేసే ప్రయత్నం సరికాదన్నారు. గతంలో మహిళలను కించపరుస్తూ కొందరు బీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు మాట్లాడినపుడు అధికారపార్టీ నేతలు ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు.



.. కక్కుర్తి పడి ఎందుకు తీసుకున్నార్సార్!

సర్కార్ సర్జరీ.. సూపర్

సాక్షి సిటీ డెస్క్



భాగ్యనగరంలోని ప్రభుత్వాస్పత్రులు ఆధునిక చికిత్సలకు కేరాఫ్‌గా నిలుస్తున్నాయి. 'నేను రాను బిడ్డో సర్కారు దవాఖానా'కు అనే స్థాయి నుంచి 'పోదాం పద సర్కారు దవాఖానాకు' అనే దశకు చేరుకున్నాయి. కార్పొరేట్ ఆస్పత్రులను తలదన్నేలా క్లిష్టమైన ఆపరేషన్లను సైతం చేస్తూ రోగులకు పునర్జన్మనిస్తున్నాయి. నిష్ణాతులైన వైద్య బృందాలతో ఉస్మానియా, గాంధీ, నిమ్స్ ఆస్పత్రుల్లో కొంతకాలంగా అరుదైన ఆపరేషన్లు విజయవంతంగా జరుగుతున్నాయి. ఉస్మానియా, గాంధీల్లో పూర్తి ఉచితంగా నిమ్స్‌లో ఆరోగ్యశ్రీ ద్వారా తక్కువ మొత్తంలో ఆపరేషన్లు చేస్తున్నారు. కుటుంబసభ్యుల అవయవదానం, జీవన్‌దాన్ ద్వారా రోగులకు శస్త్ర చికిత్సలు చేస్తున్నారు. వాటిల్లో కొన్నింటిపై 'సాక్షి'ప్రత్యేక కథనం.

క్లిష్టమైన శస్త్రచికిత్సలకు కేరాఫ్‌గా ప్రభుత్వాస్పత్రులు

- కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా వైద్యం
- గత తొమ్మిదేళ్లలో 1,539 కిడ్నీ, 51 కాలేయ మార్పిడి ఆపరేషన్లు
- ఉస్మానియాలో అరుదైన కాలేయ వ్యాధికి చెక్
- ఇలాంటి వ్యాధి ప్రపంచంలోనే నాలుగోది, దేశంలో మొదటిది
- నిమ్స్‌లోనూ అప్రతిహతంగా ఆపరేషన్లు



8 నెలల చిన్నారికి అరుదైన వైద్యం

జగిత్యాల జిల్లాకు చెందిన నారాయణ, ప్రేమలత దంపతులది మేనరిక వివాహం. వారి 8 నెలల పాప నిస్ సిండ్రోమ్ అనే అరుదైన కాలేయ సంబంధిత వ్యాధితో నిలోఫర్‌కు వెళ్లగా అక్కడి వైద్యులు ఉస్మానియాకు వెళ్లమన్నారు. సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగం వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స చేసి పాపకు పునర్జన్మను ప్రసాదించారు. ఇలాంటి వ్యాధి ప్రపంచంలోనే నాలుగోది కాగా, భారత్‌లో మొదటిదని వైద్యులు తెలిపారు. లక్షలు ఖరీదుచేసే ఆపరేషన్‌ను రూపాయి కూడా తీసుకోకుండా 28 మంది వైద్యులు దాదాపు 18 గంటలపాటు సర్జరీ పూర్తి చేసి తమ పాపకు మళ్లీ జీవం పోశారని ఆ చిన్నారి తల్లి పేర్కొంది.



2 నెలల్లో 70 కిలోలు తగ్గింపు

గుడిమల్కాపూర్‌కు చెందిన శివరాజ్‌సింగ్ కుమారుడు మునీందర్‌సింగ్ ఐదేళ్ల ప్రాయం నుంచి అధిక బరువుతో ఇబ్బందిపడుతున్నాడు. 23 ఏళ్లకు దాదాపు 220 కిలోలతో నడవలేని స్థితికి చేరాడు. కుటుంబసభ్యులు అతడిని ఉస్మానియాలో చేర్పించారు. చిన్నతనం నుంచే బీపీ, షుగర్, కొలెస్ట్రాల్‌తోపాటు శ్వాస సమస్యలు ఉన్నాయి. ఉస్మానియా వైద్యులు బేరియాట్రిక్ సర్జరీ నిర్వహించారు. 2 నెలల్లోనే దాదాపు 70 కిలోల బరువు తగ్గాడు. 'నన్ను చూసి చాలా మంది హేళన చేసేవారు. ఉచితంగా సర్జరీ చేసిన ఉస్మానియా వైద్యులకు కృతజ్ఞతలు'అని మునీందర్‌సింగ్ సంతోషంగా చెప్పాడు.

18 గంటలపాటు శ్రమించి..

కర్నూలు జిల్లా అవుకుకు చెందిన ఎక్కలూరు సత్యమయ్య (61) పోస్టల్ శాఖలో రికరింగ్ డిపాజిట్ ఏజెంట్. ఏడాది క్రితం కాళ్లు, చేతులు వాచిపోవడంతో కుటుంబసభ్యులు కర్నూలులోని ఆస్పత్రిలో చూపించారు. అక్కడి వైద్యులు నిమ్స్‌కు తీసుకెళ్లాలని సూచించారు. సత్యమయ్యకు హెపటైటిస్ బి, లివర్ సిర్రోసిస్, కాలేయ కేన్సర్ ఉన్నట్లు నిర్ధారించి కాలేయ మార్పిడి చేయాలన్నారు. వెస్ట్ మారేడుపల్లికి చెందిన అభిజిత్ (20) అనే యువకుడు బ్రెయిన్‌డెడ్ అవడంతో అవయవదానానికి అతడి కుటుంబసభ్యులు అంగీకరించారు. దీంతో నిమ్స్, ఉస్మానియా వైద్యులు సంయుక్తంగా 18 గంటలు శ్రమించి శస్త్రచికిత్స చేశారు. ప్రస్తుతం సత్యమయ్య ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని ప్రొఫెసర్ బీరప్ప తెలిపారు.



దేశంలోనే తొలిసారిగా ప్రభుత్వ ఆస్పత్రిలో..

బోరబండకు చెందిన మల్లెల వాణి కాలేయంలో కుడివైపు పెద్ద కణితితో బాధపడుతోంది. ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్తే దాదాపు రూ.15 లక్షలు ఖర్చవుతాయనడంతో ఆమె ఉస్మానియాకు వెళ్లింది. సాధారణంగా ఎడమ వైపు కణితి ఏర్పడే అవకాశం ఉండగా వాణికి కుడి వైపు ఏర్పడినట్లు వైద్యులు గుర్తించారు. లాపరోస్కోపీ ద్వారా శస్త్రచికిత్సను పూర్తి చేయడంతో రోగి వారంలోనే కోలుకుంది. ఓ ప్రభుత్వాస్పత్రిలో ఇలాంటి సర్జరీ చేయడం దేశంలోనే తొలిసారని వైద్యులు తెలిపారు. రోజువారీ పని చేసుకుంటూ జీవిస్తున్న తనకు ఆపరేషన్ ఉచితంగా చేయడం పూర్వజన్మ సుకృతమని వాణి పేర్కొంది.

ఆరోగ్యశ్రీతో గుండె మార్పిడి

మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన నర్సింహులు కుమారుడు వరుణ్‌తేజ్ ప్రభుత్వ పాఠశాలలో మూడో తరగతి చదువుతున్నాడు. ఓ కార్పొరేట్ ఆస్పత్రి వైద్యులు ఆ స్కూల్‌లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో వరుణ్‌తేజ్ గుండెజబ్బుతో బాధపడుతున్నట్లు గుర్తించారు. హైదరాబాద్‌కు వస్తే ఆపరేషన్ చేస్తామనడంతో కుటుంబసభ్యులు వరుణ్‌ను తీసుకెళ్లారు. ఒక్కరోజుకే అక్కడ రూ.10 వేలు ఖర్చవడంతో బంధువుల సలహా మేరకు వారు నిమ్స్‌ను ఆశ్రయించారు. కార్డియో థొరాసిక్ విభాగం వైద్యులు వరుణ్‌తేజ్‌కు ఆరోగ్యశ్రీ కింద గత నెల 28న గుండె మార్పిడి ఆపరేషన్ చేశారు. ఆరోగ్యం కుదుటపడటంతో రెండు రోజుల తర్వాత డిశ్చార్జి చేశామని నిమ్స్ సీటీ సర్జన్ విభాగం అధిపతి డాక్టర్ అమరేశ్ మాలెంపాటి తెలిపారు.

ఒకే నెలలో 15 కిడ్నీల మార్పిడి

దేశంలోనే తొలిసారిగా ఈ ఏడాది ఫిబ్రవరిలో ఏకంగా 15 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను చేసి నిమ్స్ రికార్డు సృష్టించింది. ఈ సందర్భంగా యురాలజీ, నెఫ్రాలజీ, అనస్తీషియా విభాగాలను మంత్రి హరీశ్‌రావు ఇటీవలే అభినందించారు. 2014 నుంచి ఇప్పటివరకు కిడ్నీ మార్పిళ్లు 839 (నిమ్స్), 700 (ఉస్మానియా) కాలేయ మార్పిళ్లు 25 (నిమ్స్), 26 (ఉస్మానియా) జరిగాయి. నిమ్స్‌లో గుండె (10), ఊపిరితిత్తుల మార్పిడి (01) శస్త్రచికిత్సలు జరిగాయి.

దక్షిణాదిలోకెల్లా రికార్డు..

స్కోలియోసిస్ (గూని)తో ఇబ్బంది పడేవారికి చేసే వెన్నుపూస సర్జరీ చాలా క్లిష్టమైనది. సుమారు 12-14 గంటలు పడుతుంది. ఏమాత్రం పొరపాటు జరిగినా ఆ రోగి రెండు కాళ్లు చచ్చుబడే ప్రమాదముంటుంది. నిమ్స్‌లో మూడేళ్లుగా 200 మందికి ఈ సర్జరీలు చేశారు. గత ఏడాదిలో ఏకంగా 80 సర్జరీలు నిర్వహించి దక్షిణాదిలో రికార్డు సొంతం చేసుకుందని ఆర్థోపెడిక్ విభాగం హెచ్ఓడీ డాక్టర్ నాగేష్ తెలిపారు. నిజాం కాలంలో బొక్కల దవాఖానా (ఆర్థోపెడిక్)గా ప్రారంభమైన నిమ్స్ నేడు వేర్వేరు సర్జరీలకు వేదికైందన్నారు. ఏడాదికి హిప్, నీ రీ ప్లేస్‌మెంట్‌లు 350, వెన్నెముక 80, ట్రామా 3వేలు, ఆంకాలజీ 60 చొప్పున సర్జరీలు నిర్వహిస్తూ తనదైన ప్రత్యేకతను సంతరించుకుంటోందని నాగేశ్ తెలిపారు.

గాంధీలో స్టేట్ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్



గాంధీలో రూ.35 కోట్లతో స్టేట్‌ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్ నిర్మాణపనులు కొనసాగుతున్నాయి. 4 అత్యాధునిక మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లు, ఐసీయూ, స్టెప్‌డౌన్, పోస్ట్ ఆపరేటివ్ వార్డులు ఆరు నెలల్లో అందుబాటులోకి రానున్నాయి. ఒకేచోట గుండె, మూత్రపిండాలు, తుంటి, కీళ్ల మార్పిడి, ఊపిరితిత్తులు, కాలేయం శస్త్రచికిత్సలు, కాక్లియర్ వంటి కృత్రిమ అవయవాల ఏర్పాటుతోపాటు సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయి. రెండోదశలో రొబోటిక్ ఆపరేషన్ థియేటర్, ఇతర అత్యాధునిక సౌకర్యాలు కల్పిస్తాం. -ప్రొ.రాజారావు, గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్



హకీంపేట ఎయిర్‌పోర్టులో కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు శాలువా కప్పి స్వాగతం పలుకుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి. చిత్రంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, ఎంపీ లక్ష్మణ్

అమిత్‌షాకు ఘనంగా స్వాగతం

శనివారం రాత్రి హైదరాబాద్‌కు చేరుకున్న కేంద్ర హోంమంత్రి

నేడు సీఐఎస్ఎఫ్ రైజింగ్ డే పరేడ్‌కు హాజరు

సాక్షి, హైదరాబాద్: కేంద్ర హోంమంత్రి అమిత్‌షా శనివారం రాత్రి 10.30 గంటలకు హైదరాబాద్‌కు చేరుకున్నారు. హకీంపేట ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో ఆయనకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, పార్టీ పార్లమెంటరీబోర్డు సభ్యుడు కె.లక్ష్మణ్, రాష్ట్ర ఇన్‌చార్జి తరుణ్‌చుగ్, రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, సీనియర్ నేతలు డీకే అరుణ, నల్లు ఇంద్రసేనారెడ్డి, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, ఈటల రాజేందర్, జితేందర్‌రెడ్డి, విజయశాంతి, వివేక్ వెంకటస్వామి, గరికపాటి మోహన్‌రావు, రఘునందన్‌రావు ఘనంగా స్వాగతం పలికారు. అమిత్‌షా హకీంపేట నుంచి నేషనల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ అకాడమీ (నిసా)కు వెళ్లి రాత్రికి బస చేశారు. ఆదివారం ఉదయం సీఐఎస్ఎఫ్ రైజింగ్‌డే పరేడ్‌లో ఆయన పాల్గొంటారు. మధ్యాహ్నం కేరళలోని కొచ్చికి వెళతారు. అయితే పరేడ్‌లో పాల్గొన్న అనంతరం రాష్ట్ర పార్టీ ముఖ్యనేతలు, కోర్‌కమిటీతో అమిత్‌షా భేటీ అయ్యే అవకాశాలు ఉన్నాయని బీజేపీ వర్గాలు చెప్తున్నాయి.

నోటీసు వస్తే హాజరవుతా..

మహిళా కమిషన్ విచారణపై సంజయ్

సాక్షి, హైదరాబాద్: తనకు రాష్ట్ర మహిళా కమిషన్ నుంచి నోటీసులొస్తే తప్పకుండా విచారణకు హాజరవుతానని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తెలిపారు. తనకు ఇంకా కమిషన్ నుంచి నోటీసులు అందలేదన్నారు. ఎమ్మెల్సీ కవితను ఉద్దేశిస్తూ బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యల అంశాన్ని సుమోటోగా విచారణకు స్వీకరిస్తున్నట్టు మహిళా కమిషన్ ప్రకటించింది. దీనిపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని డీజీపీని ఆదేశించింది. ఈ నివేదిక అందాక కమిషన్ తదుపరి చర్యలు చేపడుతుందని, సంజయ్ హాజరై వివరణ ఇచ్చే అవకాశం ఉందని అధికారవర్గాలు చెప్తున్నాయి.



సమీక్షాసమావేశంలో మాట్లాడుతున్న డీజీపీ అంజనీకుమార్

నేర నిరూపణలో సాంకేతికత పెరగాలి

డీజీపీ అంజనీకుమార్

సాక్షి, హైదరాబాద్: నేరస్తులకు శిక్షలు పడేలా నేర నిరూపణలో సాంకేతికత వినియోగాన్ని మరింత పెంచాలని డీజీపీ అంజనీకుమార్ సూచించారు. ఈ మేరకు సిబ్బందికి అవగాహన పెంచాలని కోరారు. డీజీపీ కార్యాలయంలో శనివారం జరిగిన సమీక్ష సమావేశంలో హైకోర్టు అడ్వొకేట్ జనరల్ బి.శివప్రసాద్, ఇతర ప్రభుత్వ ప్లీడర్లతో పలు అంశాలపై చర్చించారు. సమీక్షలో హోంశాఖ ముఖ్య కార్యదర్శి జితేందర్, అడిషనల్ డీజీ లీగల్ కె.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మూడు నెలలకోసారి ఈ తరహా సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు.

సంజయ్ వ్యాఖ్యలపై గవర్నర్ స్పందన ఏంటి?

ప్రశ్నించిన తెలంగాణ మంత్రులు సత్యవతి రాథోడ్, సబితాఇంద్రారెడ్డి

సాక్షి, న్యూఢిల్లీ: తెలంగాణలో చీమ చిటుక్కుమన్నా స్పందించే గవర్నర్ తమిళిసై ఎమ్మెల్సీ కవితపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఎందుకు ఖండించలేదని రాష్ట్ర మంత్రులు సత్యవతి రాథోడ్, సబితాఇంద్రారెడ్డి ప్రశ్నించారు. సంజయ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అయిన తర్వాత ఆ రాష్ట్ర పార్టీలో రాజకీయ విలువలు పడిపోయాయని, ఆయన పార్టీ అధ్యక్షుడిగా ఉండటం మహిళల దురదృష్టమని మంత్రులు విమర్శించారు. ఇలాంటి వాళ్లను రాజకీయంగా బహిష్కరించాలని, ఆ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని బీజేపీని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి అనుచిత వ్యాఖ్యలకు చోటు లేదని, సంజయ్ మాట్లాడే ప్రతి మాట వ్యక్తిగతమా లేక బీజేపీ వైఖరా అనేది స్పష్టం చేయాలన్నారు. శనివారం ఢిల్లీలోని తెలంగాణభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రులు సత్యవతి, సబిత మాట్లాడుతూ మహిళా సమాజం తలదించుకునేలా సంజయ్ వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. మహిళారిజర్వేషన్ల కోసం ఎమ్మెల్సీ కవిత ఢిల్లీలో ధర్నా చేపడితే, పోటీగా హైదరాబాద్‌లో ధర్నా ఎందుకోసం చేశారో బీజేపీ నేతలు చెప్పాలన్నారు. ప్రతిపక్షాల నేతలపై ఈడీ, సీబీఐలను వేటకుక్కల మాదిరిగా పంపిస్తారని, వారు భయపడి బీజేపీలో చేరగానే వారి అక్రమాలన్నీ మాఫీ అవుతాయని అన్నారు. ఇవి ఈడీ కేసులు కాదని, మోదీ కేసులని ప్రజలకు తెలుసన్నారు. బీజేపీ పంపే వేటకుక్కలకు తెలంగాణ బిడ్డలు భయపడరని మంత్రులు స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవితను తిట్టడం తప్ప బీజేపీ నేతలు చేసేదేమీ లేదన్నారు.



ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్

టీఎస్‌పీఎస్సీ పరీక్షలు వాయిదా!

▶ మొదటి పేజీ తరువాయి

టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీర్ పరీక్ష నిర్వహించాల్సి ఉంది. పరీక్ష నిర్వహణకు ముందే దానికి సంబంధించిన సమాచారాన్ని, పరీక్ష తీరును క్షుణ్ణంగా పరిశీలిస్తుంది. ఈ క్రమంలో కమిషన్ అధికారుల కంటే ముందుగా ఈ వివరాలను ఎవరో పరిశీలించినట్లు అంచనాకు వచ్చారు. ఈ క్రమంలో ముందుజాగ్రత్తగా పరీక్షను వాయిదా వేయాలని నిర్ణయించారు. ఈ మేరకు అభ్యర్థులకు సంక్షిప్త సమాచార రూపంలో రిజిస్టర్డ్ ఫోన్ నంబర్లకు ఆదివారంనాటి పరీక్ష రద్దు సమాచారాన్ని అందించినట్లు టీఎస్‌పీఎస్సీ వెల్లడించింది. దీంతోపాటు ఈ నెల 15, 16వ తేదీల్లో జరగాల్సిన వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పరీక్షలను సైతం వాయిదా వేస్తున్నట్లు టీఎస్‌పీఎస్సీ వెల్లడించింది. ఈ మేరకు శనివారం రాత్రి కమిషన్ ప్రత్యేక ప్రకటన విడుదల చేసింది.

పోలీసు కేసు నమోదు..

టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీర్ పరీక్ష నిర్వహణలో హ్యాకింగ్ జరిగినట్లు టీఎస్‌పీఎస్సీ అధికారులు అనుమానిస్తున్నారు. కమిషన్‌కు సంబంధించిన అత్యంత గోప్యతతో కూడిన ఫైళ్లు కంప్యూటర్‌లో తెరిచి ఉన్నట్లు అనుమానించిన అధికారులు తక్షణ చర్యల్లో భాగంగా పరీక్షను వాయిదా వేయడంతోపాటు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదైంది. ఈ క్రమంలో పోలీసు అధికారులు, సైబర్ సెక్యూరిటీస్ విభాగం అధికారులతో కలిసి విచారణ మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. పరీక్ష నిర్వహించిన తర్వాత సమస్య వెలుగు చూసే కంటే ముందస్తుగా దానిని వాయిదా వేయడం మంచిదని ఈ నిర్ణయం తీసుకున్నట్లు కమిషన్ అధికారులు చెబుతున్నారు.

అంతర్గత విచారణ షురూ..

టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీర్ పరీక్షకు సంబంధించిన సమాచారం లీకైందనే అనుమానాలపై కమిషన్ అధికారులు అంతర్గత విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఓ సీనియర్ అధికారికి బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం. మరోవైపు పోలీసులు సైతం ఈ అంశాన్ని సవాలుగా తీసుకున్నట్లు తెలిసింది. పరీక్షల నిర్వహణ, ఫలితాల ప్రకటన తదితర అంశాల్లో దేశంలోనే ఆదర్శవంతంగా నిలిచిన టీఎస్‌పీఎస్సీలో ఇలాంటి అపశ్రుతులు రావడంతో పరపతి దెబ్బతింటుందనే భావనతో అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలనే సంకల్పంతోనే పరీక్షల వాయిదా వేసినట్లు ఓ అధికారి తెలిపారు.

సంజయ్ వ్యాఖ్యలపై మంటలు!

- కవితపై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణుల ఆందోళనలు
- గవర్నర్‌కు ఫిర్యాదు చేయడానికి వెళ్లిన మహిళా నేతలు
- అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడంతో రాజ్‌భవన్ వద్ద ధర్నా.. ఉద్రిక్తత
- రాష్ట్రవ్యాప్తంగా బండి సంజయ్‌పై కేసులు.. దిష్టిబొమ్మల దహనాలు
- సంజయ్ వ్యాఖ్యలపై విచారణ చేయాలని డీజీపీని ఆదేశించిన రాష్ట్ర మహిళా కమిషన్





ఢిల్లీలోని తెలంగాణ భవన్ వద్ద సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు, హైదరాబాద్‌లో మేయర్ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న మహిళలు

సాక్షి, హైదరాబాద్: ఢిల్లీ మద్యం కుంభకోణంలో విచారణను ఎదుర్కొంటున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఉద్దేశిస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. సంజయ్ అనుచిత వ్యాఖ్యలపై శనివారం బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనలకు దిగాయి. రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల సంజయ్ దిష్టిబొమ్మల దహనం, ధర్నాలతో నిరసన వ్యక్తం చేశాయి. హైదరాబాద్‌తోపాటు నిజామాబాద్, సంగారెడ్డి, బంజారాహిల్స్, సూర్యాపేట తదితర ప్రాంతాల్లోని పోలీస్‌స్టేషన్లలో కేసులు పెట్టాయి. బండి సంజయ్‌కు మహిళలను గౌరవించే సంస్కారం లేదని, ఆయన తీరు మార్చుకోలేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించాయి.

రాజ్‌భవన్ వద్ద ఆందోళన

సంజయ్ వ్యాఖ్యల విషయంగా గవర్నర్ తమిళిసైను కలిసి ఫిర్యాదు చేయడానికి ప్రభుత్వ విప్ సునీత, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, పలువురు కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నేతలు రాజ్‌భవన్‌కు వెళ్లారు. అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడంతో గేటు వద్దే ధర్నాకు దిగారు. బారికేడ్లు నెట్టుకుని లోనికి వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు వారిని అడ్డుకోవడంతో బీజేపీకి, మోదీకి, సంజయ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాజ్‌భవన్ ఎదుట రాస్తారోకో చేశారు. దీనితో కాసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. చివరికి మహిళా నేతలు రాజ్‌భవన్ ప్రహరీకి, బారికేడ్లకు వినతిపత్రాలు అంటించి నిరసన తెలిపారు. ఎవరికి ఏ ఇబ్బందులున్నా రాజ్‌భవన్ గేట్లు తెరిచే ఉంటాయని గవర్నర్ గతంలో చెప్పారని.. ఓ మహిళగా తమ బాధ అర్థం చేసుకుంటారని వినతిపత్రం ఇచ్చేందుకు వచ్చామని చెప్పారు. ఇద్దరు, ముగ్గురిని లోనికి అనుమతించినా బాగుండేదని, కనీసం గవర్నర్ ఓఎస్డీ వచ్చి వినతి పత్రం తీసుకుని ఉండాల్సిందని పేర్కొన్నారు. గవర్నర్ ఇప్పటికైనా స్పందించి సంజయ్‌తో క్షమాపణ చెప్పించాలనర్నారు.

రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు

తలసాని శ్రీనివాస్‌యాదవ్ కుమారుడు సాయికిరణ్‌యాదవ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సూర్యాపేటలో బీఆర్ఎస్ మహిళా నేతలు, కార్యకర్తలు బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. బాల్కొండలో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో బండి సంజయ్‌కు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. వరంగల్‌లో మంత్రి ఎర్రబెల్లి ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. కాజీపేట, సుబేదారి పోలీస్‌స్టేషన్లలో సంజయ్‌పై ఫిర్యాదులు చేశారు. నకిరేకల్‌లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో, సత్తుపల్లిలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, మంచిర్యాల, నర్సాపూర్, బెల్లంపల్లి, దేవరకొండ, నారాయణపేటలలో ఎమ్మెల్యేలు దివాకర్‌రావు, మదన్‌రెడ్డి, చిన్నయ్య, రవీంద్రకుమార్, రాజేందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.

వ్యక్తిగతంగా హాజరు కావాలి!

సంజయ్‌కి మహిళా కమిషన్ నోటీసులు

బండి సంజయ్ వ్యాఖ్యలపై రాష్ట్ర మహిళా కమిషన్ సీరియస్ అయింది. ఈ అంశాన్ని సూమోటోగా తీసుకుని.. బండి సంజయ్‌కు నోటీసులు జారీ చేయాలని నిర్ణయించింది. మహిళల గౌరవాన్ని కించపరిచేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సంజయ్ వ్యాఖ్యలను కమిషన్ తీవ్రంగా పరిగణిస్తోందని, వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆయనను ఆదేశించనున్నట్టు తెలిపారు. సంజయ్ వ్యాఖ్యలపై విచారణ చేయాలని డీజీపీని ఆదేశించారు.

సంజయ్‌పై కేసు నమోదు

బంజారాహిల్స్ (హైదరాబాద్): బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆరోపణలపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌పై హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదైంది. జీహెచ్ఎంసీ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి ఫిర్యాదు మేరకు ఐపీసీ 354ఏ, 504, 509 సెక్షన్ల కింద కేసు నమోదుచేసినట్లు పోలీసులు తెలిపారు. ఇదే అంశంపై బీఆర్ఎస్ నాయకుడు చెట్లపల్లి రాంచందర్, జూబ్లీహిల్స్ కార్పొరేటర్, పలువురు మహిళా నేతలు, బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున నల్లగొండ టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.



శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నంద, ఏపీ మాజీ సీఎస్ సమీర్‌శర్మ తదితరులు

యాదాద్రిలో ప్రారంభమైన నిత్య కల్యాణం



ఆలయంలో నిత్య కల్యాణం నిర్వహిస్తున్న ఆచార్యులు

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గత నెల 21 నుంచి ఈనెల 4 వరకు వార్షిక బ్రహ్మోత్సవాలను నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆలయంలో నిర్వహించే శ్రీసుదర్శన నారసింహ హోమం, నిత్య కల్యాణం, గజవాహన సేవ, బ్రహ్మోత్సవంతో పాటు వెండి జోడు సేవలను అధికారులు రద్దు చేశారు. శుక్రవారం రాత్రి శ్రీస్వామి వారి బ్రహ్మోత్సవాలు ముగియడంతో శనివారం తిరిగి శ్రీసుదర్శన నారసింహ హోమం, నిత్య కల్యాణం, గజవాహన సేవ, బ్రహ్మోత్సవం, జోడు సేవలను ఆచార్యులు ప్రారంభించారు. ఆయా పూజల్లో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఇక ఆలయంలో ఉదయం నుంచి రాత్రి వరకు నిత్య కైంకర్యాలు కొనసాగాయి.

వైభవంగా ధర్మపురి నృసింహుని కల్యాణం



స్వామి వారికి పట్టువస్త్రాలు తీసుకొస్తున్న జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా

ధర్మపురి: జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. శనివారం సాయంత్రం దేవస్థానం ఈవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో కల్యాణ వేడుకలను కనుల పండువగా జరిపించారు. ప్రభుత్వం తరఫున కలెక్టర్ యాస్మిన్ బాషా పట్టువస్త్రాలు, తలంబ్రాలను సమర్పించారు. ఎంపీ వెంకటేశ్ నేత, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంత, మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి స్నేహలత స్వామివార్లకు పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. సాయంత్రం దేవస్థానంలోని శేషప్ప కళావేదికపై శ్రీలక్ష్మీనరసింహ స్వాములైన యోగ, ఉగ్ర, వేంకటేశ్వర స్వాములను ఆసీనులు చేసి కల్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ రాష్ట్రాలు, జిల్లాల నుంచి సుమారు 50 వేల వరకు భక్తులు తరలివచ్చారు.



తిరుమలలో శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం రుక్మిణీ సమేత శ్రీకృష్ణుడు తెప్పపై విహరిస్తూ భక్తులకు అభయమిచ్చారు. విద్యుద్దీపాలు, పుష్పాలతో శోభాయమానంగా తెప్పను అలంకరించారు. సాయంత్రం 6 గంటలకు రుక్మిణీ సమేత శ్రీకృష్ణుడి ఉత్సవమూర్తులు ఆలయ నాలుగు మాడవీధుల గుండా ఊరేగుతూ పుష్కరిణి వద్దకు చేరుకున్నారు. రుక్మిణీకృష్ణులు పుష్కరిణిలో తెప్పపై మూడు చుట్లు తిరిగి కనువిందుచేశారు. – తిరుమల

ఎస్సీ, ఎస్టీ స్టడీ సర్కిళ్లపై ప్రభుత్వ నిర్లక్ష్యం



మానవపాడు మండలం బూడ్డిపాడులో మాట్లాడుతున్న ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్

మానవపాడు: తెలంగాణకు చెందిన పేద విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్‌లు కావాలనే లక్ష్యంతో గత ప్రభుత్వాలు స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేస్తే.. కేసీఆర్ ప్రభుత్వం వాటిని నిర్లక్ష్యం చేస్తోందని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. ఇప్పటికీ కనీసం 30 శాతం సిలబస్ పూర్తిచేయలేదని, మెటీరియల్ పంపిణీ చేయలేదని, వసతులు సరిగా లేవని విద్యార్థులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఆయన చేపట్టిన బహుజన రాజ్యాధికార యాత్ర శనివారం జోగుళాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఆలంపూర్ నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీలను అభివృద్ధికి దూరం చేస్తున్నారని మండిపడ్డారు. సిరిసిల్లకు ఎన్ని నిధులు ఇచ్చారు? ఆలంపూర్‌కు ఎన్ని నిధులు ఇచ్చారో వివరాలు చెప్పాలని మున్సిపల్ శాఖమంత్రి కేటీఆర్‌ను ప్రశ్నించారు. మన ఊరు–మన బడి పథకం కింద రూ.3,400 కోట్లు కేటాయించి కేవలం రూ.299 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని, మిగతా సొమ్ము ఏమైందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ కొన్ని పాఠశాలలకు దళితవాడ, హరిజనవాడ అనే పేర్లు ఉండటం దారుణమని, వెంటనే వాటిని తొలగించాలని ప్రవీణ్‌కుమార్ కోరారు. కార్యక్రమంలో జోగుళాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు కేశవరావు, ఆలంపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు మహేశ్, నాయకులు కనకంబాబు, సురేశ్, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

మిల్లర్ల నిర్లక్ష్యం.. సర్కార్‌పై రూ. 1,257 కోట్ల భారం

ఎఫ్‌సీఐకి 3.93 ఎల్‌ఎంటీ మేర బియ్యం అప్పగించని మిల్లర్లు

2021–22 ఖరీఫ్ సీజన్‌కు గత నెలతో ముగిసిన సీఎంఆర్ గడువు	2021–22 యాసంగి సీఎంఆర్‌కు ఈ నెలాఖరు వరకే చాన్స్	ఈ సీజన్‌లో ఎఫ్‌సీఐకి ఇవ్వాల్సిన బియ్యం 12.61 ఎల్‌ఎంటీ

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో పెరిగిన ధాన్యం దిగుబడితో రైతుల కన్నా అధికంగా లాభాలు ఆర్జిస్తున్న మిల్లర్లు సీఎంఆర్ లక్ష్యాన్ని మాత్రం చేరుకోవడం లేదు. తద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం నుంచి రావలసిన రూ.వేల కోట్ల బియ్యం సొమ్ము రాకుండాపోతోంది. ఇదే క్రమంలో 2021–22 వానాకాలం సీజన్‌కు సంబంధించి 3.93 లక్షల మెట్రిక్ టన్నుల కస్టమ్ మిల్లింగ్ బియ్యం ఫిబ్రవరి నెలాఖరులోగా ఎఫ్‌సీఐకి అప్పగించలేదు. రాష్ట్ర ప్రభుత్వం మరోనెల గడువు కోరినా కేంద్రం ససేమిరా అనడంతో ఈ బియ్యం భారం రాష్ట్ర ప్రభుత్వంపై పడినట్లయింది.

47.04 ఎల్‌ఎంటీ బియ్యంలో ఇచ్చింది 43 ఎల్‌ఎంటీ..

2021–22 వానకాలం సీజన్‌కు సంబంధించి 70.21 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం సేకరించి మిల్లర్లకు అప్పగించింది. ఈ ధాన్యాన్ని మిల్లింగ్ చేసి 47.04 ఎల్‌ఎంటీ బియ్యాన్ని కస్టమ్ మిల్లింగ్ రైస్‌గా ఎఫ్‌సీఐకి డెలివరీ చేయాలని నిర్దేశించింది. అయితే ఏడాది గడిచినా కేవలం 43 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సీఎంఆర్ కింద ఎఫ్‌సీఐకి అప్పగించారు. ఇంకా 3.93 లక్షల మెట్రిక్ టన్నులు పెండింగ్‌లో ఉన్నాయి. దీని విలువ రూ.1,257 కోట్లు. మిల్లర్ల నుంచి 3.93 మెట్రిక్ టన్నుల బియ్యం ఎఫ్‌సీఐ తీసుకోకపోతే, ఆ బియ్యాన్ని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ తీసుకొని రాష్ట్ర అవసరాల కోసం స్టేట్ పూల్ కింద వినియోగించుకోవలసి ఉంటుంది. అయితే మిల్లర్లు రీసైక్లింగ్, ఇతర అక్రమ పద్ధతుల ద్వారా ఇచ్చే నాణ్యత లేని బియ్యాన్ని కార్పొరేషన్ అధికారులు ఎలాంటి తనిఖీలు లేకుండా తీసుకొని ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా తిరిగి రేషన్ దుకాణాలకు పంపించే అవకాశం ఉంది.



2021-22 యాసంగి సీఎంఆర్‌కు ఈనెలాఖరు వరకు గడువు

గత 2021–22 యాసంగి సీజన్‌కు సంబంధించి ఈ నెల 31లోగా సీఎంఆర్ ప్రక్రియ పూర్తిచేయాలని కేంద్ర ఆహార మంత్రిత్వశాఖ స్పష్టం చేసింది. భారత ప్రభుత్వ డిప్యూటీ కార్యదర్శి జై ప్రకాశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్‌కు రాసిన లేఖలో ఈ విషయాన్ని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు యాసంగి సీఎంఆర్ గడువును మార్చి 31 వరకు పొడిగిస్తున్నామని, తరువాత గడువు పొడిగించబోమని స్పష్టం చేశారు. గత యాసంగికి సంబంధించి 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే సేకరించారు. 34.06 ఎల్‌ఎంటీ బియ్యం ఎఫ్‌సీఐకి సీఎంఆర్ కింద ఇవ్వాల్సి ఉండగా, ఇప్పటివరకు 21.45 ఎల్‌ఎంటీ బియ్యం మాత్రమే ఇచ్చారు. ఇంకా 12.61 ఎల్‌ఎంటీ బియ్యం పెండింగ్‌లో ఉన్నాయి. కేంద్రం ఈ నెలాఖరు వరకు గడువు ఇచ్చినప్పటికీ, రోజుకు 50 వేల మెట్రిక్ టన్నుల బియ్యం మిల్లింగ్ చేస్తే తప్ప నెలాఖరుకు లక్ష్యం చేరుకోలేమని, అందుకు అనుగుణంగా మిల్లింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల సంస్థ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్ శనివారం అధికారులను ఆదేశించారు. గత యాసంగికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు మొత్తం సీఎంఆర్‌లో 14 ఎల్‌ఎంటీ మేర బాయిల్డ్ రైస్ తీసుకునేందుకు కూడా కేంద్రం అనుమతి ఇచ్చినప్పటికీ, మిల్లర్లు ఇంకా 6.64 ఎల్‌ఎంటీ బాయిల్డ్ రైస్ పెండింగ్‌లో ఉంచడం పలు అనుమానాలకు తావిస్తోంది. సూర్యాపేట, వనపర్తి, మహబూబ్‌నగర్, పెద్దపల్లి, నిజామాబాద్ జిల్లాల్లో సీఎంఆర్ పెండింగ్ అధికంగా ఉండటంపట్ల రవీందర్ సింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

అనుమతి లేదని వైఎస్సార్ విగ్రహాల తొలగింపు



వైఎస్సార్ విగ్రహాన్ని తొలగిస్తున్న సిబ్బంది

తిరుమలాయపాలెం: అనుమతి లేకుండా ఏర్పాటుచేశారని దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలను అధికారులు శనివారం తొలగించారు. వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పాదయాత్ర సందర్భంగా ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలోని మేకలతండా, ఇస్లావత్‌తండా, చంద్రుతండా, పాతర్లపాడు, ఎర్రగడ్డ గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలను ఏర్పాటు చేశారు. అయితే, వీటికి అనుమతి లేదంటూ శనివారం వైఎస్సార్‌టీపీ నాయకులను తహసీల్‌కు పిలిపించి ఎస్సై మాట్లాడారు. అనంతరం నాయకులు బయటకు వస్తే వివాదం జరుగుతుందని భావించి వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించాక విగ్రహాలను తీయించారు.

ప్రీతి కుటుంబ సభ్యుల ఇష్టానుసారమే విచారణ

- మంత్రి సత్యవతి రాథోడ్

హన్మకొండ అర్బన్: మెడికో ప్రీతి ఆత్మహత్య కేసు విషయంలో ఆమె కుటుంబ సభ్యుల డిమాండ్ మేరకు వారు కోరుకున్న అధికారులతో సమగ్ర విచారణ జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. హనుమకొండలో మహిళా దినోత్సవం నిర్వహణపై శనివారం ఏర్పాటుచేసిన సమీక్ష అనంతరం విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు ఆమె సమాధానం ఇచ్చారు. ప్రీతి కుటుంబానికి ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని, దోషులు ఎవరైనా చట్టప్రకారం శిక్ష ఉంటుందని స్పష్టంచేశారు. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ హోదాను పక్కన పెట్టి మండలి, శాసనసభను అవమాన పరిచేలా మాట్లాడటం మంచిది కాదన్నారు. గవర్నర్ మాట్లాడిన మాటలకు తాము సమాధానం ఇస్తున్నామని, ప్రత్యేకంగా విమర్శలేమీ చేయడం లేదని సత్యవతి తెలిపారు. కాగా, శనివారం సైఫ్‌తో పాటు మరో ముగ్గురు వైద్యులను పోలీసులు విచారించారు. ఆదివారంతో సైఫ్ కస్టడీ ముగియనుంది.

బహిరంగ సమావేశాల్లో బందోబస్తు పక్కాగా ఉండాలి..

- గత డిసెంబర్‌లో ఏపీలో చంద్రబాబు మీటింగ్‌లో 8 మంది చనిపోయారు
- 2015 గోదావరి పుష్కరాలలో 27 మంది యాత్రికులు మృతిచెందారు
- అలాంటి ప్రమాదాలకు తావులేకుండా ప్లానింగ్ ఉండాలని సూచన
- ఎస్పీలు, సీపీలతో వీడియో కాన్ఫరెన్స్‌లో డీజీపీ అంజనీకుమార్ ఆదేశం



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న డీజీపీ

సాక్షి, హైదరాబాద్: పోలీసుల రోజువారీ విధుల్లో శాంతి భద్రతల పరిరక్షణ అత్యంత కీలకమని, ఇందుకు ప్రతి పోలీస్ అధికారి ప్రాధాన్యం ఇవ్వాలని డీజీపీ అంజనీకుమార్ సూచించారు. ప్రత్యేకించి బహిరంగ సమావేశాలు, మతపరమైన వేడుకల సమయంలో బందోబస్తు అత్యంత పకడ్బందీగా ఉండాలని ఆదేశించారు. ఏపీ మాజీ సీఎం చంద్రబాబునాయుడు 2022 డిసెంబర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ఎనిమిది మంది చనిపోయారని, 2015లో రాజమండ్రిలో నిర్వహించిన గోదావరి పుష్కరాల సమయంలో 27 మంది యాత్రికులు మృతిచెందారని, 2022లో జమ్మూ వైష్ణవీదేవి ఆలయానికి వెళ్లిన 12 మంది యాత్రికులు మృతిచెందారని ఈ సందర్భంగా డీజీపీ గుర్తుచేశారు. శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా బందోబస్తు ఏర్పాట్లు ఉండాలని సూచించారు. శనివారం ఈ మేరకు అన్ని జిల్లాల ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో డీజీపీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శాంతి భద్రతల అడిషనల్ డీజీ సంజయ్‌కుమార్ జైన్, రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహాన్, జోనల్ ఐజీలు చంద్రశేఖర్‌రెడ్డి, షానవాజ్ ఖాసీం ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల వేళ అప్రమత్తంగా ఉందాం

డీజీపీ అంజనీకుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్నందున ప్రతి అంశం కూడా సున్నితంగా ఉంటుందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో శాస్త్రీయ పద్ధతిలో చర్యలు చేపట్టాల్సిన అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అపారమైన అనుభవం కలిగిన సీనియర్ అధికారులు, ఉత్సాహం, దృఢ సంకల్పం కలిగిన యువ అధికారుల మేళవింపుతో పోలీస్ శాఖ అత్యంత పటిష్టంగా ఉందని డీజీపీ అభిప్రాయపడ్డారు. సామాన్యులకు అసౌకర్యం కలగకుండా పోలీస్ విధులు ఉండాలన్నారు. వీడియోకాన్ఫరెన్స్‌లో భాగంగా రాచకొండ సీపీ చౌహాన్, ఖమ్మం సీపీ విష్ణువారియర్‌లు బందోబస్తు విధులు, ఇతర అంశాలపై పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు.

రవాణా సంస్థల కబడ్డీ పోటీల విజేత హరియాణా

సాక్షి, హైదరాబాద్: అఖిల భారత రవాణా సంస్థల కబడ్డీ పోటీల్లో హరియాణా రోడ్‌వేస్ స్టేట్ ట్రాన్స్‌పోర్టు జట్టు విజేతగా నిలిచింది. హకీంపేట ట్రాన్స్‌పోర్టు అకాడమీలో అసోసియేషన్ ఆఫ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అండర్‌టేకింగ్స్ (ఏఎస్ఆర్టీయూ) ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు కబడ్డీ పోటీలు జరిగాయి. దేశవ్యాప్తంగా ప్రజా రవాణా సంస్థలకు చెందిన 9 జట్లు పాల్గొన్నాయి. ఫైనల్ పోరులో హరియాణా రోడ్‌వేస్ స్టేట్ ట్రాన్స్‌పోర్టు, బెంగళూరు మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ జట్లు తలపడ్డాయి. రన్నరప్‌గా బెంగళూరు, మూడో స్థానంలో మహారాష్ట్ర జట్లు నిలిచాయి. ముగింపు వేడుకల్లో టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు పురస్కారాలు ప్రదానం చేశారు. పోటీలను ఘనంగా నిర్వహించినందుకు చీఫ్ పర్సనల్ మేనేజర్ కృష్ణకాంత్‌ను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఏఎస్ఆర్టీయూ డైరెక్టర్ కిషోర్, ఈడీ సూర్యకిరణ్ పాల్గొన్నారు.

క్లుప్తంగా...

'అయోధ్య' మసీదు నిర్మాణానికి తుది అనుమతులు

అయోధ్య: బాబ్రీ మసీదు– రామ జన్మభూమి వివాదంలో సుప్రీంకోర్టు తీర్పుమేరకు అయోధ్య జిల్లాలో రామమందిరానికి 22 కిలోమీటర్ల దూరంలో ధన్నీపూర్ గ్రామంలో మసీదు నిర్మాణానికి సంబంధించిన తుది అనుమతులను అయోధ్య డివిజనల్ కమిషనర్ మంజూరుచేశారు. అయోధ్య డెవలప్‌మెంట్ అథారిటీ అధీనంలోని ఐదెకరాల ఆ స్థలాన్ని ఇండో–ఇస్లామిక్ కల్చరల్ ఫౌండేషన్ (ఐఐసీఎఫ్)కు బదిలీచేసే అంశం రెండేళ్లుగా పెండింగ్‌లో ఉండటంతో మసీదు నిర్మాణం ఆలస్యమైంది. కొద్దిరోజుల్లో భూ బదిలీ పత్రాలను ఐఐసీఎఫ్‌కు అందిస్తామని అయోధ్య డివిజినల్ కమిషనర్ గౌరవ్ దయాళ్ శనివారం చెప్పారు. ఏప్రిల్ 21న నిర్మాణపనుల ప్రారంభ తేదీని ఖరారుచేస్తామని ఐఐసీఎఫ్ కార్యదర్శి అథర్ హుస్సేన్ చెప్పారు.

త్రిపురలో 8న కొత్త ప్రభుత్వం... ప్రమాణ స్వీకారానికి మోదీ

అగర్తలా: త్రిపుర రాజధాని అగర్తలాలో ఈ నెల 8న జరగనున్న బీజేపీ–ఐపీఎఫ్‌టీ ప్రభుత్వ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాని మోదీ హాజరుకానున్నారు. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో 60 సీట్లకు గాను బీజేపీ 32, మిత్రపక్షం ఒకటి గెలుచుకున్న విషయం తెలిసిందే. మరోసారి సీఎంగా ప్రమాణం చేయనున్న మాణిక్ సాహా శుక్రవారం గవర్నర్‌కు లాంఛనంగా రాజీనామా సమర్పించారు.

రష్యా స్పుత్నిక్-5 టీకా సృష్టించిన సైంటిస్టు హత్య

మాస్కో: రష్యా కోవిడ్ టీకా స్పుత్నిక్–5 సృష్టికర్తల్లో ఒకరైన అగ్రశ్రేణి శాస్త్రవేత్త ఆంద్రీ బొటికోవ్ (47) హత్యకు గురయ్యారు. మాస్కోలోని అపార్టుమెంట్‌లోనే గురువారం గుర్తు తెలియని వ్యక్తులు బెల్టుతో గొంతు నులిమి చంపారు. గమలెయా నేషనల్ రీసెర్చ్ సెంటర్ ఫర్ ఎకాలజీ అండ్ మేథమేటిక్స్‌లో సీనియర్ పరిశోధకుడిగా ఉన్నారు. ఇక్కడే మరో 18 మంది శాస్త్రవేత్తలతో కలిసి 2020లో స్పుత్నిక్ వీ టీకాను రూపొందించారు. హత్యకు పాల్పడిన 29 ఏళ్ల వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు రష్యా ఫెడరల్ దర్యాప్తు కమిటీ శనివారం వెల్లడించింది. ఆంద్రీ బొటికోవ్‌తో చిన్న విషయమై తలెత్తిన తగాదాతోనే ఈ నేరానికి పాల్పడినట్లు అతడు అంగీకరించాడని కూడా తెలిపింది. నిందితుడికి నేర చరిత్ర ఉందని పేర్కొంది. కోవిడ్ వ్యాక్సిన్ కోసం ఎన్నదగిన పరిశోధనలు జరిపిన వైరాలజిస్టు ఆంద్రీ బొటికోవ్‌ను 2021లో అధ్యక్షుడు పుతిన్ 'ఆర్డర్ ఆఫ్ మెరిట్ ఫర్ ది ఫాదర్‌లాండ్' పురస్కారంతో సత్కరించారు.

మామా.. చందమామా మరింత దూరమా?

చంద్రునితో భూమికి అవినాభావ సంబంధం. భూమికి ఉపగ్రహమైతే మనకేమో ఏకంగా చంద'మామ'. భూమిపైనా, మనిషితో పాటు జంతుజాలం మీదా చంద్రుని ప్రభావమూ అంతా ఇంతా కాదు. సముద్రంలో ఆటుపోట్లు మొదలుకుని అనేకానేక విషయాల్లో ఆ ప్రభావం నిత్యం కనిపిస్తూనే ఉంటుంది. భూమిపై ప్రాణం ఆవిర్భావానికి చంద్రుడే కారణమన్న సిద్ధాంతమూ ఉంది. మన రోజువారీ జీవితాలను ఎంతగానో ప్రభావితం చేసే పలు కీలక వాతావరణ వ్యవస్థల్లో కూడా భూమి చుట్టూ చంద్రుని కక్ష్య తాలూకు నిర్మితి కీలక పాత్ర పోషిస్తుందని చెబుతారు. అలాంటి చంద్రుడు భూమిపై రోజు తాలూకు నిడివి రోజురోజుకూ పెరిగేందుకు కూడా ప్రధాన కారణమట...!

భూమికి క్రమంగా దూరంగా చంద్రుడు • ఏటా 3.8 సెం.మీ. జరుగుతున్నాడు
అందుకే రోజు నిడివి పెరుగుతోందట • ఒకప్పుడు రోజు నిడివి 13 గంటలే!

చాలాకాలం క్రితం. అంటే కొన్ని కోట్ల సంవత్సరాల క్రితం. భూమ్మీద రోజు నిడివి ఎంతుండేదో తెలుసా? ఇప్పుడున్న దాంట్లో దాదాపు సగమే! సరిగ్గా చెప్పాలంటే 13 గంటల కంటే కాస్త తక్కువ!! అప్పట్నుంచీ అది క్రమంగా పెరుగుతూ ఇప్పటికి 24 గంటలకు చేరింది. ఈ పెరుగుదల ఇంకా కొనసాగుతూనే ఉందట! చంద్రుడు క్రమంగా భూమికి దూరంగా జరుగుతుండటమే ఇందుకు కారణమని సైంటిస్టులు తేల్చారు!!


భూమికి చంద్రుడు దూరంగా జరుగుతున్న తీరును శాస్త్ర పరిభాషలో ల్యూనార్ రిసెషన్‌గా పిలుస్తారు. ఇది ఎంతన్నది అపోలో మిషన్లలో భాగస్వాములైన ఆస్ట్రోనాట్లు ఇటీవల దీన్ని కచ్చితంగా లెక్కించారు. చంద్రుడు భూమికి ఏటా 3.8 సెంటీమీటర్ల మేరకు దూరంగా జరుగుతున్నట్టు తేల్చారు. అందువల్లే భూమిపై రోజు నిడివి అత్యంత స్వల్ప పరిమాణంలో పెరుగుతూ వస్తోందట. మహాసముద్రాలతో, అలలతో చంద్రుని సంబంధమే ఇందుకు ప్రధాన కారణమని యూనివర్సిటీ ఆఫ్ లండన్ రాయల్ హోలోవేలో జియోఫిజిక్స్ ప్రొఫెసర్ డేవిడ్ వాల్థాం చెబుతున్నారు. ఆయన భూమి, చంద్రుని మధ్య సంబంధంపై చిరకాలంగా పరిశోధనలు చేస్తున్నారు. ''ఇటు భూమి, అటు చంద్రుడు ఎవరి కక్ష్యలో వారు తిరిగే క్రమంలో చంద్రుని ఆకర్షణ వల్ల మహాసముద్రాల్లో ఆటుపోట్లు (అలల్లో హెచ్చు, తగ్గులు) సంభవిస్తూ ఉంటాయి. సదు అలల ఒత్తిడి భూ భ్రమణ వేగాన్ని అత్యంత స్వల్ప పరిమాణంలో తగ్గిస్తుంటుంది. అలా తగ్గిన శక్తిని చంద్రుడు తన కోణీయ గతి కారణంగా గ్రహిస్తుంటాడు. తద్వారా చంద్రుడు నిరంతరం హెచ్చు కక్ష్యలోకి మారుతూ ఉంటాడు. మరో మాటల్లో చెప్పాలంటే భూమి నుంచి దూరంగా జరుగుతూ ఉంటాడన్నమాట'' అని ఆయన వివరించారు.

అప్పట్లో రోజుకు రెండు సూర్యోదయాలు

''అప్పట్లో, అంటే ఓ 350 కోట్ల ఏళ్ల క్రితం ఇప్పటి రోజు నిడివిలో ఏకంగా రెండేసి సూర్యోదయాలు, సూర్యాస్తమయాలు జరిగేవి! ఎందుకంటే రోజుకు 12 గంటలకు అటూ ఇటుగా మాత్రమే ఉండేవి. ఈ నిడివి క్రమంగా పెరుగుతూ వచ్చింది, వస్తోంది'' అని జర్మనీలోని ఫ్రెడరిక్ షిల్లర్ యూనివర్సిటీ జెనాలో జియోఫిజిసిస్టుగా చేస్తున్న టామ్ ఈలెన్‌ఫెల్డ్ వివరించారు. మరో విశేషం ఏమిటంటే, భూమికి చంద్రుడు దూరం జరుగుతున్న వేగం కూడా ఎప్పుడూ స్థిరంగా లేదు. అది నిత్యం మారుతూ వస్తోందట. ఉదాహరణకు 60 కోట్ల ఏళ్ల కింద చూసుకుంటే ఆ వేగం ఇప్పటికి రెట్టింపుండేదట. అంటే అప్పుడు చంద్రుడు భూమికి ఏటా సగటున 7 సెంటీమీటర్లు దూరం జరిగేవాడట! అలాగే ఈ వేగంలో భవిష్యత్తులో కూడా మార్పులు చోటుచేసుకుంటాయని ఈలెన్‌ఫెల్డ్ చెబుతున్నారు. ''మహాసముద్రాల, ముఖ్యంగా అట్లాంటిక్ మహాసముద్రపు పరిమాణమే ఇందుకు కారణం కావచ్చు. అది గనక ఇప్పుడున్న దానికంటే కాస్త సన్నగా గానీ, వెడల్పుగా గానీ ఉంటే మూన్ రిసెషన్ వేగంలో పెద్దగా మార్పులుండేవి కావని నా అభిప్రాయం'' అని చెప్పారాయన.

కొసమెరుపు: ఏదెలా ఉన్నా, చంద్రుడు మాత్రం భూమికి ఎప్పటికీ శాశ్వతంగా దూరమైపోడంటూ సైంటిస్టులు భరోసా ఇస్తున్నారు! ''అలా జరిగేందుకు కనీసం మరో 500 నుంచి 1,000 కోట్ల ఏళ్లు పట్టొచ్చు. కానీ అంతకు చాలాముందే సౌర కుటుంబమంతటికీ మహారాజ పోషకుడైన సూర్యుడే లేకుండా పోతాడు! సూర్యునితో పాటే భూమి, మొత్తం సౌరకుటుంబమే ఆనవాలు లేకుండా పోతాయి'' అంటూ వారు చమత్కరించారు!!

\- సాక్షి, నేషనల్ డెస్క్



శతాబ్దానికి 1.09 మిల్లీ సెకను పెరుగుతున్న రోజు...

చంద్రుడు క్రమంగా దూరం జరుగుతున్న కారణంగా భూమిపై రోజు నిడివి క్రీస్తుశకం 1,600 నుంచి ప్రతి శతాబ్దానికి సగటున 1.09 మిల్లీసెకన్ల మేరకు పెరుగుతూ వస్తోందని తాజా విశ్లేషణలు తేల్చాయి. ఇది 1.78 మిల్లీసెకన్లని మరికొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. చూట్టానికి మిల్లీసెకన్లే అయినా, 450 కోట్ల భూ పరిణామ క్రమంలో రోజు తాలూకు నిడివిని ఇది ఊహాతీతంగా పెంచిందని సైంటిస్టులు అంటున్నారు. చంద్రుడు ఒకప్పుడు భూమికి ఇప్పటికంటే చాలా చాలా దగ్గరగా ఉండేవాడని ఇప్పటికే నిరూపితం కావడమే ఇందుకు రుజువని చెబుతున్నారు. ఉదాహరణకు చంద్రుడు ప్రస్తుతం భూమికి 2,38,855 మైళ్ల దూరంలో ఉన్నాడు. కానీ 320 కోట్ల ఏళ్ల కింద ఈ దూరం కేవలం 1,70,000 మైళ్లే ఉండేదని పలు అధ్యయనాల్లో తేలింది!

ఢీకొంటున్న కృష్ణబిలాల జంటలు

కృష్ణబిలం. అనంత శక్తికి ఆలవాలం. దాని ఆకర్షణ పరిధిలోకి వెళ్లిన ఏ వస్తువూ తప్పించుకోవడమంటూ ఉండదు. దానిలో కలిసి శాశ్వతంగా కనుమరుగైపోవాల్సిందే. అలాంటి రెండు అతి భారీ కృష్ణబిలాల జంటలు త్వరలో పరస్పరం ఢీకొననున్నాయట! వీటిలో ఒకటి భూమికి 76 కోట్ల కాంతి సంవత్సరాల దూరంలోని ఏ–బెల్133 అనే మరుగుజ్జు తారామండల సమూహంలో, మరొకటి 32 కోట్ల కాంతి సంవత్సరాల దూరంలోని ఏ–బెల్1758ఎస్ అనే మరో మరుగుజ్జు గెలాక్సీలో ఉన్నాయి. నాసా తాలూకు చంద్ర ఎక్స్‌రే అబ్జర్వేటరీ ఈ కృష్ణబిలాలను గుర్తించింది. అంతరిక్షంలో ఇలా భారీ కృష్ణబిలాలు ఢీకొట్టడానికి సంబంధించి మనకు నిదర్శనం లభించడం ఇదే తొలిసారి కానుంది. దీనిద్వారా తొలినాటి విశ్వంలో కృష్ణబిలాల వృద్ధి, మరుగుజ్జు గెలాక్సీల ఎదుగుదల తదితరాలకు సంబంధించి కీలక విషయాలు వెలుగులోకి వస్తాయని నాసా భావిస్తోంది. ఆ రెండు మరుగుజ్జు గెలాక్సీల పరిమాణం 3 కోట్ల సూర్యుల సమష్టి ద్రవ్యరాశికి సమానం. అంటే మన పాలపుంత కంటే 20 రెట్లు తక్కువ! ఇలాంటి మరుగుజ్జు గెలాక్సీలు పరస్పరం కలిసిపోయి మనమిప్పుడు చూస్తున్న భారీ గెలాక్సీలుగా రూపొంది ఉంటాయని సైంటిస్టులు భావిస్తున్నారు.



శరవేగంగా విస్తరిస్తున్న తొలినాటి కృష్ణబిలం

తొలినాటి విశ్వానికి చెందినదిగా భావిస్తున్న ఓ భారీ కృష్ణబిలాన్ని అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ సైంటిస్టులు తాజాగా కనిపెట్టారు. ఇది ఊహాతీత వేగంతో విస్తరిస్తోందట. బహుశా అప్పట్లో అత్యంత భారీ కృష్ణబిలం ఇదే కావచ్చని వారు అభిప్రాయపడుతున్నారు. దీన్ని లోతుగా పరిశోధిస్తే విశ్వావిర్భావపు తొలి నాళ్లలో భారీ నక్షత్ర మండలాలతో పాటు అతి భారీ కృష్ణ బిలాల ఆవిర్భావంపై మరిన్ని కీలక వివరాలు తెలిసే వీలుందని చెబుతున్నారు. ఈ కృష్ణ బిలం సీఓఎస్–87259గా పిలుస్తున్న ఓ గెలాక్సీ తాలూకు కేంద్ర స్థానంలో నెలకొని ఉంది. చిలీలోని అటకామా లార్జ్ మిల్లీమీటర్ అరే (ఏఎల్ఎంఏ) రేడియో అబ్జర్వేటరీ ద్వారా ఈ కృష్ణ బిలం జాడ కనిపెట్టారు. ఇది మన పాలపుంత కంటే ఏకంగా వెయ్యి రెట్లు ఎక్కువ వేగంతో నక్షత్రాలకు జన్మనిస్తోందట! సూర్యుని వంటి వంద కోట్ల నక్షత్ర ద్రవ్యరాశులకు ఇది ఆలవాలమట. దీని తాలూకు ప్రకాశం వల్ల సీఓఎస్–87259 గెలాక్సీ అంతరిక్షంలో అత్యంత ప్రకాశవంతంగా వెలిగిపోతూ కనువిందు చేస్తోందట! ఈ అధ్యయన ఫలితాలను రాయల్ ఆస్ట్రనామికల్ సొసైటీ తాలూకు జర్నల్ మంత్లీ నోటీసెస్‌లో ప్రచురించారు.

రక్షణ బడ్జెట్ పెంపు దిశగా చైనా

బీజింగ్: అమెరికాకు దీటుగా సైనిక సామర్థ్యాన్ని పెంచుకునే దిశగా చైనా మరో అడుగు ముందుకేసింది. 'దేశ రక్షణ బడ్జెట్‌ను పెంచుతున్నాం. ఆ మొత్తం ఎంత అనేది ఆదివారం జరగబోయే చైనా పార్లమెంట్ సమావేశాల్లో వెల్లడిస్తాం' అని ఆ దేశ పార్లమెంట్ అధికార ప్రతినిధి వాంగ్ చావో శనివారం చెప్పారు. అంతకుముందు ఏడాదితో పోలిస్తే 7.1 శాతం అధికంగా గత ఏడాది చైనా రక్షణ బడ్జెట్ కోసం 230 బిలియన్ డాలర్లను కేటాయించింది. 777.1 బిలియన్ డాలర్ల రక్షణ బడ్జెట్‌తో ప్రపంచంలో అమెరికా అగ్రస్థానంలో కొనసాగుతున్న విషయం తెల్సిందే. మరోవైపు భారత రక్షణ బడ్జెట్ కంటే చైనా రక్షణ బడ్జెట్ మూడు రెట్లు మించి ఉండటం గమనార్హం. 'చైనా అంతర్జాతీయంగా చవిచూస్తున్న సంక్లిష్ట భద్రతా సవాళ్లను ఎదుర్కొనేందుకు బడ్జెట్ పెంచడం అనివార్యం' అని వాంగ్ చావో వ్యాఖ్యానించారు. మరోవైపు శనివారం చైనా పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. వారంపాటు జరగబోయే ఈ సమావేశాల్లో జిన్‌పింగ్ నాయకత్వంలో కొనసాగే నూతన మంత్రివర్గాన్ని, ప్రధానమంత్రి లీ కెక్వియాంగ్ స్థానంలో నూతన ప్రధానిని ప్రకటిస్తారు. నాయకత్వ మార్పులో భాగంగా ప్రతి పదేళ్లకోసారి జరిగే ఈ 'రబ్బర్‌స్టాంప్' తంతులో కొలువుతీరే కొత్త వారంతా దాదాపు జిన్‌పింగ్ ఆజ్ఞలను శిరసావహించేవారే. రెండు సెషన్లుగా జరిగే పార్లమెంట్ భేటీలో దశలవారీగా మొత్తంగా 5,000 మంది పాల్గొంటారు. ప్రధానిగా లీ కెక్వియాంగ్ స్థానంలో లీ క్వియాంగ్‌ను ఎంపికచేసినట్లు వార్తలొచ్చాయి.

పులుల మరణాలపై నివేదిక ఇవ్వండి

కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశం

న్యూఢిల్లీ: దేశంలో అభయారణ్యాల్లో పులుల మరణాలపై మూడు వారాల్లోగా నివేదిక ఇవ్వాలని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. పెద్ద సంఖ్యలో పులులు చనిపోతున్నాయంటూ వచ్చిన వార్తా కథనాలపై జస్టిస్ కేఎం జోసెఫ్, జస్టిస్ బీవీ నాగరత్నల ధర్మాసనం ఈ మేరకు స్పందించింది. దేశవ్యాప్తంగా పులుల సంఖ్య తగ్గిపోతున్నందున వాటిని రక్షించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై ధర్మాసనం ప్రస్తుతం విచారణ జరుపుతోంది. నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ(ఎన్‌టీసీఏ) గణాంకాల ప్రకారం..దేశంలో 2012 నుంచి ఇప్పటి వరకు 1,059 పులులు మరణించాయి. వీటిలో ఏకంగా 270 పులులు టైగర్ స్టేట్‌గా పేరున్న మధ్యప్రదేశ్‌లోనివే కావడం గమనార్హం.

టాప్ గేర్‌లో మౌలికాభివృద్ధి

- అప్పుడే 2047కల్లా సంపన్న భారత్
- బడ్జెట్ అనంతర వెబినార్‌లో మోదీ

న్యూఢిల్లీ: ఆర్థికవ్యవస్థకు చోదక శక్తి అయిన మౌలిక వసతుల అభివృద్ధిని శరవేగంగా కొనసాగించాలని ప్రధాని మోదీ అభిలషించారు. కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టాక కొనసాగిస్తున్న వెబినార్ పరంపరలో శనివారం మోదీ 'ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్: ఇంప్రూవింగ్ లాజిస్టిక్ ఎఫీషియెన్సీ విత్ పీఎం గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్' అనే అంశంపై వర్చువల్‌గా మాట్లాడారు. 'దేశ ఆర్థికరంగ ప్రగతికి పటిష్ట మౌలిక వసతులే చోదక శక్తి. మౌలికాభివృద్ధి టాప్‌గేర్‌లో కొనసాగితేనే 2047 సంవత్సరంకల్లా భారత్ సంపన్న దేశంగా అవతరించగలదు' అని ఈ రంగం కోసం కేంద్రప్రభుత్వం తీసుకుంటున్న పలు చర్యలను ఆయన ప్రస్తావించారు. '2013–14 బడ్జెట్ కేటాయింపులతో పోలిస్తే ఈసారి ఈ రంగం అభివృద్ధికి ఐదు రెట్లు ఎక్కువగా నిధులు కేటాయించాం. భవిష్యత్తులో రూ.110 లక్షల కోట్ల నిధులు కేటాయిస్తాం. ఈ రంగంలోని ప్రతీ భాగస్వామ్య పక్షం కొత్త బాధ్యతలు, కొత్త సానుకూలతలు, దృఢ నిర్ణయాలు తీసుకోవాల్సిన తరుణమిది. రోడ్లు, రైల్వేలు, నౌకాశ్రయాలు, విమానాశ్రయాల్లో అధునాతన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. దీంతో వ్యాపార అవకాశాలు ఊపందుకుంటాయి. రవాణా ఖర్చు దిగొస్తుంది. ఈ దేశమైనా వృద్ధిలోకి రావాలంటే మౌలికవసతుల కల్పన చాలా కీలకం. ఈ రంగంపై అవగాహన ఉన్నవారికి ఇది బాగా తెలుసు' అంటూ పలు భారతీయ నగరాల విజయాలను ఆయన ప్రస్తావించారు.

ప్రగతి పథంలో భారత్

బిల్‌గేట్స్ ప్రశంసల వర్షం

ఆరోగ్యం, అభివృద్ధి, వాతావరణం తదితర రంగాల్లో భారత్ సాధించిన ప్రగతిని కుబేరుడు, భూరి దాత బిల్ గేట్స్ పొగిడారు. భారత ప్రభుత్వం నూతన ఆవిష్కరణల కోసం పెద్ద ఎత్తున పెట్టుబడులను కేటాయిస్తే భవిష్యత్తులో భారత్ మరింతగా సర్వతోముఖాభివృద్ధిని సాధించగలదని ఆయన అభిలషించారు. 'సురక్షిత, ప్రభావవంతమైన, అందుబాటు ధరలో వందలకోట్ల వ్యాక్సిన్ డోస్‌లు తయారుచేసే సత్తాను భారత్ సాధించడం గొప్పవిషయం. కోవిడ్ విపత్తు కాలంలో కోవిడ్ టీకాలను అందించి ప్రపంచవ్యాప్తంగా లక్షల జీవితాలను భారత్ కాపాడగలిగింది. పలు రకాల వ్యాధుల బారిన పడకుండా ఇతర వ్యాక్సిన్లనూ సరఫరాచేసింది. 'శుక్రవారమే ప్రధాని మోదీని కలిశాను. సుస్థిర జగతి కోసం ఆయన చేస్తున్న కృషి కనిపిస్తోంది. సృజనాత్మకతో నిండిన భారత్‌లో పర్యటించడం ఎంతో ప్రేరణ కల్గిస్తోంది' అని బిల్‌గేట్స్ ట్వీట్‌చేశారు. 'కోవిడ్ సంక్షోభ కాలంలో 30 కోట్ల మందికి భారత్ అత్యవసర డిజిటల్ చెల్లింపులు చేసింది. సమ్మిళిత ఆర్థికవ్యవస్థకు పెద్దపీట వేసింది. 16 కేంద్ర ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసుకుంటూ గతి శక్తి కార్యక్రమం ద్వారా రైల్వే, జాతీయరహదారులు వంటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను సమీక్షిస్తూ ఇంజనీర్లు, శాస్త్రవేత్తలతో క్రియాశీలకంగా పనిచేయించడం డిజిటల్ టెక్నాలజీ వల్లే సాధ్యమైంది. కో–విన్, ఆధార్ సహా పలు కీలక ఆవిష్కరణలతో సాధించిన పురోగతిని ప్రపంచానికి చాటే అద్భుత అవకాశం భారత్‌కు జీ20 సారథ్య రూపంలో వచ్చింది. తృణధాన్యాలపై అవగాహన కోసం తీసుకుంటున్న చొరవ, చిరుధాన్యాల ఆహారం అమోఘం'' అని గేట్స్ అన్నారు.


మోదీతో బిల్‌గేట్స్

రెట్టింపు స్థాయిలో రహదారుల నిర్మాణం

'2014తో చూస్తే ఇప్పుడు సగటున ఏడాదికి నిర్మిస్తున్న జాతీయ రహదారుల పొడవు రెట్టింపైంది. 600 రూట్ల కిలోమీటర్లలో ఉన్న రైల్వే విద్యుదీకరణ ఇప్పుడు 4,000 రూట్ల కిలోమీటర్లకు అందుబాటులోకి వచ్చింది. 74 ఎయిర్‌పోర్టులుంటే ఇప్పుడు 150కి పెరిగాయి. నైపుణ్యాభివృద్ధి, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, ఆర్థిక నైపుణ్యాలు, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మరింతగా పెరగాలి'' అని మోదీ సూచించారు.

కేంద్ర ఉద్యోగుల్లో కొందరికి పాత పెన్షన్

న్యూఢిల్లీ: జాతీయ పెన్షన్ విధానం(ఎన్‌పీఎస్) అమల్లోకి వచ్చిన 2003 డిసెంబర్ 22వ తేదీకి ముందే ఉద్యోగంలో చేరిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు 'పాత పెన్షన్' స్వీకరించే అవకాశం పొందారు. అంటే ఆ తేదీ కంటే ముందే రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్/అడ్వర్‌టైజ్ చేసిన పోస్టుల్లో చేరిన ఉద్యోగులు మాత్రమే పాత పెన్షన్ పథకంలో చేరడానికి అర్హులు. ఈ పథకంలో చేరేందుకు వన్–టైమ్ ఆప్షన్ ఎంచుకోవాలని సూచిస్తూ కేంద్ర సిబ్బంది శాఖ తాజాగా ఉత్తర్వులు జారీచేసింది. 'ఎన్‌పీఎస్ నోటిఫికేషన్‌కు ముందే ప్రకటించిన పోస్టులు/ఖాళీలకు అనుగుణంగా ఎంపికైనందున పాత పెన్షన్ స్కీమ్‌ను తమకు వర్తింపజేయాలని 2003 డిసెంబర్ 22కు ముందు కేంద్ర ఉద్యోగాల్లో చేరిన వారి వినతులు మాకు అందాయి. పలు రాష్ట్రాల హైకోర్టులు, కేంద్ర పరిపాలనా ట్రిబ్యూనళ్లు వెలువర్చిన తీర్పులు, ఆ ఉద్యోగుల అభ్యర్థనమేరకు ఈ నిర్ణయం తీసుకున్నాం' అని ఉత్వర్వులో కేంద్రం పేర్కొంది.

సిసోడియా కస్టడీ 2 రోజులు పొడిగింపు

న్యూఢిల్లీ: మద్యం విధానం కేసులో అరెస్టయిన ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా సీబీఐ కస్టడీని కోర్టు మరో రెండు రోజులు పొడిగించింది. సిసోడియాను సోమవారం తమ ఎదుట హాజరుపరచాలని సీబీఐ ప్రత్యేక కోర్టు జడ్జి నాగ్‌పాల్ శనివారం ఆదేశించారు. సిసోడియాకు కోర్టు విధించిన మూడు రోజుల కస్టడీ శనివారంతో ముగిసింది. దీంతో సీబీఐ శనివారం ఆయన్ను రౌస్ అవెన్యూ కోర్టు ఎదుట హాజరు పరిచింది. సిసోడియాను మరో మూడు రోజుల కస్టడీకి అప్పగించాలని న్యాయమూర్తిని కోరింది. ఇందుకు సిసోడియా తరఫు న్యాయవాది అభ్యంతరం తెలిపారు. సిసోడియా బెయిల్ పిటిషన్‌పై ఈ నెల 10వ తేదీన విచారణ చేపడతామని, ఆలోగా ఈ అంశంపై సమాధానం ఇవ్వాలని జడ్జి సీబీఐని ఆదేశించారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కోర్టు ఆవరణ వెలుపల ఆప్ కార్యకర్తలు సిసోడియా అరెస్టును నిరసిస్తూ నినాదాలు చేశారు.

కర్ణాటకలో ఒక్క ఛాన్సివ్వండి: కేజ్రీవాల్

దావణగెరె: అవినీతి రహిత పాలన అందించే ఆమ్ ఆద్మీ పార్టీకి ఒక్క అవకాశమివ్వాలని ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ కర్ణాటక ప్రజలను కోరారు. తాము అధికారంలోకి వస్తే ఉచిత విద్య, విద్యుత్తు, ప్రభుత్వ పాఠశాలలు, మంచి ఆరోగ్య వసతులు ప్రజలకు కల్పిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రాన్ని మార్చేందుకు అవకాశమివ్వాలని కోరారు. శనివారం దావణగెరెలో జరిగిన బహిరంగసభలో ఆయన ప్రసంగించారు. అవినీతిపై కఠినంగా వ్యవహరిస్తామని, పంజాబ్‌లోని తమ ప్రభుత్వం ఒక ఎమ్మెల్యేను, ఒక మంత్రిని అవినీతి ఆరోపణలపై జైలుకు పంపించిందని చెప్పారు. రాష్ట్రంలో 40% కమీషన్ ప్రభుత్వం పనిచేస్తోందంటూ బీజేపీ పాలనపై విరుచుకుపడ్డారు. మళ్లీ అధికారమిస్తే అవినీతి లేకుండా చేస్తామంటున్న హోం మంత్రి అమిత్ షా.. తన నాలుగేళ్లలో ఆ పని ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు. లోకాయుక్త అధికారులు రెండు రోజుల క్రితం బీజేపీ ఎమ్మెల్యే కుమారుడి ఇంట్లో కోట్లాది రూపాయలను స్వాధీనం చేసుకోవడంపై ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఆ ఎమ్మెల్యేను, అతడి కుమారుడిని అరెస్టు చేయలేదు. కానీ, ఢిల్లీలో మా నేత సిసోడియాను అరెస్టు చేశారు'అంటూ బీజేపీ తీరుపై మండిపడ్డారు. కర్ణాటకలో డబుల్ ఇంజిన్ సర్కారుతో అవినీతి కూడా రెట్టింపయ్యిందని ఎద్దేవా చేశారు.

అన్యాయంపై పోరాటానికి 'ఇన్సాఫ్'

నూతన వేదికను ఏర్పాటు చేసిన ఎంపీ కపిల్ సిబల్

న్యూఢిల్లీ: దేశంలో అడుగడుగునా జరుగుతున్న అన్యాయాలపై పోరాడేందుకు 'ఇన్సాఫ్'అనే వేదికను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రముఖ లాయర్, రాజ్యసభ ఎంపీ కపిల్ సిబల్ ప్రకటించారు. తన ప్రయత్నానికి ప్రతిపక్ష పార్టీలకు చెందిన ముఖ్యమంత్రులు, నేతలు సహా ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలని కోరారు. తనకు ఎలాంటి రాజకీయ ఉద్దేశాలు లేవని స్పష్టం చేశారు. దేశంలో పౌరులకు వ్యతిరేకంగా పనిచేస్తున్న ప్రభుత్వం అధికారంలో ఉందని ఆయన ఆరోపించారు. ప్రధాని మోదీని సంస్కరించడమే తప్ప, విమర్శించడం తమ ఉద్దేశం కాదని చెప్పారు. ప్రతి ఒక్కరికీ ఆర్థిక, రాజకీయ, సామాజిక న్యాయం సమకూరాలని రాజ్యాంగం చెబుతున్నా, అన్ని చోట్లా అన్యాయమే జరుగుతోందన్నారు.



మంచు గుప్పెట్లో కాలిఫోర్నియా

కాలిఫోర్నియా రాష్ట్రంలోని క్రెస్ట్‌లైన్ పట్టణంలో మంచుతో నిండిపోయిన ఒక వ్యాపార సముదాయం. టెక్సాస్, లూసియానా, కెంటకీ రాష్ట్రాల్లో మంచు తుపాను బీభత్సం కొనసాగుతోంది. టెన్నిసీలో దాదాపు 2లక్షల మంది రాత్రిళ్లు విద్యుత్‌లేక అంధకారంలో ఉండిపోయారు.

బిహార్ కార్మికులూ మా కార్మికులే

బిహార్ సీఎం నితీశ్‌కు తెలిపిన తమిళనాడు సీఎం స్టాలిన్

సాక్షి, చెన్నై: తమిళనాడులోని వలస కార్మికులంతా సురక్షితంగా ఉన్నారని ఆ రాష్ట్ర సీఎం స్టాలిన్ బిహార్ సీఎం నితీశ్ కుమార్‌కు తెలిపారు. తమిళనాడు అభివృద్ధికి తోడ్పాటునిస్తున్న కార్మికులంతా తమ వాళ్లేనని, వారికి ఎటువంటి హాని జరగనివ్వబోమని హామీ ఇచ్చారు. అదేవిధంగా, రాష్ట్ర అభివృద్ధికి ఆటంకం కలుగనివ్వమన్నారు. వదంతులు వ్యాప్తి చేస్తూ భయాందోళనలు సృష్టించే వారిపై తక్షణమే చర్యలు తీసుకుంటామని చెప్పారు. తమిళనాడులో బిహార్, జార్ఖండ్ వలస కార్మికులపై దాడులు జరుగుతున్నాయంటూ సోషల్ మీడియాలో వస్తున్న కథనాల నేపథ్యంలో స్టాలిన్ శనివారం నితీశ్‌కుమార్‌తో ఫోన్‌లో మాట్లాడారు. అనంతరం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గౌరవనీయ సోదరుడు నితీశ్‌తో ఫోన్‌లో మాట్లాడినట్లు అందులో చెప్పారు. బిహార్ సహా ఉత్తరాది వలస కార్మికుల భద్రతపై ఆయనకు హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. బిహార్‌కు చెందిన ఒక జర్నలిస్ట్ తమిళనాడులో వలసకార్మికులపై దాడులపై ఒక ఫేక్ వీడియోను మొదట ఆన్‌లైన్‌లో సర్క్యులేట్ చేసినట్లు దర్యాప్తులో తేలిందన్నారు. వలస కార్మికులు పేర్లు నమోదు చేసుకునేందుకు వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తెచ్చామన్నారు.


సేలం రైల్వే స్టేషన్‌లో రిజర్వేషన్ బోగీల్లో ఎక్కిన వలస కార్మికులను కిందికి దించుతున్న పోలీసులు

కార్మికులకు నచ్చజెప్పిన పోలీసులు

ఉత్తరాది వలస కార్మికులపై దాడుల పుకార్ల నేపథ్యంలో పెద్ద సంఖ్యలో వలస కార్మికులు భయంతో స్వస్థలాలకు బయలు దేరారు. దీంతో బస్, రైల్వే స్టేషన్లు నిండిపోయాయి. రిజర్వేషన్ రైలు బోగీల్లో కార్మికులు పెద్దఎత్తున ఎక్కడంతో శనివారం వారికి పోలీసులు నచ్చజెప్పి కిందికి దించివేశారు. కాగా, ఈ వ్యవహారంపై బిహార్, జార్ఖండ్ ప్రభుత్వాలు తమిళనాడు అధికారులతో సంప్రదింపులు జరిపాయి. అలాగే ఉన్నతాధికారులతో కూడిన ప్రత్యేక బృందాలు తమిళనాడుకు శనివారం చేరుకుని క్షేత్ర స్థాయిలో పరిస్థితులను పరిశీలించాయి. కాగా, వదంతుల వీడియోలకు సంబంధించి పోలీసులు బీజేపీ అధికార ప్రతినిధులు తదితరులపై కేసులు నమోదు చేశారు.

సాక్షి
హైదరాబాద్
ఆదివారం । 5 । మార్చి । 2023

నేడు 'ఎంఎస్ఐ' ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

లక్డీకాపూల్: మోంట్ ఫోర్ట్ సోషల్ ఇనిస్టిట్యూట్ (ఎంఎస్ఐ) ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ వివేక్ జోసెఫ్ తెలిపారు. ఉప్పల్ చర్చి కాలనీలో జరిగే ఈ కార్యక్రమంలో నగరంలోని పలు బస్తీలకు చెందిన గృహ నిర్మాణరంగ కార్మికులు, జీహెచ్ఎంసీ చెత్త సేకరించే మహిళలు, యువత, బాలలు పాల్గొంటారని పేర్కొన్నారు.

గత నెలలో 2,965 డీడీ కేసులు

సాక్షి, సిటీబ్యూరో: గత ఫిబ్రవరిలో హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 2,965 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. అంతకుముందు నెల డీడీ కేసులతో కలిపి మొత్తం 4,360 కేసుల్లో హైదరాబాద్ పోలీసులు చార్జిషీట్లు దాఖలు చేశారు. ఇందులో 371 కేసుల్లో న్యాయస్థానం 1 నుంచి 6 రోజుల వరకు జైలు శిక్ష వేసింది. ఆయా కేసుల్లో వాహనదారులకు రూ.94,33,300 జరిమానా విధించింది.

13న జరిగే టీఎస్‌సెట్ పరీక్ష వాయిదా

ఉస్మానియా యూనివర్సిటీ: ఈ నెల 13న జరిగే టీఎస్‌సెట్- 2022 పరీక్షను ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా వాయిదా వేసినట్లు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వర్సిటీ అధికారులు పేర్కొన్నారు. తిరిగి ఈ పరీక్షను నిర్వహించే తేదీని త్వరలో వెల్లడిస్తామని చెప్పారు. అలాగే.. ఈ నెల 14, 15వ తేదీలలో జరిగే టీఎస్ సెట్ పరీక్షలు యథావిధిగా జరగనున్నాయని అధికారులు స్పష్టంచేశారు.

న్యూస్‌రీల్

పీజీ డిప్లొమా కోర్సుల బ్రోచర్ ఆవిష్కరణ



ఫిలింనగర్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం కొత్తగా ప్రవేశపెట్టిన పీజీ డిప్లొమా కోర్సుల బ్రోచర్‌ను శనివారం యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ఆచార్య కె. సీతారామారావు ఆవిష్కరించారు. కామర్స్ విభాగం ఆధ్వర్యంలో ఈ విద్యాసంవత్సరం నుంచి ప్రవేశపెట్టిన కోర్సుల్లో పీజీ డిప్లొమా ఇన్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్, పీజీ డిప్లొమా ఇన్ మార్కెటింగ్ మేనేజ్‌మెంట్, హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్, ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్ కోర్సులు ఉన్నాయని డీన్ ఆనంద్ పవార్ పేర్కొన్నారు. ఆయా కోర్సులకు దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ మార్చి 10 అని వెల్లడించారు. కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, ఇ. సుధారాణి, షకీలా ఖానం, వడ్డాణం శ్రీనివాస్, అన్ని విభాగాల అధిపతులు, డీన్స్ పాల్గొన్నారు.

హెరాయిన్ విక్రయిస్తున్న ముగ్గురి అరెస్టు



నాగోలు: హెరాయిన్ విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను ఎల్‌బీనగర్ ఎస్ఓటీ, మీర్‌పేట పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి 10 గ్రాముల హెరాయిన్, 3 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. శనివారం ఎల్‌బీనగర్‌లోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ వివరాలు వెల్లడించారు. నగరంలోని నిజాంపేటకు చెందిన పడువర్తి సిద్దార్థ్ ప్రైవేట్ ఉద్యోగి. ఇతను గంజాయి, డ్రగ్స్‌కు బానిసయ్యాడు. ఇతర ప్రాంతాల నుంచి హెరాయిన్‌ను తీసుకువచ్చి నగరంలో అధిక ధరకు విక్రయిస్తుంటాడు. పటాన్‌చెరుకు చెందిన వన్యాల నిఖిల్ వర్మ, వెలుగుల అశ్వంత్‌లు సిద్ధార్థ్‌కు సన్నిహిత మిత్రులు. వారు కూడా డ్రగ్స్‌కు బానిసలుగా మారారు. వీరంతా కలిసి నగరంలో హెరాయిన్ సరఫరా చేస్తున్నారు. ఇతర ప్రాంతాల నుంచి రూ.8 వేలకు కొనుగోలు చేసి రూ.10వేలకు అమ్ముతున్నారు. మీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో మంద మల్లమ్మ చౌరస్తా వద్ద హెరాయిన్ అమ్ముతుండగా సమాచారం అందుకున్న ఎల్‌బీనగర్ ఎస్ఓటీ పోలీస్‌లు, మీర్‌పేట పోలీసులు వీరిని అరెస్టు చేశారు. సమావేశంలో ఎస్ఓటీ డీసీపీ మురళీధర్ పాల్గొన్నారు.



స్టీల్ బ్రిడ్జి పనులను పరిశీలిస్తున్న మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఉన్నతాధికారులు



స్టీల్ బ్రిడ్జి.. నగరానికే తలమానికం

- పనులను పరిశీలించిన మంత్రి కేటీఆర్
- నత్తనడకన సాగడంపై అసంతృప్తి
- జూన్ 2లోగా పూర్తి చేయాలని ఆదేశం

ముషీరాబాద్: ఇందిరా పార్కు నుంచి వీఎస్‌టీ వరకు 2.6 కిలోమీటర్ల మేర రూ.440 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఎలివేటెడ్ స్టీల్ బ్రిడ్జి నగరానికే తలమానికం కానుందని ఐటీ, మున్సిపల్ శాఖల మంత్రి కేటీఆర్ అన్నారు. శనివారం ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులతో కలిసి స్టీల్ బ్రిడ్జి పనులను ఆయన పరిశీలించారు. పనులు నత్త నడకన సాగడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2వ తేదీలోపు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే రాత్రింబవళ్లు పని చేయాలని కేటీఆర్ సూచించారు. ఇందిరాపార్కు చౌరస్తా నుంచి కొద్ది దూరం నడుచుకుంటూ వచ్చి పనులను పరిశీలించారు. అనంతరం వీఎస్‌టీ వద్ద నిర్మితమవుతున్న ర్యాంప్ పైకి ఎక్కి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అవసరమైతే ట్రాఫిక్‌ను మళ్లించి నిర్మాణ పనులను వేగవంతం చేస్తామన్నారు. ఆర్టీసీ క్రాస్ రోడ్ వద్ద ట్రాఫిక్‌ను తగ్గించి ముషీరాబాద్, ఖైరతాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల ప్రజల సౌకర్యార్థం స్టీల్ బ్రిడ్జిని చేపడుతున్నామని తెలిపారు. నగర పౌరులకు ట్రాఫిక్ రద్దీ సమస్యకు ఉపశమనం లభిస్తుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

రిటైనింగ్ వాల్ పనుల పరిశీలన..

స్టీల్ బ్రిడ్జి నిర్మాణంతో పాటు ఎస్ఎన్‌డీపీలో భాగంగా చేపట్టిన హుస్సేన్‌సాగర్ నాలా రిటైనింగ్ వాల్ పనులను మంత్రి కేటీఆర్ సమీక్షించారు. హుస్సేన్‌సాగర్ వరద నీటి ద్వారా లోతట్టు ప్రాంత ప్రజలకు భవిష్యత్తులో ముంపు ఇబ్బందులు రాకుండా ఉండేందుకు రిటైనింగ్ వాల్ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం చిక్కడపల్లిలోని కూరగాయాల మార్కెట్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు.

చేపల మార్కెట్ కోసం డిజైన్ రూపొందించండి..

దేశంలోనే ఫ్రెష్ ఫిష్ మార్కెట్ ఎక్కడ ఉందంటే రాంనగర్‌లోనే ఉందనే విధంగా చేపల మార్కెట్‌ను మంచి డిజైన్ చేసి వారం రోజుల్లో తీసుకురావాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తనయుడు ముఠా జైసింహకు మంత్రి కేటీఆర్ బాధ్యతలను అప్పగించారు. జాగా నేను ఇప్పిస్తా.. డబ్బులు ఇప్పిస్తా వారం రోజుల్లో డిజైన్ చేసి తీసుకురా అని జైసింహతో చెప్పారు. ఈఎన్‌సిలు శ్రీధర్, జియావుద్దీన్, సీఈ దేవానంద్, ఎస్ఈ అనిల్‌రాజ్, ఈఈ శ్రీనివాస్,గోపాల్, జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

వాళ్లకు 'పండగే'

- టెంపరరీ లైటింగ్ పేరిట నిధుల దుబారా
- ఏటా రూ.కోట్లు ఖర్చు చేస్తున్న జీహెచ్ఎంసీ
- పర్వదినాల పేరుతో బల్దియా ఖజానాకు చిల్లు



సాక్షి, సిటీబ్యూరో: 'దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకో'వాలనే నానుడిని చక్కగా వాడుకుంటున్నారు కొందరు బల్దియా సిబ్బంది. టెంపరరీ లైటింగ్ పేరుతో జీహెచ్ఎంసీ ఖజానాకు చిల్లు పెడుతున్నారు. సిబ్బంది జీతాలే సకాలంలో ఇవ్వలేక ఆపసోపాలు పడుతుండగా.. పండగల వేళ టెంపరరీ లైటింగ్ ఏర్పాట్ల పేరిట ఏటా రూ.కోట్లు ఖర్చు చేస్తున్నారు. నగరంలో ఏదైనా పండగ వచ్చిందంటే చాలు జీహెచ్ఎంసీ విద్యుత్ విభాగం అధికారులకు, కాంట్రాక్టర్లకు పండగే. నిజంగా టెంపరరీ లైటింగ్ అవసరమైతే జీహెచ్ఎంసీయే అవసరమైన బల్బులు, తాత్కాలిక పోల్స్ వంటివి కొనుగోలు చేసి ప్రతి పండగకూ వినియోగించవచ్చు. తద్వారా ప్రతి పండగకు టెంపరరీ లైటింగ్ ఏర్పాట్ల పేరిట జరిగే ఖర్చు తగ్గుతుంది. ఉదాహరణకు ఒక 120వాట్స్ ఎల్ఈడీ బల్బు దాదాపు రూ.5వేలకు లభిస్తుంది. టోకున ఎక్కువ సంఖ్యలో కొంటే ఇంకా తక్కువ ధరకే లభిస్తాయి. కానీ.. జీహెచ్ఎంసీ మాత్రం ఆ పనిచేయకుండా ఏ పండగొచ్చినా సరే అద్దెపై వాటిని ఏర్పాటు చేస్తోంది. అందుకుగాను ఒక్కో బల్బుకు దాదాపు రూ. 250 చెల్లిస్తున్నారు. ప్రతి పండగకు వేల సంఖ్యలో బల్బులు టెంపరరీగా ఏర్పాటు చేసినట్లు కాగితాల్లో మాత్రం చూపిస్తారు. వాస్తవంగా ఉండవు. జీహెచ్ఎంసీయే కొనుగోలు చేస్తే.. ఏ పండగొచ్చినా సంవత్సరాల పాటు వాడవచ్చు. కానీ అందుకు విరుద్ధంగా కాంట్రాక్టర్ల ద్వారా ఏర్పాటు చేయించినట్లు చూపుతూ జీహెచ్ఎంసీ ఖజానా కొల్లగొడుతున్నారు. తాజాగా ఈ నెల 8వ తేదీన షబ్-ఏ-బారాత్ పండగ పేరిట పలు సర్కిళ్లలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఒక్క పండగే కాదు. బతుకమ్మ పండగైనా, రంజాన్ అయినా వినాయకచవితి అయినా మరో పండగైనా వచ్చిందంటే టెంపరరీ ఏర్పాట్ల పేరిట ఖజానాను కొల్లగొడుతున్నారు.

ఆ సంస్థదే బాధ్యత అయినా..

వాస్తవానికి జీహెచ్ఎంసీలో స్ట్రీట్ లైటింగ్ ఏర్పాట్ల బాధ్యతలన్నింటినీ ఈఈఎస్ఎల్ కంపెనీకి అప్పగించారు. ఎక్కడ వెలుగులు లేకున్నా ఆ సంస్థదే బాధ్యత అయినా ఆ విషయాన్ని పట్టించుకోవడం లేదు. నగరంలోని వీధి దీపాలు 90 శాతం కంటే ఎక్కువ వెలగాలి. ఆ పరిస్థితి లేకున్నా ఈఈఎస్ఎల్‌కు నిధులు చెల్లిస్తున్నారు. ఈఈఎస్ఎల్ నగరమంతా వెలుగులు ఉండేలా చూస్తే అసలు టెంపరరీ ఏర్పాట్లు ఎందుకన్నదే ప్రశ్న. ఒకవేళ ప్రత్యేక సందర్భాల్లో అవసరమైనా దాని ద్వారానే ఏర్పాటు చేయకుండా మళ్లీ ఇతర ప్రైవేటు కాంట్రాక్టర్ల ద్వారా ఎందుకు ఏర్పాటు చేస్తున్నారో జీహెచ్ఎంసీ అధికారులకే తెలియాలి. ప్రస్తుతం షబ్-ఎ-బారాత్ పేరిట వివిధ ప్రాంతాల్లో 120 వాట్స్ ఎల్ఈడీ బల్బులతోపాటు ఆక్టోగానల్ పోల్స్ , పీఎస్‌సీసీ పోల్స్ , మినీ మాస్ట్, సెంట్రల్ లైటింగ్ ట్యూబులర్ పోల్స్ వంటి వాటి పేరిట నిధులు ఖర్చు చేస్తున్నారు. ఇలా ఏడాది పొడవునా వివిధ పండగల పేరిట దుబారా చేయడం అలవాటుగా మారిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

బుద్వేల్‌లో హెచ్ఎండీఏ
మెగా వెంచర్

- సుమారు 200 ఎకరాల్లో లే అవుట్ అభివృద్ధి
- దశలవారీగా 350 ఎకరాలకు విస్తరణ
- విల్లాలు, ప్లాట్‌లకు అనుకూలంగా..
- రాజేంద్రనగర్ నుంచి శంషాబాద్ వైపు భారీ డిమాండ్
- ఔటర్ రింగ్ రోడ్డు, ఎయిర్‌పోర్టు అనుకూలాంశాలు


సాక్షి, సిటీబ్యూరో: మరో భారీ వెంచర్‌కు హెచ్ఎండీఏ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఔటర్ రింగ్‌రోడ్డుకు సమీపంలో, ఎయిర్‌పోర్టు మెట్రో మార్గానికి దగ్గరలో రాజేంద్రనగర్ బుద్వేల్ వద్ద సుమారు 200 ఎకరాల్లో లేఅవుట్ అభివృద్ధికి చర్యలు చేపట్టారు. మధ్యతగతి, ఉన్నత ఆదాయ వర్గాలను లక్ష్యంగా చేసుకొని చేపట్టిన ఈ లేఅవుట్ అభివృద్ధి కోసం హెచ్ఎండీఏ రెండు రోజుల క్రితం టెండర్లను సైతం ఆహ్వానించింది. 200 ఎకరాల్లో రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలతో పాటు విల్లాల కోసం 2 నుంచి 3 ఎకరాల ప్లాట్‌లు, మధ్యతరగతి వర్గాలను దృష్టిలో ఉంచుకొని 500 చదరపు గజాల నుంచి 600 చదరపు గజాల ప్లాట్‌ల చొప్పున ఏర్పాటు చేసేందుకు హెచ్ఎండీఏ అధికారులు కార్యాచరణ సిద్ధం చేశారు. రాజేంద్రనగర్ నుంచి శంషాబాద్ వరకు నగరానికి దక్షిణం వైపు పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్న దృష్ట్యా ఈ లేఅవుట్‌కు భారీ డిమాండ్ ఉండే అవకాశముంటుందని అంచనా వేస్తున్నారు. ఈ లేఅవుట్ ఔటర్ రింగురోడ్డుకు దగ్గర్లో ఉండడం, రాయదుర్గం నుంచి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి నిర్మించనున్న ఎయిర్‌పోర్టు మెట్రో మార్గానికి చేరువలో ఉండడంతో బుద్వేల్ లేఅవుట్ హాట్‌కేక్‌లా అమ్ముడవుతుందని అధికారులు భావిస్తున్నారు.

కోకాపేట్ తరహాలో...

- నగరంలోని వివిధ ప్రాంతాల్లో హెచ్ఎండీఏ ఎక్కడ లే అవుట్‌లను అభివృద్ధి చేసినా కొనుగోలుదారుల నుంచి అనూహ్యమైన స్పందన లభిస్తోంది. హెచ్ఎండీఏ స్థలాల్లో ఎలాంటి వివాదాలు లేకపోవడం, ప్రభుత్వమే అన్ని ఏర్పాట్లు చేసి ఇవ్వడం వల్ల డిమాండ్ ఎక్కువగా ఉంది. ఇటీవల మేడ్చల్, ఘట్కేసర్, బాచుపల్లి తదితర ప్రాంతాల్లో చేపట్టిన హెచ్ఎండీఏ స్థలాల విక్రయాలకు కొనుగోలుదారుల నుంచి అనూహ్యమైన స్పందన లభించింది. బాచుపల్లిలో చదరపు గజం అత్యధికంగా రూ.68 వేల వరకు డిమాండ్ రావడం గమనార్హం. గతంలో ఉప్పల్‌లోనూ బిల్డర్‌లు, రియల్టర్‌లు, వ్యాపారవర్గాలు, మధ్యతరగతి ప్రజలు పెద్ద ఎత్తున పోటీపడ్డారు. నగర శివారు ప్రాంతాల్లో, ఔటర్ రింగ్ రోడ్‌కు అందుబాటులో అభివృద్ధి చేస్తున్న వెంచర్‌ల పట్ల నగరవాసులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు.
- సుమారు 500 ఎకరాల్లో కోకాపేట్‌లో అభివృద్ధి చేస్తోన్న నియో పోలీస్ లేఅవుట్ కు సైతం కొనుగోలుదారుల నుంచి ఆసక్తి కనిపిస్తోంది. నియో పోలీస్ లే అవుట్ అభివృద్ధి పనులు తుదిదశకు చేరుకున్నాయి. కోకోపేట తరువాత బుద్వేల్‌లో చేపట్టనున్న ప్రాజెక్టు అతి పెద్ద లేఅవుట్ అవుతుందని హెచ్ఎండీఏ అధికారి ఒకరు తెలిపారు. ప్రస్తుతం 200 ఎకరాల్లో దీన్ని చేపట్టి విస్తరిస్తారు. అక్కడ ప్రభుత్వభూమి అందుబాటులో ఉండడం వల్ల 350 ఎకరాల వరకు కూడా విస్తరించేందుకు అవకాశం ఉంది. కాగా.. జంట జలాశయాలకు సమీపంలో ఉన్న బుద్వేల్ లే అవుట్‌కు అన్నీ అనుకూలమైన అంశాలే ఉన్నాయి.

అక్కడ పారబోత..
ఇక్కడ ధరల మోత

- మహారాష్ట్రలో కిలో ఉల్లి రూ.2
- మన నగరంలో రూ.25
- దిగుమతులు పెరిగినా తగ్గని ధరలు
- మార్కెట్ అధికారులు విఫలం
- కమీషన్ ఏజెంట్ల సిండికేట్



సాక్షి, సిటీబ్యూరో: అక్కడ ఉల్లి రైతులకు 'మహా' కష్టం వచ్చింది. ఇక్కడ వినియోగదారులకు కన్నీళ్లు తెప్పిస్తోంది. పక్కనే ఉన్న మహారాష్ట్రలో ధరల్లేక ఉల్లి పొలాల్లోనే మురిగిపోతోంది. ధర పలుకుతుందని మార్కెట్‌కు తెచ్చినా కొనేవారు లేక రోడ్ల పాలవుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. అదే మన నగరం విషయానికి వస్తే ధరల మోత మోగుతూనే ఉంది. సాధారణ రోజుల తరహాలోనే ఉల్లిగడ్డ ధర పలుకుతోంది. గ్రేటర్ అవసరాల్లో ఎక్కువ శాతం మహారాష్ట్రలో పండించే ఉల్లే తీరుస్తోంది. ఈ నేపథ్యంలోనే అక్కడ ధరలు పెరగగానే ఇక్కడ అమాంతం పెంచడం పరిపాటి. అలాంటిది అక్కడ ధరలు తగ్గితే.. ఇక్కడ కూడా తగ్గాలి.

- ధరలను నియంత్రించాల్సిన మార్కెటింగ్ శాఖ ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు. దీంతో మార్కెట్‌లో ధరలు తగ్గకపోగా.. ఇదే అదనుగా వ్యాపారులు మాత్రం 'మహా' నిల్వలు పెంచేసుకుంటున్నారు. తద్వారా ధరలు పెరిగితే భారీగా వెనుకేసుకునే ఎత్తుగడ వేశారు.

దిగుమతులు పెరిగినా..

మహారాష్ట్రలో కిలో ఉల్లి రూ. 2 నుంచి 4 పలుకుతుండగా.. నగర మార్కెట్లలో మాత్రం రూ.20 నుంచి 30 వరకు విక్రయిస్తున్నారు. మార్కెటింగ్ శాఖ లెక్కల ప్రకారం రోజు నగర మార్కెట్లకు దాదాపు 80 లారీల ఉల్లి దిగుమతి అవుతోంది. ఈ నెల ప్రారంభం నుంచే ఉల్లి దిగుమతులు క్రమంగా పెరుగుతున్నట్లు మలక్‌పేట్ మార్కెట్ లెక్కలు చెబుతున్నాయి. గత ఏడాది డిసెంబర్ నెలలో ఉల్లి కిలో రూ. 20 నుంచి 30 వరకు విక్రయించారు. దిగుమతులు పెరిగినా ఇప్పటికీ కూడా అవే ధరలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో కొందరు వ్యాపారులు మహారాష్ట్ర వ్యాపారులతో కలిసి సిండికేట్‌గా మారి ఉల్లి ధరలు విపరీతంగా పెంచారు.

గోదాంల్లో నిల్వలు..

ఇక్కడి వ్యాపారులు ముందే మహారాష్ట్ర వ్యాపారుల నుంచి సరుకులు ముందే కొనుగోలు చేసి వాటిని నగరానికి తరలించకుండా వారి గోదాంల్లో నిల్వ చేసుకుంటున్నారు. దీంతో నగరానికి సరఫరా తగ్గింది. పేరుకు మాత్రం నగరానికి సరుకు రాదు. కానీ వ్యాపారులు కొన్న సరుకులు మాత్రం అక్కడి వ్యాపారుల గోదాంల్లో నిల్వ ఉంటాయి. మహారాష్ట్ర వ్యాపారులకు రెండు రకాలుగా వ్యాపారం జరుగుతోంది. ఇక్కడి వ్యాపారులకు సరుకు అమ్మడంతో పాటు వాటిని నిల్వ చేసి ఉంచినందుకు కొంత చార్జీలను వసూలు చేస్తున్నారు. ఇలా కొన్నిరోజుల పాటు నగరానికి సరుకు సరఫరాను నిలిపివేయడంతో ఇక్కడి మార్కెట్లలో ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి.

ఎక్కువ లాభం కోసం

ప్రస్తుతం తెలంగాణ జిల్లాల నుంచి నగర మార్కెట్లకు ఉల్లి దిగుమతులు అవుతున్నాయి. దీంతో కమీషన్ ఏజెంట్లు ఇక్కడి సరుకును మాత్రమే విక్రయిస్తున్నారు. మహారాష్ట్రలో కొనుగోలు చేసిన సరుకును నిల్వ చేశారు. లోకల్ సరుకు తగ్గముఖం పడితే ధరలు పెంచి మహారాష్ట్ర సరుకును బయటికి తీస్తారు. ఇలా రూ. 2-4 మహారాష్ట్రలో కొన్న ఉల్లిని రూ. 25-30కి విక్రయించి ఎక్కువగా లాభం పొందుతారు. ఈ విషయంలో మార్కెటింగ్ శాఖ అధికారులు మాత్రం ఏమీ చేయడం లేదని రిటైల్ వ్యాపారులు అంటున్నారు. స్థానిక గోడౌన్‌లో నిల్వ చేస్తే దాడులు చేసి సరుకులు పట్టుకునే వారని.. మహారాష్ట్ర వ్యాపారులతో చేతులు కలిపి అక్కడ సరుకులు నిల్వ చేస్తే ఏమీ చేయలేని పరిస్థితి నెలకొందని ఓ అధికారి తెలిపారు.

బదిలీలు, పోస్టింగ్‌ల్లో మహిళలకు ప్రాధాన్యం: రఘుమారెడ్డి



సాక్షి, సిటీబ్యూరో: విద్యుత్ సంస్థలో బదిలీలు, పోస్టింగ్‌ల్లో మహిళలకు ప్రాధాన్యమివ్వనున్నట్లు దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సీఎండీ రఘుమారెడ్డి తెలిపారు. ఎలక్ట్రికల్ ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం మింట్ కాంపౌండ్‌లోని కార్పొరేట్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మహిళా ఉద్యోగుల సంక్షేమం కోసం అన్ని రకాలుగా సహకరించనున్నట్లు తెలిపారు. సంస్థలో 11260 మంది రెగ్యులర్ ఉద్యోగులు పని చేస్తుండగా, వీరిలో 1723 మంది మహిళలు ఉన్నట్లు తెలిపారు. అకౌంట్స్ విభాగంలో 33 శాతం మంది, ఇంజినీరింగ్‌లో 22 శాతం, పీ అండ్ జీ విభాగంలో 43 శాతం, జనరల్ సర్వీసు విభాగంలో 43 శాతం, ఓ అండ్ ఎంలో 3 శాతం మంది పని చేస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం జేఎల్ఎం పోస్టుల్లోనూ మహిళలకు అవకాశం కల్పిస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు టి.శ్రీనివాస్, జి.పర్వతం, సీహెచ్ మదన్‌మోహన్‌రావు, స్వామిరెడ్డి, టీఎస్ పీఈఏ జేఏసీ కన్వీనర్ రత్నాకర్‌రావు, మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు జ్యోతిరాణి, ప్రధాన కార్యదర్శి తులసి నాగరాణి, సుధా మాధురి, సంగీతాగుప్తా, సత్యమ్మ, మంగమ్మ పాల్గొన్నారు.

డీసీఎంను రీ డిజైన్ చేసి గంజాయి సరఫరా

- నలుగురు అంతర్రాష్ట్ర ముఠా సభ్యుల అరెస్టు
- రూ.కోటిన్నర విలువైన 400 కేజీల మాదకద్రవ్యం స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్

నాగోలు: గంజాయి సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాలోని ఏడుగురు నిందితుల్లో నలుగురిని చౌటుప్పల్ పోలీసులు అరెస్టు చేశారు. వీరి నుంచి రూ.కోటిన్నర విలువ చేసే 400 కేజీల గంజాయి, కారు, డీసీఎం, 5 మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. శనివారం ఎల్‌బీనగర్‌లోని రాచకొండ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ వివరాలను వెల్లడించారు. హన్మకొండకు చెందిన భానోత్ వీరన్న, శ్రీశైలానికి చెందిన కర్రే శ్రీశైలం, హైదరాబాద్‌కు చెందిన కేతావత్ శంకర్‌నాయక్, వరంగల్ జిల్లాకు చెందిన పంజా సురయ్యతో పాటు మరో ముగ్గురు కలిసి ముఠాగా ఏర్పడ్డారు. ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి గంజాయిని డీసీఎంలో తెలంగాణ మీదుగా మహారాష్ట్రకు సరఫరా చేస్తున్నారు. డీసీఎం వాహనాన్ని రీ-డిజైన్ చేసి దాని కింద గంజాయిని దాచిపెట్టి సరఫరా చేస్తున్నారు. ఈ క్రమంలో గతంలో ముఠా సభ్యులు పలుమార్లు ఇతర ప్రాంతాలకు గంజాయిని సరఫరా చేశారు. ఈ క్రమంలో ఏపీలో కృష్ణదేవి పేట నుంచి డీసీఎంలో 400 కిలోల గంజాయి లోడ్ చేసుకుని అక్కడ నుంచి బయలు దేరారు. పోలీసుల తనిఖీల నుంచి తప్పించుకోవడానికి డీసీఎం ముందు కారులో ఇద్దరు వ్యక్తులు పైలట్ చేసుకుంటూ వస్తున్నారు. ఏపీ నుంచి రాజమండ్రి, ఖమ్మం, తొర్రూరు, తిరుమలగిరి, మోత్కూరు, వలిగొండ, చౌటుప్పల్ నుంచి హైదరాబాద్‌కు వస్తుండగా పక్కా సమాచారంతో చౌటుప్పల్ పోలీసులు శనివారం ఉదయం డికాయ్ ఆపరేషన్ నిర్వహించారు. వలిగొండ-చౌటుప్పల్ చౌరస్తాలో గంజాయి సరఫరా చేస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 400 కిలోల గంజాయిని, కారు, లారీ, సెల్‌ఫోన్స్ స్వాధీనం చేసుకున్నారు. వీరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న మరో ముగ్గురిని త్వరలోనే అరెస్టు చేస్తామని సీపీ తెలిపారు. సమావేశంలో భువనగిరి డీసీపీ రాజేష్ చంద్ర, చౌటుప్పల్ ఏసీపీ ఉదయ్‌రెడ్డి, సీఐలు మల్లికార్జున్‌రెడ్డి, మహేష్, మోతీరామ్ తదితరులు పాల్గొన్నారు.



గంజాయి సరఫరా కోసం ప్రత్యేకంగా తయారు చేసిన డీసీఎం లోపలి భాగం

నవీన్ హత్య కేసు సీన్ రీకన్‌స్ట్రక్షన్

అర్ధరాత్రి సంఘటనా స్థలానికి నిందితుడిని తీసుకెళ్లిన పోలీసులు

సాక్షి, సిటీబ్యూరో/నాగోలు: రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఇంజినీరింగ్ విద్యార్థి నవీన్ హత్య కేసును రాచకొండ పోలీసులు సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేశారు. తన ప్రియురాలు దూరమవుతుందనే భావనతో ఫిబ్రవరి 17న స్నేహితుడిని హరిహర కృష్ణ హత్య చేసిన సంగతి తెలిసిందే. అనంతరం చేతి వేళ్లు, పెదాలు, గుండె, మర్మాంగాలను కోసి మృతదేహాన్ని దహనం చేశాడు. పోలీసులకు దొరికిపోతాననే భయంతో అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు ఎదుట గత నెల 24న లొంగిపోయాడు. ఈ క్రమంలో పోలీసులు హత్యకు ముందు, తర్వాత పరిణామాలను సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేసి తెలుసుకున్నారు. హత్య చేసిన ప్రదేశం అబ్దుల్లాపూర్‌మెట్‌కు నిందితుడు హరిని శుక్రవారం అర్ధరాత్రి తీసుకెళ్లి సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేశారు. అంతకుముందు అతడిని చర్లపల్లి జైలు నుంచి తరలించి వనస్థలిపురం ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేసి కస్టడీ విచారణ ప్రారంభించారు. యువతితో పరిచయం, స్నేహితుడి మధ్య విబేధాలను ప్రశ్నల రూపంలో అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో నిందితుడు హరి సోదరి మూసారాంబాగ్‌లో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు ఆమెను కూడా విచారించినట్లు తెలిసింది. హత్య అనంతరం నిందితుడు హరి బ్రాహ్మణపల్లిలోని మరో స్నేహితుడు హసన్ దగ్గర తలదాచుకున్నట్టు పోలీసులు సాంకేతిక ఆధారాల ద్వారా గుర్తించారు. ఈ క్రమంలో పోలీసులు శనివారం హసన్‌ను కూడా విచారించినట్టు తెలిసింది. విచారణ అనంతరం నిందితుడిని తిరిగి చర్లపల్లి జైలుకు తరలించారు. కాగా.. అబ్దుల్లాపూర్‌మెట్ హత్య కేసులో యువతికి సంబంధించిన ఇప్పటివరకు ఎలాంటి ఆధారాలు పోలీసులకు దొరకలేదని రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహాన్ అన్నారు. దర్యాప్తులో ఉన్న కేసుపై ఇప్పుడే స్పందించలేమని ఆయన పేర్కొన్నారు.

Real Estate

■ గుంటూరుసిటీ, గోరంట్ల, లాం, JKC రోడ్, భవాని & శక్తినగర్, మధురానగర్, అంజలి, కల్పతరువు, సొసైటీ, భాష్యం, జనచైతన్య & అన్ని వెంచర్లలో ప్లాట్లు అమ్మదలచిన వారు 9948779955 [G-6425]

BUILDING & CONSTRUCTION

■ **SVS Building & Construction 1500 For Sft.** కస్టమర్ చాయిస్‌తో, 100% వాస్తుతో హౌస్ కన్‌స్ట్రక్షన్ చేసి ఇవ్వబడును. సంప్ర.: 7032495920. [H-792823]

■ ఇల్లుకట్టి ఇవ్వబడును, అతితక్కువ Sft. రేట్లతో (1500-1800) గుడ్ క్వాలిటీ మెటీరియల్స్ వాస్తు ప్రకారంగా వర్కింగ్‌ప్లాన్స్‌తో & GHMC పర్మిషన్స్‌తో అతితక్కువ సమయంలో కన్‌స్ట్రక్షన్ చేయబడును. ఫోన్ : 9676804219. [H-792827]

COMMERCIAL

■ **2040sft Prime Space Sale Panjagutta Contact: 9849021743** [HA-9495]

FARM LAND FOR SALE

■ SVT ఫాంల్యాండ్స్ & డెవలపర్స్ కేవలం 15లక్షలకే 1/2 అరఎకరము శ్రీగంధం మొక్కలతో మరియు 5సం॥లలో 10లక్షలు బై బ్యాంక్ అగ్రిమెంట్, ఇది కేవలం మొదటి 50 మందికి మాత్రమే, త్వరపడండి, ఫోన్: 9177619716 [HA-1045]

FLAT FOR SALE

■ బ్యాంక్ సీజ్ చేయబడిన ప్రాపర్టీ ఫ్లాట్ నం. 4-3, విస్తీర్ణం 1350 చ.అ.లు, 4వ అంతస్తు, ధృవతార అపార్ట్‌మెంట్, సోమాజీగూడ, హైదరాబాద్, సంప్ర: 9000297130. [HA-1989]

■ **Manikonda-Panchavati Colony Road** No. 10, 0.5Km to Darga Road, 3BHK Flat, E/F, 1st Floor, 1650 Sft. HMDA Approved Ready to Move. 100% Vastu, 24 Hrs. Water. Ph: 9848456899, 9848964499. [HA-915]

■ **Location: Madinaguda Near Allwyn** X Road, New 2&3 BHK 1217, 1400, 1450 Sft. West Ready, 10 Mtrs from NH9, Rs. 6500 Sft. Neg. Call: 8125456363 [H-793626]

■ **Jeedimetla, TSIIC Colony, Shapur** Elite County, 2 & 3 BHK, 1000sft.-1550 sft. GYM, Function Hall, Play Area, Ready to Occupy Ph: 8790738313, 8008813256. [H-796728]

■ **Flats for Sale at Tellapur Gated Community. Occp by Aug 2024. PMC by TATA Projects. Contact : 9063706579** [HA-28957]

■ **Mallapur, Nacharam, Largest** Gated Community, Clubhouse, Swimmingpool Premium 3BHK Flats, Ready to Occupy Must See to Appreciate Call: 9502155544 [H-793338]

■ **Cherlapally, Ready to Occupy, 3BHK** 1620 Sft. Flats, Gated Community, Club House, Swimmingpool, No GST, Most See Call : 9000149079 [H-793337]

■ **CHIKKADPALLY Fully Furnished** 2BHK Flat for sale, S/F, 1st Floor, UDS 50 Square Yards, Metro Piller-1123 Ph: 9848110543 / 8885566086 [HA-92437]

■ **Neredmet, Beside Rama krishna Puram Rythu Bazar 2&3 BHK DLX Flats, Occupation 8 Months, Community of 75 Flats. Ph : 9849529518, 9440148865** [HA-92435]

FARM LAND

■ సికింద్రాబాద్ నుంచి కేవలం 15km దూరంలో 800గజాల G+3 హౌస్ With Solar + Shed + శ్రీగంధం, Fruits Plants, గార్డెన్, Just 3.5Cr useful for రెసిడెన్షియల్ cum ఆఫీస్/బిజినెస్/స్కూల్స్, Farm House. ఫోన్:9110563631, 9490404564. [H-776396]

FOR SALE

■ **Brand New Hospital Less than 2yrs, RVR Hospitals, Behind Captain Cook Hotel, Hayathnagar. Excellent Location, 180 Feet from NH65, 10 Mins from L.B. Nagar Metro, Total area in Stilt+5 Floors, 15,000 Sq.Ft. Perfectly Suited and built for Hospital in a spacious 665 Sq. Yards. Please Contact : @ 9491941274, 9391037203** [HA-1450]

■ **Ammuguda, near HP petrol Bunk** Junction, New Flats 2BHK W/F & 3 BHK E/F. 2 Nos. each, 2 Dupex Houses 115 Syd., each at BHEL Avemachs colony, opp. Loyola college, Alwal, 1.5 KM to Suchitra Junction. Cont: 9848865001, 9989055098 [G-11380]

HOUSE FOR SALE

■ జవహర్ నగర్, బాలాజీ నగర్ దగ్గర 80 చ.గ॥ E/F 1 రేకుల ఇల్లు అమ్మకానికి కలదు (Notary) ధర 32 లక్షలు, అన్ని వసతులతో (కరెంట్, వాటర్, ఇంటి పన్ను) ఫోన్ : 9247167420,8247395026 [H-796871]

■ **Kphb 9th phase G+1 building** mig 2 west 194 sq yard's 2.8 cr. & Sai Anurag huda layout 160 / south.Ph.8247763466,9666698598. [HA-593]

■ **G+1, N/W, 150 Sq.yds 2300 Sft., 5Yrs, Dr's Luxury 4BHK, Near Gachibowli / Narsingi - 1.62Cr. Ph: 9951710980, 9441340044** [H-793578]

■ **2BHK Flats & INDP. Houses with** Furniture HMDA, Near Hayathnagar, Gated Community, Loans, B. Bheem Reddy, Ph: 8885060741, 9700974808. [HA-10349]

■ **300 Sq. Yds. Ind. House Kamalapuri** Colony Phase-II (Near Srinagar Colony) Rectangle (45x60) Plot G+2 1400 Sft. Each Floor N W Facing, 30' Road, Clear Title. Ph : 9701328462 [HA-10077]

■ **Saidabad Laxminagar Colony** Road No-7, 255 Sqyds Independent house G+1 + pent house Rents 50K p.m@2.50Cr Negotiable Call: 9848330766. [H-793625]

GAJWEL-PRAGNAPUR LAND FOR SALE 2 Acres @ Vatipally Nr.Kondapochamma Temple, Jagdevpur (M) 9505056295

■ **East Facing Independent 3BHK** Vaninagar, Malkajgiri, ready to move Duplex House with servant quarters & 2 car Parking 210 Sq. yards 1700Sft. builtup. 2 Roads Facing, 200 metres from Everything Available Commercial Main Road. Ph : 8374390599 [HA-10029]

■ **Nagole, Bandlaguda, Vasanth Vihar** function hall lane, kethan enclave,houses for sale 200sqyds 1535 Sft 1.4CR & 180sqyds 1349 Sft 1.3CR negotiable both plots are E/F only G floor construction (G+1) permission & bank loan avail owner (G.Srinivas) 9000776436 [H-792741]

■ **Munaganoor Hayathnagar 404 Sq. Yds,** P.No. 63 & 64 Sy.No. 64, Indp. House E/F & P.No. 68, 196 Sq.yds. S/F Plot For Sale 100% Vastu. Ph: 9010219658, 9059071317 [H-796865]

■ **Gandhinagar Triplex House 223S/Yds Fully Furnished Excellent Interiors, Home Theatre, Internal Lift. 7032239023** [H-92357]

■ **258 S/Y W/F Independent House in Vasantha Nagar Colony, near JNTU, Kukatpally for sale, Ph: 7032239023** [H-92359]

LAND FOR SALE

■ మహేశ్వరం - మన్‌సాన్‌పల్లి - నాగారం - అమీర్‌పేట్ - దుబ్బచర్ల-శ్రీశైలం హైవేలోని భూములు మరియు రీ-సేల్ ప్లాట్లు కొనబడును. ఫోన్: 9966521191 [H-792838]

■ ఈస్ట్ ఫేసింగ్ 220 చ॥గ॥ ప్లాటు మహేశ్వరం మండలం, హెడ్‌క్వార్టర్స్‌కి ఆనుకొని ఉన్నది, గజం : 7500/-. ఫోన్ : 9966521191 [H-792839]

■ విశాఖలో పరవాడ దీపాంజలినగర్ ఎదురుగా VUDA వెంచర్స్ ఆనుకొని 17 ఎకరాలు భూమి అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 96761 96983 [V-1761]

PLOT FOR SALE

■ యాదాద్రి టెంపుల్ 1కి.మీ. YTDA లేఔట్ ఓపెన్ ప్లాట్లు అన్ని అత్యాధునిక సదు॥ & ఆలేరు DTCP వెంచర్‌లో EMI సౌకర్యం కలదు ఫోన్ : 9010884728 [H-792746]

■ 150చ॥గ॥ ఇంటి స్థలం 4 లక్షలకే విజయవాడ హైవే చౌటుప్పల్ టోల్‌ప్లాజా దగ్గర, ఏపూరు విలేజ్ నుండు G.P. లేఔట్ వెంచర్‌కి ఎదురుగా 1000ఎ॥ (DEL) ఇండస్ట్రీ కలదు ఫోన్ : 9885879794 [H-796873]

■ దక్షిణ భారత దేశంలో ప్రథమ స్థానం లో గల మా సంస్థలో ఓపెన్ ప్లాట్స్ అమ్మకానికి కలవు DTCP, HMDA, RERA Approved సుధారాణి : 9618081560, 6281387190 [H-793580]

■ విశాఖలో పరవాడ ఉడా అప్రూవ్డ్ లే అవుట్‌లో 40ft BT రోడ్డు, డ్రైనేజ్, పార్క్ & విద్యుత్ సౌకర్యాలతో 267, 200, 167 చ॥గ॥ ప్లాట్లు రిజిస్ట్రేషన్‌తో చ॥గ॥ రూ.6300/-లకే అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 96761 96983 [V-1760]

■ కేవలం గజం రూ.7,499/-& 13,999/- రాబోయే మైక్రోసాఫ్ట్ కంపెనీకి దగ్గర్లో DTCP Layout @ షాద్‌నగర్, స్పాట్ రిజిస్ట్రేషన్. R.R.R. లోపల, బ్యాంక్ లోన్ సదుపాయం. సంప్ర: 9032922944. [H-793381]

■ HMDA, DTCP లేఔట్ నాగోల్ X రోడ్ నుండి 15 కి॥ తారామతిపేట ORR ఎగ్జిట్ 10 నుండి 3కి॥ బండారావిర్యాలలో కడ్తాల్ ఆల్ డెవలప్‌మెంట్స్‌తో ఓపెన్ ప్లాట్లు. ఫోన్: 8977567543 [HA-10823]

■ సాగర్ హైవే Nr. ఫార్మాసిటీ & అమెజాన్ డాటా సెంటర్, యాచారం. 100Ft. రోడ్ ఫేసింగ్ తో, HMDA, DTCP & ఫాంల్యాండ్ లేఔట్ లో ఓపెన్ ప్లాట్లు కలవు రెడీ టు కన్‌స్ట్రక్షన్. ఫోన్: 7013272282 [H-793715]

■ వరంగల్ హైవే వంగపల్లి 10,999/- Per Sq.yd., తారామతిపేట్ 19,999/- Per Sq.yd., విజయవాడ హైవే, నార్కెట్ పల్లి 9,999/- Per Sq.yd., రంగారెడ్డి కలెక్టరేట్ మంగళ్ పల్లి వద్ద 22,999/- Per Sq.yd., క్లియర్ టైటిల్, స్పాట్ రిజి॥ ప్లాట్లు అమ్మకము. ఫోన్ : 9491612830, 7674821407 [HA-10345]

■ 0% ఇంట్రెస్ట్‌తో 30 నెలల ఈక్వల్ EMIతో రాజాపూర్ దగ్గర అన్ని డెవలప్‌మెంట్స్‌తో 147 గజాల MUDA(HMDA) లేఔట్లో ఓపెన్ Plots కలవు. ఫ్రీ సైట్ విజిట్. Ph: 9949695027 [HA-1059]

■ హైదరాబాద్ @ రామోజీఫిల్మ్‌సిటీ దగ్గర కొత్తగూడెం ఫ్రూట్ మార్కెట్ & HMDA లాజిస్టిక్ హబ్ పక్కనే ఉన్న మాన్యా HMDA వెంచర్‌లో ఇల్లు కట్టుకునే ప్లాట్లు కలవు. Ph: 9666645756 [HA-2428]

■ **JB Infra :** విజయవాడ హైవే ఫేసింగ్ చౌటుప్పల్‌లో High రిటర్న్స్ DTCP ప్లాట్స్ @ 8500/- to 13,000/-. RRR దగ్గరగా సాగర్ హైవేలో HMDA ప్లాట్స్ & విల్లాస్ ✆ 99895 84648 (రాంబాబు) [B-373]

■ విజయవాడ హైవే (1km) Khaithapur, HMDA అప్రూవ్డ్ ప్లాట్స్ అమ్మబడును, చదరపు గజము: 12,000/- మాత్రమే. Ph: 9347675084 [HA-2466]

■ సంగారెడ్డి Machepalli, DTCP అప్రూవ్ లేఅవుట్‌లో చదరపు గజము 12,000/- స్పాట్ - రిజిస్ట్రేషన్ Ph: 9347675084 [HA-2467]

■ **Bollaram, Rukmini enclave, corner plot for sale 300 yds, LRS full paid, price 59000/- per yard. Ph.9505899055** [HA-592]

■ **200Sq.Yds N/F Plot in Sai Anurag Layout, Bachupally Near to 100'Ft. Main Road, Contact : 9959700344, 9247410344** [H-793287]

■ **Flash Flash 11,500/- per Sqrd. HMDA** Approved, Bank Loan @ Choutuppal, & 11000/- per Sqrd. 200Ft. Rd. Sagar Highway Facing @ Yacharam Call : 9700021777 [H-793384]

VH CHINNA KANDUKUR YADAGIRIGUTTA OPEN PLOTS PRE-LAUNCHING OFFER
- For The First Five Lucky Customers We Are Offering Rs.1000/- As Pension Every Month From Lic Till Life Survival
- On Purchase Of Every Individual Plot Company is Providing Free Compound Wall Along With Gate

VH ENTERPRISES PRAKRUTHI VISION Just 10 mins Drive to Yadadri Temple **9703456738, 8297501234**

■ **Muthangi Near ORR 267 Sq. yards (60x40) E/N Facing Plot for Sale, LRS Approved, Contact : 8179583254** [HA-10354]

■ **655 Sq yds Huda Plot for sale in Bhagyanagar Colony Phase 2, Near JNTU, Kukatpally. Contact: 7032239023** [H-92358]

■ **ORR Exit-3, Muthangi Isnapur,** HMDA Villa Plots B/L 50% Sq.Yd. 28K & Sangareddy-DTCP Plots Sq.Yd. 16K Sizes 167-400. J Group. Ph : 8121115143 [H-787392]

■ **Plot for Sale, 325 Sqyds @ R L Nagar, Rampalli Main Road to 100 Meters, Price 32000. Ph: 9621345456** [H-787391]

■ **HMDA-DTCP YTDA Open Plots @** Adibatla, Aleru, Bibinagar, Janagam, Rai giri & Yadagirigutta, Farm Land available at Aleru & Shadnagar, Ph: 9391130997 [H-796711]

■ **Medchal: KLR NJR HMDA Layout Open Plot 200 Sq.Yards East Facing for Sale. Plot No.734, Phase: 2. Contact: 9701154143** [H-787389]

■ **Kukatpally 400sq yds Commercial** plot, behind Forum Mall. S/W corner with 80 ft Rd & 33 ft Rd. Suitable for banks, hospitals, @8.4Cr. 81795 88222. [HA-931]

PROPERTY FOR SALE

■ **Sale commercial office space in Ameerpet main road, 1550sft in first floor with latest interiors, A/C, five glass cabins, eight workstations, MD cabin conference room, cafeteria, two toilets, with lift and parking Ph : 7032666845, 7032666850** [HA-92396]

■ **40000Sft RCC Structure With 10000** Sq.yds of Land @ Bontapally Perfect for banking and Taking Loans. Bank Value Over 35 Crs Going Cheap. Call : 7699799899, 9052777777. [HA-10343]

TO-LET

■ జీడిమెట్ల మెయిన్ రోడ్డులో రన్నింగ్ లో ఉన్న మెస్ అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి 9848454499 [HA-796730]

■ **Kompally Rent@2BHK(W) Flat 1150sft semi furnished in Gated Community Con@7013398451** [HA-13870]

Services

■ **Accounting Services we will Providing All** P/F Time Accounting Services Weekly, Monthly Basis Data updating in Tally, GST, TDS, ESI, PF, IT Returns, All Regi. Ph : 6301867107. [H-793604]

BUSINESS SERVICE

■ మీ బంగారం మణప్పురం, ముత్తూట్ మరియు ఏ ఇతర ఫైనాన్స్ లో ఉన్నా మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. ఫోన్ : 9494995999 [H-787442]

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును **Ph: 9100329739** [H-792829]

BUSINESS OFFER

■ హయత్‌నగర్‌లో మంచి రన్నింగ్‌లో ఉన్న అపార్ట్‌మెంట్ కన్‌స్ట్రక్షన్ డెవలప్‌మెంట్ కోసం 5 లక్షలు, ఆపైన పెట్టుబడి పెట్టే ఇన్వెస్టర్లు కావలెను. మంచి ప్రాఫిట్, షార్ట్‌టైమ్. ఫోన్ : 7989079290 [H-792982]

■ పర్మినెంట్ బిజినెస్ వన్‌టైమ్ పెట్టుబడిలోనే లైఫ్ టైమ్ మాస్టర్ ఫ్రాంచైజ్ లీడింగ్ మల్టీ బిజినెస్ డైలీ సపోర్ట్+ట్రైనింగ్+మంచి భవిష్యత్తు + ఆదాయం +15 సం॥ల అనుభవం. ఫోన్ : 9908743603 [HA-5600]

■ **I Need Good Investors for my well** Running Dairy Farm in Hyderabad, Further Expansion Need Investors Interested Call:9866549820. [H-792742]

CONSULTANT

■ **Concord IT Systems INC. Filing H1B for the fiscal year 2023-24, 100% approval rate. Immediate GC processing for deserving consultants. Send your resume at** Info@concorditsystems.com +13139693206 / +91 83286 37311 / +91 70954 90108 [H-793342]

FOR SALE

■ **Boutique for Sale, Vasanth Nagar, KPHB with Counter, Cutting Table & 4 Machines in 450sft Shop. Ph: 8008900467** [H-787388]

INSURANCE

■ కోటి రూ॥లు మొత్తం మెచ్యూరిటీ కొరకు, కోటి రూ॥ల తక్షణమే ఇన్సూరెన్స్ కొరకు ప్రతిరోజు 300/- రూ॥లు చొప్పున పొదుపు చేయండి. పెన్షన్స్, పిల్లల మనీబ్యాక్ LIC పాలసీల కొరకు, కరోనా రక్షక్ హెల్త్ పాలసీ కొరకు, శ్రీరామ్ చిట్స్ & డిపాజిట్ కొరకు సంప్ర: 9246351657. WWW.LICSAMRAT.COM [HA-10083]

INVESTMENT

■ భూమి పైన పెట్టుబడి పెట్టే వారికి సువర్ణ అవకాశం, యాదగిరి గుట్టకి దగ్గరలో 242Sq. కొనండి. ప్రతినెలా అద్దె పొందండి. ఫోన్ : 9182282332. [H-787450]

KENNEL

■ అందమైన భారతీయ కుక్క పిల్ల మగ & ఆడ 2నెలల దత్తత కోసం పెట్ కాల్‌గా ఉంచడానికి. ఫోన్ : 9963561234 [H-793579]

HEALTH CARE

■ మీరు చాలా సంవత్సరాల నుండి B.P/ Sugar, కిడ్నీ సమస్యలు, నరాల బలహీనత, కీళ్లనొప్పులు, మోకాళ్ళ నొప్పులు, డయాలసిస్ లాంటి సమస్యలతో బాధ పడుతున్నారా? ఈ సమస్యలన్నింటికి మందులు వాడకుండా నయం కావాలనుకుంటున్నారా? సంప్ర: 6301728778 [H-793574]

PERSONAL CARE

LOST

■ **I, Mohammed Riyaz Shariff S/o.** Md. Ismail Shariff, H.No. 16-3-21/1093, Bhagath Singh Nagar, Phase-2, KPHB, Hyd-85. I Lost my Original Passport No. S3915024 While Travelling from House to SMR Appartments, Hafeezpet, If found Call: 6304703343 [H-786843]

OLD AGE HOME

■ రత్న చంద్రిక సర్వీసెస్: పేషెంట్స్ కేర్ బెడ్ రిడన్ పెరాలిసిస్, కోమా, వృద్ధులకు, వృద్ధాశ్రమముల కు, హస్పిటల్లో ICU అటెండర్ గా ఆల్జీమేరియా, బేబీకేర్ కు సంప్రదించండి : 9769244048 [HA-92516]

■ మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులలో ఉన్నా వారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్యం, భోజనం, వసతి. ECIL, Hyd. సంప్ర: 9849520296/7981467036/6281127224. [H-793524]

TOURS & TRAVELS

■ సురేష్ టూర్స్: రామేశ్వరం జూన్ 23, గోవా ఆగస్టు 18, కర్ణాటక జులై 29, ట్రైన్ రిజర్వేషన్ + వసతి + ఫుడ్ సౌకర్యం. సంప్ర: 9440734701, 7702108471 [H-793340]

■ గంగాపుష్కరాలు: 27-4-23, కాశీ, ముక్తినాథ్, ప్రయాగా, నేపాల్. రో.15, A/C రైలు, బస్సు, భో, వ.కర్ణాటక యాత్ర: 10-3-23. రో.8, భో.వ. బస్సు. భాగ్యలక్ష్మిటూర్స్. ఫోన్: 9397617094 [HA-92339]

■ మహర్షి యాత్రలు (i) 1/4 మహారాష్ట్ర 11 రోజులు, (ii)19/4 నేపాల్-ముక్తినాథ్, కాశి (iii) 16రోజుల చార్ధామ్ 11/5 & 25/5 & 10/6, (iv) 29/6 అమర్నాథ్, వైష్ణోదేవి, నవదుర్గలు 17రోజులు, శర్మ 8019821107 [G-6308]

TV REPAIR

■ **TV World. LED, LCD TV Repair, LG,** Samsung, Sony, Panasonic, MI, VU, 1Plus, Realme. All TV Service, Ramanthapur Ph : 8978978032. [H-787393]

Wanted

■ 24 గంటలు ఇంట్లో ఉంటూ ఇంటిపని లేదా బేబి కేర్ చేయుటకు మహిళలు కావలెను మరియు కారు డ్రైవర్ (భార్య భర్తలు) భార్య ఇంటి, వంట పనికి, భర్త డ్రైవింగ్‌కి కావలెను. ఫోన్: 7801022363. [H-793721]

■ సిటింగ్ జాబ్స్ & వర్కింగ్ పార్ట్‌నర్స్: రిసెప్షనిస్ట్, ఇంట్లో నుండి టెలికాలర్స్ అన్ని మండలాల్లో స్త్రీ/పు, Age- 16-72, బ్రాంచ్ మేనేజర్స్, రిపోర్టర్లు, వీడియో ఎడిటర్లు, యాంకర్లు, డ్రైవర్లు, సూ. వైజర్, జీ: 8-16K + కమిషన్ 50% ఫ్రీ హాస్టల్. ఫోన్ : 9505261777, UPL NEWS. [H-792944]

■ మెస్ లో పనిచేయుటకు వంట మాస్టర్ & సప్లయర్స్ కావలెను, మంచి జీతం + వసతి సౌకర్యం కలదు. సంప్ర: 8296571842 [H-796729]

■ ప్రముఖ, ప్రైవేట్ సంస్థలో ఆఫీస్/ఇంటిదగ్గర మరియు పార్ట్ టైమ్/ ఫుల్ టైమ్ 25సం॥ల నుండి 35 సం॥ల వరకు ఉన్న స్త్రీ/పురుషులు కావలెను సంప్రదించండి 7995814809 [H-793385]

■ ఎస్.ఆర్. నగర్ లో ఉన్న హోటల్ కొరకు బిర్యాని మాస్టర్, చపాతీ & పరోటా మాస్టర్, టిఫిన్ మాస్టర్ వెంటనే కావలెను. మంచి జీతం. ఫోన్ : 9100935899 [H-793719]

■ కవల పిల్లల సంరక్షణకు వంట & ఇంటి పని చేయడానికి అత్యవసరంగా ఆడ మనిషి కావలెను. ఉచిత వసతి భోజనం కలదు. @ ఉప్పరపల్లి, హైదరాబాద్. Ph: 9550225699 [H-793717]

■ ఇంట్లోనే ఉండి వంట పనిచేయుటకు ఏ బాధర బందిలేని వంటమనిషి కావలెను. బ్రాహ్మణ వైశ్య 50 సంవత్సరాలు స్త్రీ కావలెను. సంప్రదించండి. 9100749826/ 9966157723 [H-793285]

■ **RS ఉత్తరిక చిట్ ఫండ్ Pvt. Ltd.,** తార్నాక బ్రాంచ్ లో సేల్స్ మేనేజర్స్, సాలరీ 25K+ఇన్సెంటివ్స్, బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్స్, సాలరీ 20K+ ఇన్సెంటివ్స్ (M/F) కావలెను. ఫోన్ : 9948797272. [H-793288]

■ ప్రముఖ హౌస్ కీపింగ్ సంస్థలో ఎగ్జిక్యూటివ్స్, సూపర్ వైజర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్, హౌస్ కీపింగ్ స్టాఫ్ కావలెను. కన్సల్టెన్సీ కాదు. జీ: 18k to 35k ఫోన్ : 9989806121, [HA-10350]

■ బాలానగర్ లోని MNC కంపెనీలో పనిచేయుటకు హెల్పర్స్ కావలెను, 8 గం॥ డ్యూటీ, 26 రోజులు, జీ: 13000/- , డైలీ రూ. 420/- మరియు భోజనం ఫ్రీ. ఫోన్ : 8639654281, 9100089953. [H-792840]

■ లక్కీ సీ ఫుడ్స్ (లైవ్ ఫిష్) హయత్ నగర్ కొరకు, స్టోర్ కీపర్, మార్కెటింగ్ మేనేజర్ మరియు ఫిష్ కట్టర్స్ కావలెను. బోన్ లెస్ ఫిష్, రొయ్యలు, కోరమీను హోల్ సేల్ రేట్స్‌లో లభించును. ఫోన్ : 9885409786, 8807392629 [H-792983]

■ అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్, లేడీ ఆఫీస్ అసిస్టెంట్, ఆఫీస్ బాయ్, ఫీల్డ్ ఆఫీసర్, కూకట్ పల్లి, మూసాపేట ఏరియాలకు కావలెను సంప్రదించండి. ఫోన్ : 9154382329, 9908540044 [H-793382]

■ టోలిచౌకిలోని ప్రముఖ కంపెనీ కొరకు కటింగ్, ప్యాకింగ్ హెల్పర్స్ (స్త్రీలు మాత్రమే) కావలెను. జీతం: 9గం -9000/-, 12గం -12000/-, సంప్ర: 9951629777, 9059423396 [HA-13869]

■ వెంటనే కావలెను, సేల్స్ చేయుటకు లేడీస్ & జెంట్స్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, డిస్ట్రిబ్యూటర్స్ అన్ని ఏరియాలలో TS & AP లో కావలెను, శాలరీ: 1 లక్ష ఆపైన Ph: 7901373777, 9885690883 [H-792831]

■ పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు హెల్పర్స్ మేల్/ ఫిమేల్ పార్ట్ టైం భారత్ పెట్రోలియం సంగీత్ క్రాస్ రోడ్ సికింద్రాబాద్ పర్సనల్‌గా కలవండి టైం 10.00am to 5.00 pm ఫోన్ : 8501879805. [H-28886]

■ 24గం॥ ఇంట్లోనే ఉంటూ ఇంటి, వంట, బేబీ కేర్, పేషెంట్ కేర్ చేయుటకు అర్జెంటుగా 18-50 సం॥లోపు స్త్రీలు కావలెను. ఆకర్షణీయ జీతం: 15-18వేలు, రూం+భోజనం. Ph: 9398165519 [H-793332]

■ ఉన్నతి ఫౌండేషన్ ద్వారా నిరుద్యోగులకు Tally, MS-Office, లైఫ్ స్కిల్స్‌లో ఉచితంగా ట్రైనింగ్ ఇచ్చి జాబ్ ఇవ్వబడును. వయస్సు: 18-30సం. ఫోన్: 8977000761, 9030646371 [H-92347]

■ నార్సింగి(మంచిరేవుల)లో ఒక ఇంట్లో వంట చేయడానికి ఒక మహిళా శాఖాహార వంటమనిషి కావలెను. ఫోన్ నంబర్. 9866041844. [H-793572]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-792835]

■ జీవితాంతం ఎక్కువ సంపాదన ఏ పెట్టుబడి లేకుండా కావాలంటే LIC ఏజెంట్‌గా చేరండి. 10th పాస్ అయి ఆడ/మగ పార్ట్/ఫుల్ టైం పనిచేయుటకు సంప్ర: 9246351657 [HA-10084]

■ నిజాంపేట్‌లో కర్రీపాయింట్‌కి Exp. కిచెన్ సూపర్‌వైజర్స్ (ఇంచార్జి), క్యాషియర్స్, ప్యాకింగ్ బాయ్స్ (స్టాల్ బాయ్స్) మెయిన్ మాస్టర్ కావలెను. ఫోన్ : 8639485099, 7995566888 [H-793611]

■ అనుదీప్ ఫౌండేషన్ అధ్వర్యంలో Java Full Stock Developer, Amazon Web Services, సాఫ్ట్ వేర్ కోర్సులు ఆన్‌లైన్‌లో ఉచితశిక్షణ, ఉద్యోగ అవకాశాలు. సంప్ర : 9985109661 [H-793522]

■ ప్రముఖ మ్యారేజ్ బ్యూరో నందు పనిచేయుటకు లేడి టెలికాలర్స్ కావలెను. మంచి జీతం + ఇన్సెంటివ్స్, రామంతాపూర్ పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత. ఫోన్: 9581566072 [HA-10346]

■ లైఫ్ స్ప్రింగ్ హాస్పిటల్ కొరకు డోర్ టు డోర్ మార్కెటింగ్ చేయుటకు ఆసక్తి గల స్త్రీలు (వయస్సు:18-45) కావలెను. జీతం:10000/ వివరాలకు ఫోన్:9866326325, 9652100844 [HA-1109]

■ సెక్యూ సూపర్ వైజర్స్ - 17000/-, సెగార్డ్స్ - 14000/- మరియు ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. ఏరియా: బాలానగర్, బాచుపల్లి, మణికొండ, జీడిమెట్ల, జూబ్లీహిల్స్. Q: 10th-Degree, మెట్రో మేనేజ్‌మెంట్ సర్వీసెస్. ఫోన్: 9856657755 [H-792981]

■ మా సంస్థ యొక్క అడ్వర్టైజ్‌మెంట్స్‌ను మేము ఫ్రీగా ఇచ్చే మొబైల్ ద్వారా రోజుకు 100 SMSలు పంపడం ద్వారా వారానికి రూ. 3500/- ఆదాయం పొందవచ్చు. సెల్ : 90595 09586 [L-526]

■ గచ్చిబౌలి (తెల్లాపూర్)లో గల మా కంపెనీ సెక్యూరిటీ గార్డులు కావలెను, 12 గం॥లు 16000/-లు ఉచిత భోజనం, వసతి కలదు, ఫోన్ : 9701238229 [H-793577]

■ జేసీబీ, పేషంటేర్, ఇంటిపని, వంటపని మరియు సపోర్టింగ్ 24X7 మంచి జీతం 15వేల నుండి 20వేల వరకు ఉంటుంది, రూమ్+మీల్స్ ఫ్రీ. ఫోన్: 9177674912, 6309601036, 8309669395 [HA-28937]

■ పంజాగుట్ట దగ్గర టిఫిన్ సెంటర్‌లో స్టాల్‌బాయ్స్, స్టాల్ సూపర్‌వైజర్, దోశ & కూరగాయల కటింగ్ మాస్టారు కావలెను ఇక్కడే ఉండి చేయునే వారికి జీతం + ఫ్రీ వసతి భోజనం కలదు. Ph: 9666934949/ 7330608776 [H-793576]

■ అక్షయ్ రెస్టారెంట్@ సికింద్రాబాద్ నందు పనిచేయుటకు వెజ్/నాన్ వెజ్ మాస్టర్ & టీ మాస్టర్, జూస్ మాస్టర్ కావలెను. సంప్ర: 9000877008/ 9000611009 [H-792942]

■ ఓల్డ్ ఏజ్ హోమ్‌లో పని చేయుటకు బ్రాహ్మణ వంట మనిషి ఆయాలు వార్డ్ బాయ్స్ కావలెను. మంచి జీతం, ఉచిత వసతి భోజన సౌకర్యం. ఫోన్: 9246241153 / 9246201153. [H-778975]

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ (SAMB-II)
1వ అంతస్తు, డి.నం. 3-4-1013/ఎ, 1వ అంతస్తు, CAC, TSRTC బస్ స్టేషన్, కాచిగూడ, హైదరాబాద్.
టెలిఫోన్ నం. : 040-23147100 నుండి 23147107, ఇ-మెయిల్ ఐడి: sbi.18359@sbi.co.in

అధీకృత అధికారి వివరాలు : పేరు : శ్రీమతి ఎస్. గాయత్రి, అసిస్టెంట్ జనరల్ మేనేజర్,
ఇ-మెయిల్ ఐడి : gayathri.s@sbi.co.in, మొబైల్ నం. 8008109193, ల్యాండ్ లైన్ నం. (ఆఫీస్) : 040-23147107

అనుబంధం - IV A, (రూల్ 8 (6)కు నిబంధనలు చూడండి)

ఇ-వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) కి నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ చార్జ్‌చేసిన దిగువ వివరించిన స్థిరాస్తి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనంలోకి తీసుకోబడినదని అది **గ్యారంటార్లు: 1) శ్రీ టి. మోహన్ రెడ్డి తండ్రి శ్రీ టి. సుబ్బారెడ్డి,** వెందోదు గ్రామం, గూడూరు మండలం, వెందోదు, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524131, **ఇక్కడ కూడా:** ఫ్లాట్ నం. 89/ఎ, ఐశ్వర్య, 1వ అంతస్తు, సాగర్ సొసైటీ, రోడ్డు నం. 2, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034, **2) శ్రీ టి. సుబ్బారెడ్డి తండ్రి శ్రీ టి. రామిరెడ్డి** వెందోదు గ్రామం, గూడూరు మండలం, వెందోదు, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524131, **ఇక్కడ కూడా:** ఫ్లాట్ నం. 89/ఎ, ఐశ్వర్య, 1వ అంతస్తు, సాగర్ సొసైటీ, రోడ్డు నం. 2, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034, **3) శ్రీ గాజె శ్రీనివాస రెడ్డి తండ్రి శ్రీ వెంకారెడ్డి** పి.ఒ. బాక్స్ 63, 6 నర్మో రోడు, రూస్‌వెల్ట్, న్యూజెర్సీ-085550063, యు.ఎస్.ఎ., **ఇక్కడ కూడా :** ఇంటి నం. 5-3-442/2, శ్రీ కృష్ణ నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ మరియు **4) శ్రీ వి. చంద్రమోహన్‌రెడ్డి తండ్రి శ్రీ వి. బలరామిరెడ్డి** ఇంటి నం. 1-155/1/ఎ, చందానగర్, శేరిలింగంపల్లి మండలం, హైదరాబాద్-500050, తెలంగాణ, **ఇక్కడ కూడా:** ఫ్లాట్ నం. 89/ఎ, ఐశ్వర్య, 1వ అంతస్తు, సాగర్ సొసైటీ, రోడ్డు నం. 2, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034 వారి నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం **27-02-2023 నాటికి రూ.19,27,65,915/- (పంతొమ్మిది కోట్ల ఇరవైఏడు లక్షల అరవైఐదు వేల తొమ్మిది వందల పదిహేను రూపాయలు మాత్రమే)** ప్లస్ **28-02-2023** నుండి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొదలగునవి రాబట్టుకొనుటకు సదరు ఆస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన **18-04-2023**న విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(ల)కు/ గ్యారంటార్(ల)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

స్థిరాస్తుల వివరణ, రిజర్వు ధర, డిపాజిట్ చేయవలసిన బయానా, వేలం తేది మరియు సమయాలు మరియు బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం దిగువ తెలియజేయబడినవి:

ఆస్తుల షెడ్యూలు

1) ఆస్తి ఐడి :
సేల్‌డీడ్ Doc No. 4063/2012 తేది 2-7-2012 ప్రకారం నమోదు కాబడి ఉండి శ్రీ జి. శ్రీనివాస రెడ్డి పేరున కలిగి ఉండి రంగారెడ్డి జిల్లా, బాలానగర్ మండలం, GHMC సర్కిల్ మరియు కూకట్‌పల్లి గ్రామం, సర్వే నం. 88, 89/A, 89/AA మరియు 90/A, శ్రీకృష్ణనగర్ వద్ద గల H.No. 5-3-416/1, 5-3-417 మరియు 5-3-417/1/1 వద్ద 2633.5 చ. గజాల మొత్తం విస్తీర్ణంలో 65 చ గజాల విస్తీర్ణం గల UDS భూమితో సహా 1485 చ అడుగులు (కామన్ ఏరియాలు మరియు కార్ పార్కింగ్‌తో కలిపి) విస్తీర్ణంతో "ఆదిత్యాస్ షైతోరా" రెండవ అంతస్తులోని ఫ్లాట్ నం. 201 కలిగిన నివాస ఫ్లాట్ యావత్తు. **సరిహద్దులు: భూమి సరిహద్దులు : - ఉత్తరం:** 30 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** పొరుగువారి ఆస్తి **తూర్పు:** శ్రీమాతా రాజేశ్వరి సత్సంగ్, **పశ్చిమం:** రోడ్డు ఫ్లాట్ నం. 201 **సరిహద్దులు : - ఉత్తరం:** ఖాళీ, **దక్షిణం:** లిఫ్ట్ మరియు ఫ్లాట్ నం.202, **తూర్పు:** ఖాళీ, **పశ్చిమం:** కారిడార్.

రిజర్వు ధర : రూ.63,00,000/- బయానా : రూ. 6,30,000/- బిడ్ ఇంక్రిమెంట్ : రూ.25,000/-
వేలం తేది: 18-4-2023 వేలం సమయం: ఉ. 11.00 గం. నుండి మ. 12.00 గం. వరకు

2) ఆస్తి ఐడి :
సేల్‌డీడ్ Doc No. 4064/2012 తేది 2-7-2012 ప్రకారం నమోదు కాబడి ఉండి శ్రీ జి. శ్రీనివాస రెడ్డి పేరున కలిగి ఉండి రంగారెడ్డి జిల్లా, బాలానగర్ మండలం, GHMC సర్కిల్ మరియు కూకట్‌పల్లి గ్రామం, సర్వే నం. 88, 89/A, 89/AA మరియు 90/A, శ్రీకృష్ణనగర్ వద్ద గల H.No. 5-3-416/1, 5-3-417 మరియు 5-3-417/1/1 వద్ద 2633.5 చ. గజాల మొత్తం విస్తీర్ణంలో 57 చ గజాల విస్తీర్ణం గల UDS భూమితో సహా 1300 చ అడుగులు (కామన్ ఏరియాలు మరియు కార్ పార్కింగ్‌తో కలిపి) విస్తీర్ణంతో "ఆదిత్యాస్ షైతోరా" రెండవ అంతస్తులోని ఫ్లాట్ నం. 202 కలిగిన నివాస ఫ్లాట్ యావత్తు. **సరిహద్దులు: భూమి సరిహద్దులు : - ఉత్తరం:** 30 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** పొరుగువారి ఆస్తి **తూర్పు:** శ్రీమాతా రాజేశ్వరి సత్సంగ్, **పశ్చిమం:** రోడ్డు ఫ్లాట్ నం. 202 **సరిహద్దులు : - ఉత్తరం:** లిఫ్ట్ మరియు ఫ్లాట్ నం. 201, **దక్షిణం:** ఖాళీ, **తూర్పు:** ఖాళీ, **పశ్చిమం:** కారిడార్.

రిజర్వు ధర : రూ.55,00,000/- బయానా : రూ. 5,50,000/- బిడ్ ఇంక్రిమెంట్ : రూ.25,000/-
వేలం తేది: 18-4-2023 వేలం సమయం: ఉ. 11.00 గం. నుండి మ. 12.00 గం. వరకు

3) ఆస్తి ఐడి :
సేల్‌డీడ్ Doc No. 4065/2012 తేది 2-7-2012 ప్రకారం నమోదు కాబడి ఉండి శ్రీ జి. శ్రీనివాస రెడ్డి పేరున కలిగి ఉండి రంగారెడ్డి జిల్లా, బాలానగర్ మండలం, GHMC సర్కిల్ మరియు కూకట్‌పల్లి గ్రామం, సర్వే నం. 88, 89/A, 89/AA మరియు 90/A, శ్రీకృష్ణనగర్ వద్ద గల H.No. 5-3-416/1, 5-3-417 మరియు 5-3-417/1/1 వద్ద 2633.5 చ. గజాల మొత్తం విస్తీర్ణంలో 74 చ గజాల విస్తీర్ణం గల UDS భూమితో సహా 1690 చ అడుగులు (కామన్ ఏరియాలు మరియు కార్ పార్కింగ్‌తో కలిపి) విస్తీర్ణంతో "ఆదిత్యాస్ షైతోరా" రెండవ అంతస్తులోని ఫ్లాట్ నం.203 కలిగిన నివాస ఫ్లాట్ యావత్తు మరియు **సరిహద్దులు: భూమి సరిహద్దులు : - ఉత్తరం:** 30 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** పొరుగువారి ఆస్తి, **తూర్పు:** శ్రీమాతా రాజేశ్వరి సత్సంగ్, **పశ్చిమం:** రోడ్డు ఫ్లాట్ నం.203 **సరిహద్దులు : - ఉత్తరం:** ఖాళీ, **దక్షిణం:** ఖాళీ, **తూర్పు:** ఖాళీ, **పశ్చిమం:** కారిడార్.

రిజర్వు ధర : రూ.72,00,000/- బయానా : రూ. 7,20,000/- బిడ్ ఇంక్రిమెంట్ : రూ.25,000/-
వేలం తేది: 18-4-2023 వేలం సమయం: ఉ. 11.00 గం. నుండి మ. 12.00 గం. వరకు

4) ఆస్తి ఐడి :
సేల్‌డీడ్ Doc No. 4067/2012 తేది 2-7-2012 ప్రకారం నమోదు కాబడి ఉండి శ్రీ జి. శ్రీనివాస రెడ్డి పేరున కలిగి ఉండి రంగారెడ్డి జిల్లా, బాలానగర్ మండలం, GHMC సర్కిల్ మరియు కూకట్‌పల్లి గ్రామం, సర్వే నం. 88, 89/A, 89/AA మరియు 90/A, శ్రీకృష్ణనగర్ వద్ద గల H.No. 5-3-416/1, 5-3-417 మరియు 5-3-417/1/1 వద్ద 2633.5 చ. గజాల మొత్తం విస్తీర్ణంలో 57 చ గజాల విస్తీర్ణం గల UDS భూమితో సహా 1315 చ అడుగులు (కామన్ ఏరియాలు మరియు కార్ పార్కింగ్‌తో కలిపి) విస్తీర్ణంతో "ఆదిత్యాస్ షైతోరా" రెండవ అంతస్తులోని ఫ్లాట్ నం. 204 కలిగిన నివాస ఫ్లాట్ యావత్తు మరియు **సరిహద్దులు: భూమి సరిహద్దులు : - ఉత్తరం:** 30 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** పొరుగువారి ఆస్తి, **తూర్పు:** శ్రీమాతా రాజేశ్వరి సత్సంగ్, **పశ్చిమం:** రోడ్డు ఫ్లాట్ నం. 204 **సరిహద్దులు : - ఉత్తరం:** ఖాళీ, **దక్షిణం:** ఖాళీ, **తూర్పు:** ఖాళీ, **పశ్చిమం:** కారిడార్ మరియు ఫ్లాట్ నం. 205.

రిజర్వు ధర : రూ.56,00,000/- బయానా : రూ. 5,60,000/- బిడ్ ఇంక్రిమెంట్ : రూ.25,000/-
వేలం తేది: 18-4-2023 వేలం సమయం: ఉ. 11.00 గం. నుండి మ. 12.00 గం. వరకు

5) ఆస్తి ఐడి :
సేల్‌డీడ్ Doc No. 4068/2012 తేది 2-7-2012 ప్రకారం నమోదు కాబడి ఉండి శ్రీ జి. శ్రీనివాస రెడ్డి పేరున కలిగి ఉండి రంగారెడ్డి జిల్లా, బాలానగర్ మండలం, GHMC సర్కిల్ మరియు కూకట్‌పల్లి గ్రామం, సర్వే నం. 88, 89/A, 89/AA మరియు 90/A, శ్రీకృష్ణనగర్ వద్ద గల H.No. 5-3-416/1, 5-3-417 మరియు 5-3-417/1/1 వద్ద 2633.5 చ. గజాల మొత్తం విస్తీర్ణంలో 52 చ గజాల విస్తీర్ణం గల UDS భూమితో సహా 1200 చ అడుగులు (కామన్ ఏరియాలు మరియు కార్ పార్కింగ్‌తో కలిపి) "ఆదిత్యాస్ షైతోరా" రెండవ అంతస్తులోని ఫ్లాట్ నం. 205 కలిగిన నివాస ఫ్లాట్ యావత్తు మరియు **సరిహద్దులు: భూమి సరిహద్దులు : - ఉత్తరం:** 30 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** పొరుగువారి ఆస్తి, **తూర్పు:** శ్రీమాతా రాజేశ్వరి సత్సంగ్, **పశ్చిమం:** రోడ్డు ఫ్లాట్ నం. 205 **సరిహద్దులు : - ఉత్తరం:** కారిడార్, **దక్షిణం:** ఖాళీ, **తూర్పు:** కారిడార్, **పశ్చిమం:** ఖాళీ.

రిజర్వు ధర : రూ.51,00,000/- బయానా : రూ. 5,10,000/- బిడ్ ఇంక్రిమెంట్ : రూ.25,000/-
వేలం తేది: 18-4-2023 వేలం సమయం: ఉ. 11.00 గం. నుండి మ. 12.00 గం. వరకు

6) ఆస్తి ఐడి :
సేల్‌డీడ్ Doc No. 4071/2012 తేది 2-7-2012 ప్రకారం నమోదు కాబడి ఉండి శ్రీ జి. శ్రీనివాస రెడ్డి పేరున కలిగి ఉండి రంగారెడ్డి జిల్లా, బాలానగర్ మండలం, GHMC సర్కిల్ మరియు కూకట్‌పల్లి గ్రామం, సర్వే నం. 88, 89/A, 89/AA మరియు 90/A, శ్రీకృష్ణనగర్ వద్ద గల H.No. 5-3-416/1, 5-3-417 మరియు 5-3-417/1/1 వద్ద 2633.5 చ. గజాల మొత్తం విస్తీర్ణంతో 53 చ గజాల విస్తీర్ణం గల UDS భూమితో సహా 1210 చ అడుగులు (కామన్ ఏరియాలు మరియు కార్ పార్కింగ్‌తో కలిపి) "ఆదిత్యాస్ షైతోరా" రెండవ అంతస్తులోని ఫ్లాట్ నం. 206 కలిగిన నివాస ఫ్లాట్ యావత్తు మరియు **సరిహద్దులు: భూమి సరిహద్దులు : - ఉత్తరం:** 30 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** పొరుగువారి ఆస్తి, **తూర్పు:** శ్రీమాతా రాజేశ్వరి సత్సంగ్, **పశ్చిమం:** రోడ్డు ఫ్లాట్ నం. 206 **సరిహద్దులు : - ఉత్తరం:** స్టెయిర్‌కేస్ మరియు కారిడార్, **దక్షిణం:** ఖాళీ, **తూర్పు:** కారిడార్, **పశ్చిమం:** ఖాళీ.

రిజర్వు ధర : రూ.51,00,000/- బయానా : రూ. 5,10,000/- బిడ్ ఇంక్రిమెంట్ : రూ.25,000/-
వేలం తేది: 18-4-2023 వేలం సమయం: ఉ. 11.00 గం. నుండి మ. 12.00 గం. వరకు

7) ఆస్తి ఐడి :
సేల్‌డీడ్ డాక్యుమెంట్ నం. 4069/2012 తేది 02-07-2012 ప్రకారం నమోదైన శ్రీ జి. శ్రీనివాస రెడ్డి పేరున కలిగి ఉండి రంగారెడ్డి జిల్లా, బాలానగర్ మండలం, కూకట్‌పల్లి గ్రామం మరియు GHMC సర్కిల్, సర్వే నం.88, 89/A, 89/AA, మరియు 90/A, శ్రీ కృష్ణానగర్ వద్ద గల ఇం.నం. 5-3-416/1, 5-3-417 మరియు 5-3-417/1/1 వద్ద 2633.5 చ.గ.ల మొత్తం విస్తీర్ణం గల భూమిలో 54 చ.గ.ల విస్తీర్ణం గల UDS భూమితో పాటు 1230 చ.అ.లు (కామన్ ఏరియాలు మరియు కార్ పార్కింగ్‌తో సహా) విస్తీర్ణం గల "ఆదిత్యాస్ షైతోరా" లోని రెండవ అంతస్తులోని ఫ్లాట్ నం. 207 గల నివాస ఫ్లాట్ యావత్తు. సరిహద్దులు: **భూమి సరిహద్దులు: ఉత్తరం:** 30 అ.ల వెడల్పు రోడ్, **దక్షిణం:** పొరుగువారి ఆస్తి, **తూర్పు:** శ్రీ మాత రాజేశ్వరి సత్సంగ్, **పశ్చిమం:** రోడ్, **ఫ్లాట్ నం. 207 సరిహద్దులు: ఉత్తరం:** స్టెయిర్‌కేస్ మరియు కారిడార్, **దక్షిణం:** ఖాళీ, **తూర్పు:** కారిడార్, **పశ్చిమం:** ఖాళీ.

రిజర్వు ధర: రూ. 52,00,000/- బయానా: రూ. 5,20,000/- బిడ్ ఇంక్రిమెంట్: రూ. 25,000/-
వేలం తేది: 18-04-2023, వేలం సమయం: ఉ॥ 11.00 గం.ల నుండి మ.12.00 గం.ల వరకు

8) ఆస్తి ఐడి :
సేల్‌డీడ్ డాక్యుమెంట్ నం. 4070/2012 తేది 02-07-2012 ప్రకారం నమోదైన శ్రీ జి. శ్రీనివాస రెడ్డి పేరున కలిగి ఉండి రంగారెడ్డి జిల్లా, బాలానగర్ మండలం, కూకట్‌పల్లి గ్రామం మరియు GHMC సర్కిల్, సర్వే నం.88, 89/A, 89/AA, మరియు 90/A, శ్రీ కృష్ణానగర్ వద్ద గల ఇం.నం. 5-3-416/1, 5-3-417 మరియు 5-3-417/1/1 వద్ద 2633.5 చ.గ.ల మొత్తం విస్తీర్ణం గల భూమిలో 53 చ.గ.ల విస్తీర్ణం గల UDS భూమితో పాటు 1225 చ.అ.లు (కామన్ ఏరియాలు మరియు కార్ పార్కింగ్‌తో సహా) విస్తీర్ణం గల "ఆదిత్యాస్ షైతోరా" లోని రెండవ అంతస్తులోని ఫ్లాట్ నం. 208 గల నివాస ఫ్లాట్ యావత్తు. సరిహద్దులు: **భూమి సరిహద్దులు: ఉత్తరం:** 30 అ.ల వెడల్పు రోడ్, **దక్షిణం:** పొరుగువారి ఆస్తి, **తూర్పు:** శ్రీ మాత రాజేశ్వరి సత్సంగ్, **పశ్చిమం:** రోడ్, **ఫ్లాట్ నం. 208 సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ, **దక్షిణం:** స్టెయిర్‌కేస్, **తూర్పు:** కారిడార్, **పశ్చిమం:** ఖాళీ.

రిజర్వు ధర: రూ. 52,00,000/- బయానా: రూ. 5,20,000/- బిడ్ ఇంక్రిమెంట్: రూ. 25,000/-
వేలం తేది: 18-04-2023, వేలం సమయం: ఉ॥ 11.00 గం.ల నుండి మ.12.00 గం.ల వరకు

9) ఆస్తి ఐడి :
సేల్‌డీడ్ డాక్యుమెంట్ నం. 4066/2012 తేది 02-07-2012 ప్రకారం నమోదైన శ్రీ జి. శ్రీనివాస రెడ్డి పేరున కలిగి ఉండి రంగారెడ్డి జిల్లా, బాలానగర్ మండలం, కూకట్‌పల్లి గ్రామం మరియు GHMC సర్కిల్, సర్వే నం.88, 89/A, 89/AA, మరియు 90/A, శ్రీ కృష్ణానగర్ వద్ద గల ఇం.నం. 5-3-416/1, 5-3-417 మరియు 5-3-417/1/1 వద్ద 2633.5 చ.గ.ల మొత్తం విస్తీర్ణం గల భూమిలో 64 చ.గ.ల విస్తీర్ణం గల UDS భూమితో పాటు 1460 చ.అ.లు (కామన్ ఏరియాలు మరియు కార్ పార్కింగ్‌తో సహా) విస్తీర్ణం గల "ఆదిత్యాస్ షైతోరా" లోని రెండవ అంతస్తులోని ఫ్లాట్ నం. 209 గల నివాస ఫ్లాట్ యావత్తు. సరిహద్దులు: **భూమి సరిహద్దులు: ఉత్తరం:** 30 అ.ల వెడల్పు రోడ్, **దక్షిణం:** పొరుగువారి ఆస్తి, **తూర్పు:** శ్రీ మాత రాజేశ్వరి సత్సంగ్, **పశ్చిమం:** రోడ్, **ఫ్లాట్ నం. 209 సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ, **దక్షిణం:** ఖాళీ, **తూర్పు:** కారిడార్, **పశ్చిమం:** ఖాళీ.

రిజర్వు ధర: రూ. 62,00,000/- బయానా: రూ. 6,20,000/- బిడ్ ఇంక్రిమెంట్: రూ. 25,000/-
వేలం తేది: 18-04-2023, వేలం సమయం: ఉ॥ 11.00 గం.ల నుండి మ.12.00 గం.ల వరకు

10) ఆస్తి ఐడి :
సేల్‌డీడ్ డాక్యుమెంట్ నం. 15800/2005 తేది 21-11-2005 ప్రకారం నమోదైన శ్రీ జి. శ్రీనివాస రెడ్డి పేరున కలిగి ఉండి రంగారెడ్డి రిజిస్ట్రేషన్ జిల్లా, మేడ్చల్ సబ్ జిల్లా, రంగారెడ్డి జిల్లా, కుత్బుల్లాపూర్ మండలం మరియు మున్సిపాలిటీ, గాజులరామారం గ్రామం, వైష్ణవినగర్ వద్ద గల సర్వే నం.20/భాగం మరియు 32/భాగంలో 486.66 చ.గ.ల విస్తీర్ణంతో ప్లాట్ నం. 60 కలిగిన ఓపెన్ ల్యాండ్ యావత్తు మరియు సరిహద్దులు: **ఉత్తరం:** ప్లాట్ నం. 59, **దక్షిణం:** ఖాళీ స్థలం, **తూర్పు:** ప్లాట్ నం.లు 53 & 54, **పశ్చిమం:** 40' వెడల్పు రోడ్.

రిజర్వు ధర: రూ. 1,65,00,000/- బయానా: రూ. 16,50,000/- బిడ్ ఇంక్రిమెంట్: రూ. 50,000/-
వేలం తేది: 18-04-2023, వేలం సమయం: ఉ॥ 11.00 గం.ల నుండి మ.12.00 గం.ల వరకు

11) ఆస్తి ఐడి :
సేల్‌డీడ్ డాక్యుమెంట్ నం. 15799/2005 తేది 21-11-2005 ప్రకారం నమోదైన శ్రీ జి. శ్రీనివాస రెడ్డి పేరున కలిగి ఉండి రంగారెడ్డి రిజిస్ట్రేషన్ జిల్లా, మేడ్చల్ సబ్ జిల్లా, రంగారెడ్డి జిల్లా, కుత్బుల్లాపూర్ మండలం మరియు మున్సిపాలిటీ, గాజులరామారం గ్రామం, వైష్ణవినగర్ వద్ద గల సర్వే నం.20/భాగం మరియు 32/భాగంలో 533.32.చ.గ.లు లేదా 445.85 చ.మీ.ల మొత్తం విస్తీర్ణంతో 114 & 115 న.లు కలిగిన ఓపెన్ ప్లాట్స్ యావత్తు మరియు సరిహద్దులు: **ఉత్తరం:** 40' వెడల్పు రోడ్, **దక్షిణం:** సర్వే నం. 19, **తూర్పు:** ప్లాట్ నం.116, **పశ్చిమం:** ప్లాట్ నం.113

రిజర్వు ధర: రూ. 1,81,00,000/- బయానా: రూ. 18,10,000/- బిడ్ ఇంక్రిమెంట్: రూ. 50,000/-
వేలం తేది: 18-04-2023, వేలం సమయం: ఉ॥ 11.00 గం.ల నుండి మ.12.00 గం.ల వరకు

12) ఆస్తి ఐడి :
గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ నం. 227/2012 తేది 17-01-2012 ప్రకారం నమోదైన శ్రీ టి. మోహన్ రెడ్డి పేరున కలిగి ఉండి రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, రాయిపోల్ గ్రామం & గ్రామ పంచాయతీ (డ్రీమ్ సిటీ-II) (సాగర్ బ్లాక్)లో (I- ఫేజ్) వద్ద గల సర్వే నం.476 లో 3000 చ.గ.లు లేదా 2508.39. చ.మీ.ల మొత్తం ఏరియాలో 600 చ.గ.ల విస్తీర్ణంతో ఓపెన్ యూనిట్ నం.IP-46 దక్షిణ భాగం మరియు 2400 చ.గ.ల విస్తీర్ణంతో యూనిట్ నం.IP-47 యావత్తు మరియు సరిహద్దులు: **ఉత్తరం:** యూనిట్ నం.IP-46 ఉత్తర భాగం, **దక్షిణం:** 40 అ.వెడల్పు రోడ్, **తూర్పు:** 40 అ.వెడల్పు రోడ్, **పశ్చిమం:** 40 అ.వెడల్పు రోడ్.

రిజర్వు ధర: రూ. 1,40,00,000/- బయానా: రూ. 14,00,000/- బిడ్ ఇంక్రిమెంట్: రూ. 50,000/-
వేలం తేది: 18-04-2023, వేలం సమయం: ఉ॥ 11.00 గం.ల నుండి మ.12.00 గం.ల వరకు

బిడ్ ధరఖాస్తుల స్వీకరణ కొరకు ఆఖరు తేది: 17-4-2023 సా॥ 5.00 గం.లు,
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: 10-4-2023 నుండి 16-4-2023 వరకు ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల మధ్య ముందస్తు అపాయింట్‌మెంట్‌తో

బయానా చెల్లింపు : కాగోరు బిడ్డర్లు ఇ-వేలం ప్రక్రియలో పాల్గొనేందుకు **https://ibapi.in** ఇండియన్ బ్యాంక్స్ ఆక్షన్ ప్రాపర్టీస్ ఇన్ఫర్మేషన్ **(IBAPI)** పోర్టల్ **(https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp)**లో తమంత తాము నమోదు చేసుకోవలసి ఉంటుంది. బిడ్డర్ల రిజిస్ట్రేషన్ సమయం కనీసం మూడు పనిదినములు పడుతుంది కనుక బిడ్డర్లు వేలం తేదికి తగినంత ముందుగా తమంతతాము నమోదు చేసుకోవలెను. కాగోరు బిడ్డర్లు తమ బ్యాంక్ అకౌంట్ ద్వారా IBAPI పోర్టల్‌లో IBAPI వ్యాలెట్‌కు బయానా డిపాజిట్ దాఖలు చేయవలసి ఉంటుంది.

1. ఏదేని స్పష్టీకరణలు లేదా అమ్మకం యొక్క ఇతర నిబంధనలకు సంబంధించి తదుపరి వివరాలు కోసం కాగోరు బిడ్డర్లు **అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్-II హైదరాబాద్-500027, ఫోన్ నం. 040-29807107** వారిని సంప్రదించవచ్చును. బిడ్డర్లు బ్యాంక్ ఆమోదిత రిసొల్యూషన్ ఏజెంట్ మెసర్స్ గుడ్‌విల్ అసోసియేట్స్, సెల్ నం. 9949901281 వారిని కూడా మరియు బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్ MSTC లిమిటెడ్ వారిని వెబ్ పోర్టల్ https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp హెల్ప్ లైన్ నం. +91-033-40645207, 40609118, 40645316, 22831002, 22891401, 22891005, 22901004, 22895064, ఇ-మెయిల్ ఐడి : helpdesk@mstcindia.co.in. ను కూడా ఇ-వేలం తేదికి ముందు సంప్రదించవచ్చును.
2. అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనల కోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ **(a) http://www.sbi.co.in (b) https://ibapi.in** లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి.
3. గమనిక : ఇ-వేలం తేదీకి ముందు పూర్తిగా బకాయిలు తిరిగి చెల్లించకపోతే పైన తెలిపిన తేదీన ఆస్తి ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు సంబంధించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/ గ్యారంటార్లకు ఇది నోటీసుగా కూడా ఉంటుంది.
4. అమ్మకం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద నిర్దేశించిన నియమాలు / నిబంధనలకు లోబడి ఉంటుంది.

తేది: 27-02-2023, ప్రదేశం: హైదరాబాద్ **సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

క్లుప్తంగా

నేడు ఉచిత వైద్య శిబిరం

బంజారాహిల్స్: తెలంగాణ కార్మిక శాఖ గుర్తింపు పొందిన కార్మికుల కోసం ఆదివారం ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫిలింనగర్‌లోని గౌతంనగర్ కమ్యూనిటీ హాల్‌లో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. ఆరోగ్య పరీక్షల కోసం వచ్చే కార్మికులు తమ ఆధార్ కార్డును, లేబర్ గుర్తింపు కార్డును తీసుకొని రావాలన్నారు. అర్హులైన కార్మికులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు నం. 8885604218ను సంప్రదించవచ్చన్నారు.

సీఎంను కలిసిన ఎమ్మెల్యే దానం

బంజారాహిల్స్: ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ శనివారం ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావును ప్రగతి భవన్‌లో కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఖైరతాబాద్ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. అలాగే ఇక్కడ పేదల సౌలభ్యం కోసం...అనుమతించిన జీఓ 58 కోసం దరఖాస్తు సమయాన్ని పొడిగించాలని కోరగా..అందుకు సీఎం సానుకూలంగా స్పందించారని దానం నాగేందర్ పేర్కొన్నారు.

31న దళిత హక్కుల పోరాట సమితి మహాసభ

లిబర్టీ: దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహాసభ ఈ నెల 31న నిర్వహిస్తున్నట్లు సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మార్టిన్ తెలిపారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు మహాసభ నిర్వహిస్తామని ఆయన తెలిపారు. శనివారం ఆయన సమితి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి 500 మందిపైగా ప్రతినిధులు హాజరవుతారని వెల్లడించారు. రాష్ట్రంలో, దేశంలో దళితుల ఎదుర్కొంటున్న సమస్యలు దళితులపై దాడులు ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ చట్టం అమలు, దళిత బంధు పథకం, దళితులకు మూడు ఎకరాల భూమి, కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత దళితులపై జరుగుతున్న దాడులు వంటి అంశాలపై సభలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ఖరారు చేస్తామని మార్టిన్ తెలిపారు. సమావేశంలో సమితి సభ్యులు పాల్గొన్నారు.

పేరుకే పెలికాన్ సిగ్నల్స్!

- పని చేయని బటన్స్
- రోడ్డు దాటేందుకు ఇబ్బంది పడుతున్న పాదచారులు



పంజగుట్ట నిమ్స్ వద్ద పని చేయని బటన్



వాహనాల మధ్య ప్రమాదకరంగా రోడ్డు దాటుతున్న పాదచారులు

బంజారాహిల్స్: రోజురోజుకూ పెరుగుతున్న వాహనాల రద్దీ కారణంగా పాదచారులు రోడ్డు దాటడం కష్టతరమవుతోంది. ముఖ్యంగా ఆస్పత్రులు, కళాశాలలు, పాఠశాలలు, ఆలయాలు, ప్రధాన కూడళ్లలో రోడ్డు దాటాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ముందుకు సాగాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలోనే పాదచారులు తేలికగా రోడ్డు దాటేందుకు వీలుగా అత్యాధునిక సౌకర్యాలతో పలుచోట్ల పెలికాన్ సిగ్నల్స్ ఏర్పాటు చేశారు. అయితే ఇవి నామ మాత్రంగా మారడంతో లక్ష్యానికి అనుగుణంగా పాదచారులకు అందుబాటులో ఉండటం లేదు.

- ◆ పంజగుట్ట ప్రధాన రహదారిలో నిమ్స్ వద్ద ప్రతిరోజూ వేలాది మంది రోడ్డు దాటుతుంటారు. ఇక్కడి బిజీ రోడ్డులో వేగంగా వెళ్లే వాహనాల నడుమ రోడ్డు దాటాలంటే తీవ్ర భయాందోళనకు గురికావాల్సి వస్తోంది.
- ◆ ఈ నేపథ్యంలోనే ఇక్కడ పెలికాన్ సిగ్నల్స్ ఏర్పాటు చేశారు. ఎవరైనా రోడ్డు దాటాలనుకుంటే ఇక్కడ ఏర్పాటు చేసిన బటన్ నొక్కితే పెలికాన్ సిగ్నల్స్‌లో రెడ్‌సిగ్నల్ వస్తుంది. అప్పుడు వాహనాలు ఆగిపోతాయి. ఆ సమయంలోనే పాదచారులు రోడ్డు దాటవచ్చు. ఇందుకోసం కొంత సమయాన్ని కేటాయించారు. అయితే ఎంతో ఉపయోగకరమైన ఈ పథకం సాంకేతిక లోపాల వల్ల నీరుగారిపోతున్నది.
- ◆ ఖైరతాబాద్ ప్రధాన రహదారిలో షాదన్ న్‌కాలేజీ వద్ద కూడా ఇలాంటి పెలికాన్ సిగ్నల్ ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఇదొక్కటే అందుబాటులో ఉంది.
- ◆ ఇక్కడ షాదన్ కాలేజీతో పాటు పాఠశాలలు, డిగ్రీ కళాశాల ఉండటంతో ప్రతిరోజూ వందలాది మంది విద్యార్థులు రోడ్డు దాటాల్సిన పరిస్థితి ఉంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఇక్కడ సిగ్నల్ ఏర్పాటు చేశారు. మీట నొక్కి రోడ్డు దాటేందుకు వీలుగా బటన్ సిస్టమ్ ఏర్పాటు చేశారు. పదేపదే విద్యార్థులు రోడ్డు దాటుతుండటంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతున్న నేపథ్యంలో అందరూ ఒకేసారి రోడ్డు దాటేలా ఈ పెలికాన్ సిగ్నల్స్ ఏర్పాటు చేశారు.
- ◆ పాదచారులు ఎంతో సులువుగా రోడ్డు దాటేందుకు ఉపయుక్తంగా ఉన్న ఈ పెలికాన్ సిస్టమ్ ప్రస్తుతం ఒకట్రెండు చోట్ల మాత్రమే పని చేస్తుండగా చాలా చోట్ల పని చేయడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.
- ◆ నగరంలో గుర్తించిన 50 చోట్ల ఈ పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ప్రణాళికలు రూపొందించారు. షాదన్ కాలేజీ వద్ద ఈ విధానం విజయవంతం కాగా నిమ్స్ వద్ద మాత్రం పట్టుమని పది రోజులు కూడా పని చేయలేదు.
- ◆ ఫలితంగా మిగతా చోట్ల ఏర్పాటు చేయాలా వద్ద అనేదానిపై ట్రాఫిక్ పోలీసులు సందేహంలో పడ్డారు.
- ◆ వాహనదారులు, పాదచారులు మాత్రం మీట నొక్కి రోడ్డుదాటే ఈ విధానాన్ని స్వాగతిస్తుండగా సాంకేతిక లోపాలతో ఇవి పని చేయకుండా పోతున్నాయని సంబంధిత అధికారులు వాపోతున్నారు.
- ◆ పెద్దమ్మ ఆలయం వద్ద కూడా ఇటీవల పెలికాన్ సిగ్నల్స్ ఏర్పాటు చేశారు. ఇక్కడ మీట నొక్కి రోడ్డు దాటే పరికరం చాలా అవసరం కాగా సంబంధిత అధికారులు ఇలాంటి చోట్ల దృష్టి సారించడం లేదు.

ఇలా పని చేస్తాయి

- పెలికాన్ సిస్టమ్‌తో ట్రాఫిక్ పోలీసులు అవసరం లేకుండానే పాదచారులే ఫుట్‌పాత్‌పై ఏర్పాటు చేసిన బటన్‌ను నొక్కగానే ఈ సిగ్నల్స్‌లో ఆరెంజ్ లైట్ అనంతరం గ్రీన్ లైట్ వెలుగుతుంది. అప్పటి వరకు గ్రీన్‌గా ఉన్న సిగ్నల్ రెడ్‌గా మారుతుంది.
- పాదచారులు రోడ్డు దాటేందుకు వీలుగా ఈ గ్రీన్‌లైట్ 15 సెకన్ల పాటు వెలుగుతూ ఉంటుంది. ఈ సమయంలో పాదచారులు రోడ్డు దాటగానే దానంతట అదే సిగ్నల్ గ్రీన్ వైపు వెళ్తుంది. దీంతో అటు వాహనదారులు, ఇటు పాదచారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెళ్లే విధంగా ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని తీసుకొచ్చారు.

పార్టీని మరింత బలోపేతం చేయండి



రేవంత్‌రెడ్డితో కలిసి పాదయాత్రలో పాల్గొన్న రోహిణ్‌రెడ్డి

బంజారాహిల్స్: ఖైరతాబాద్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకూ బలం పుంజుకుంటున్నదని, నేతలు ఇంటింటి ప్రచారంలో ముమ్మరంగా పార్టీ సిద్ధాంతాలను, రాహుల్ గాంధీ సందేశాన్ని తీసుకెళ్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కొనియాడారు. రేవంత్‌రెడ్డి మానకొండూరులో చేస్తున్న హాత్ సే హాత్ జోడో యాత్రలో ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిణ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్‌లో హాత్‌సే హాత్ పాదయాత్ర విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు రేవంత్ రెడ్డి ప్రశంసించారు. ఒకవైపు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి.విజయారెడ్డి, ఇంకోవైపు ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడిగా రోహిణ్‌రెడ్డి ప్రతిరోజూ నియోజక వర్గ నలుమూలలా పర్యటిస్తూ పేదలను కలుసుకుంటూ వారి సమస్యలు తెలుసుకుంటున్నారన్నారు. ఇలాగే ప్రజల్లో తిరుగుతూ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయనీయొద్దు



మాట్లాడుతున్న ఫేకోమత్ క్యాంపెయిన్ ప్రతినిధి మేధ

బంజారాహిల్స్: బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత క్షేత్ర స్థాయిలో చెత్త సేకరించే ఆటో, రిక్షా కార్మికులదేనని ఫేకోమత్ క్యాంపెయిన్ ప్రతినిధి మేధ అన్నారు. శనివారం బంజారాహిల్స్ రోడ్ నం.12లోని సీఎంటీసీ భవనంలో ఆటో, రిక్షా చెత్త సేకరించే కార్మికులు, శానిటేషన్ సూపర్‌వైజర్లకు స్వచ్ఛ సేన సర్కిల్ లెవల్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, క్షేత్ర స్థాయిలో ఎదురవుతున్న సమస్యలను ఆయా కాలనీ, బస్తీ సంక్షేమ సంఘాలతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్కిల్-18 డీఎంసీ రజినీకాంత్‌రెడ్డి, ఏఎంహెచ్‌ఓ డాక్టర్ ప్రవీణ, శివానంద్, ఖయ్యూం, సుష్మా తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌లోకి హోండా న్యూ సిటీ ఈ కార్



లక్డీకాపూల్: హోండా కార్స్ ఇప్పుడు న్యూ సిటీ (పెట్రోల్), న్యూ సిటీ ఈ కార్లను అందుబాటులోకి తీసుకువచ్చింది. సేఫ్ డ్రైవింగ్‌కు అనుకూలంగానే కాకుండా అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెంట్ సిస్టమ్ సదుపాయంతో ఈ కార్ వచ్చిందని హోండా కార్ సీఈఓ టకుయా సుమురి తెలిపారు. అంతే కాకుండా పలు సరికొత్త ఫీచర్స్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. హోండా కార్ ప్రియులకు ఈ న్యూ సిటీ కారు ఎంతో ఆకట్టుకుంటుందన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

శ్రీనగర్‌కాలనీ: మహిళలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. ఎర్రగడ్డ డివిజన్ జనప్రియ ఒవైసీ గ్రౌండ్స్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, బీఆర్ఎస్ మహిళాభివృద్ధికి చేసిన పనులను వివరించారు. పలువురు మహిళలు, మహిళా కానిస్టేబుళ్లను సత్కరించి కానుకలను అందించారు. కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ డి. సంజీవ, సెక్రటరీ షరీఫ్ ఖురేషి, పల్లవియాదవ్, కల్యాణి, గంట మల్లేష్ పాల్గొన్నారు.



మహిళా కానిస్టేబుల్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్యే

షాదీముబారక్ చెక్కుల పంపిణీ

బంజారాహిల్స్: సామాన్య మధ్య తరగతి ప్రజలు తమ ఆడపిల్లల వివాహాలను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి పథకాలను ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తున్నారని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. శనివారం జూబ్లీహిల్స్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అర్హులైన లబ్ధిదారులకు ఈ పథకాల కింద మంజూరైన చెక్కులను స్థానిక కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్‌తో కలిసి పంపిణీ చేశారు. దేశంలోనే ఇలాంటి బృహత్తర పథకం అమలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు. పేద ప్రజలకు కేసీఆర్ పెద్ద దిక్కుగా ఉంటున్నారన్నారు.

వీధి కుక్కల నియంత్రణ కమిటీ సభ్యుడిగా సీఎన్ రెడ్డి

రహమత్‌నగర్: జీహెచ్ఎంసీ వీధి కుక్కల నియంత్రణ ఉన్నత స్థాయి కమిటీ సభ్యుడిగా రహమత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. నగరంలో కుక్కల నియంత్రణ, జనం కుక్క కాటుకు గురి కాకుండా తీసుకోవాల్సిన చర్యపై ఈ కమిటీ చర్చించి ప్రభుత్వానికి నివేదిక ఇస్తుందని సీఎన్ రెడ్డి తెలిపారు.

ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో రాణించిన క్రీడాకారులు

సాక్షి,సిటీబ్యూరో: జూబ్లీహిల్స్ ఇంటర్నేషనల్ సెంటర్‌లోని స్పోర్ట్స్ కాంప్లెక్స్ వేదికగా నిర్వహిస్తున్న 13వ హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ (లింగమనేని లక్ష్మీ మెమోరియల్ కప్) లో క్రీడాకారులు అత్యుత్తమ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. 13వ హెచ్‌ఓటీఏ టోర్నీలో దేశవ్యాప్తంగా 390 మంది క్రీడాకారులు పోటీపడుతున్నారు. ఇందులో భాగంగా మెన్స్ సింగిల్స్ (30)లో అంకేష్ భార్గవ్-సాయినాథ్ 8-0, ఈశ్వర్ సాయి-జయేష్ 8-3, మెన్స్ సింగిల్స్ (40)లో బోస్ కిరణ్-చంద్రశేఖర్ 8-3, అశ్విన్ కుమార్-జహంగీర్ 8-3 మెన్స్ సింగిల్స్ (50)లో నీలకంఠ్-సుధాకర్ 8-1 మెన్స్ సింగిల్స్ (60)లో మెహర్‌ప్రకాష్-సత్య 8-0 మెన్స్‌సింగిల్స్ (70)లో గజపతి-క్రిష్ణ కుమార్ 8-4 ఉమెన్స్ సింగిల్స్‌లో సౌమ్య నాయుడు-ప్రాణహిత 8-0, గాయత్రి-ప్రశాంతిలు 8-2తో రాణించారు. డబుల్స్‌లో జానకి-ఉన్నతి, సౌమ్య నాయుడు-నీలిమ అగర్వాల్‌లు రాణించారు.

'బలగం' కథ నాదే..

పంజగుట్ట: దిల్ రాజు కుమార్తె నిర్మించిన బలగం సినిమా కథ తనదేనని, అయితే తన అనుమతి తీసుకోకుండానే తాను రాసిన కథతో సినిమా తీశారని, టైటిల్స్‌లో కనీసం తన పేరు కూడా వేయలేదని పాత్రికేయుడు గడ్డం సతీష్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, తన తాత మరణాంతరం జరిగిన కార్యక్రమాల ఆధారంగా తాను 2011లో కథ రాసుకున్నానని, అది 2014 డిసెంబర్ 14న ఓ తెలుగు దినపత్రికలో'పచ్చికి..' పేరుతో ప్రచురితమైందన్నారు. కాగా ఇటీవల వచ్చిన బలగం చిత్రం తెలంగాణ యాసలో వచ్చిందని తెలిసి, రివ్యూ రాద్దామనే ఆలోచనతో ప్రీమియం షోకు వెళ్లగా సినిమా మొత్తం తన పచ్చికి కథే ఉండటం చూసి ఆశ్చర్యం వేసిందన్నారు.

కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలి



బంజారాహిల్స్: వీధి కుక్కల పట్ల పాఠశాల విద్యార్థుల అప్రమత్తంగా ఉండాలని ఎంటమాలజీ అధికారులు సూచించారు. వీధి కుక్కలపై అవగాహన కల్పించే కార్యక్రమాల్లో భాగంగా శనివారం బంజారాహిల్స్ రోడ్ నం. 12 ఎన్బీ నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో ఎంటమాలజీ అధికారులు, సిబ్బంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. వీధి కుక్కల నుంచి రక్షణ పొందే విధానాలపై ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు.

బీఆర్ఎస్ ప్రజలను మోసం చేస్తోంది: బీజేపీ



నిరసన తెలుపుతున్న బీజేపీ నేతలు

శ్రీనగర్‌కాలనీ: ఇచ్చిన హామీలను మరిచి, మాటల గారడీతో బీఆర్ఎస్ పార్టీ ప్రజలను మోసం చేస్తోందని బీజేపీ నేతలు దుయ్యబట్టారు. శనివారం యూసుఫ్‌గూడ బస్తీలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ సీనియర్ నేత కుంబాల గంగరాజు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చలేదని, ప్రజా సమస్యలను మరిచిందని రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నేతలు కృష్ణగౌడ్, లంకల దీపక్‌రెడ్డి, డాక్టర్ పద్మ వీరపనేని, ప్రేమ్‌కుమార్, బంగారు ప్రశాంత్, విజయ్ పాల్గొన్నారు.

'కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్' ఉపాధ్యక్షుడిగా సింహం



బంజారాహిల్స్: ఆలిండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్‌రైట్స్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఉపాధ్యక్షుడిగా బంజారాహిల్స్ ఇందిరానగర్ బస్తీ నేత ధాత్రిక సింహం నియమితులయ్యారు. ఈ మేరకు కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ సురేష్‌కుమార్ నియామక పత్రాన్ని అందజేశారు. ప్రజల హక్కుల పరిరక్షణ, అవినీతి లేని సమాజం కోసం ఆలిండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్‌రైట్స్ సంస్థ పని చేస్తోందని, వీటిపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా సింహం తెలిపారు.

భర్తను శిక్షించాలని మృతురాలి బంధువుల ఆందోళన



కార్తీక మృతదేహం వద్ద బైఠాయించిన బంధువులు

పంజగుట్ట: అనుమానాస్పద స్థితిలో శుక్రవారం మృతి చెందిన వివాహిత కార్తీక మృతదేహం వద్ద ఆమె పుట్టింటి తరపు బంధువులు శనివారం ఆందోళన నిర్వహించారు. కార్తీక మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఎంఎస్ మక్తాలోని కార్తీక భర్త జగదీష్ కామ్లేకర్ ఇంటికి మధ్యాహ్నం చేరుకున్న మృతురాలి సోదరుడు, ఇతర బంధువులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ అతడిని చితకబాదారు. పెళ్లి సమయంలో ఇచ్చిన కానుకలతో పాటు కాచిగూడలోని ఇల్లు, ఎంఎస్ మక్తాలోని ఇల్లు తిరిగి తమకు ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వారిని సముదాయించి అంతిమ సంస్కారాలు చేయించారు. ఇదిలా ఉండగా, కార్తీక సోదరుడు విక్రమ్ రాజ్ మాట్లాడుతూ .. 2006 ఫిబ్రవరి 1వ తేదీన తన మేనత్త కొడుకైన జగదీష్‌కు సోదరి కార్తీకను ఇచ్చి పెళ్లి జరిపించారని చెప్పాడు. పెళ్లైనప్పటి నుంచి తన సోదరికి అత్తింటి వేధింపులు మొదలయ్యాయని అన్నారు. గత 17 ఏళ్లలో ఒక్కసారి కూడా కార్తీకను తమ ఇంటికి పంపలేదన్నారు. గత నెల 27న వేరేవారితో ఫోన్ చేయించి మీ సోదరికి చాలా సీరియస్‌గా ఉందని, డక్కన్ ఆసుపత్రిలో ఉందని చెప్పారన్నారు. ఆసుపత్రి వైద్యులను ఆరా తీస్తే చాతీపై దాడి చేసినట్టు ఉందని చెప్పారన్నారు. తన సోదరి మృతికి కారణమైన భర్త జగదీష్, ఇతర కుటుంబసభ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశాడు.

అమ్మ ప్రేమ ఎంతో గొప్పది



పాల్గొన్న మాతృదేవోభవ సంస్థ జాతీయ అధ్యక్షుడు కేబీ శ్రీధర్

లిబర్టీ: సృష్టిలో తల్లిని మించిన దైవం లేదని మాతృదేవోభవ సంస్థ జాతీయ అధ్యక్షుడు కేబీ శ్రీధర్ అన్నారు. శనివారం లిబర్టీ ప్లాజా వద్ద ఉన్న మాతృదేవోభవ సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అమ్మ ప్రేమ ఎంతో గొప్పదని, కుటుంబ వ్యవస్థలో అమ్మ నిర్వహిస్తున్న పాత్ర అమోఘమని గుర్తు చేశారు. నేటి ఆధునిక సమాజంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థలో అనేక సమస్యలు వస్తుండటంతో కుటుంబ వ్యవస్థ చీలిపోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. భారతీయ వ్యవస్థ గొప్పదని అందు లో కుటుంబ వ్యవస్థకు మంచి పేరు ఉందన్నారు. కుటుంబ వ్యవస్థ కలకాలం ఉండేలా మానవాళిలో నైతిక విలువలు, మానవత విలువలు పెంపొందించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

మైనర్లు వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు: ఏసీపీ

రహమత్‌నగర్: మైనర్లు వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. వాహనాల తనిఖీల్లో మైనర్లు పట్టుబడితే పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులను సైతం బాధ్యులు చేస్తామని ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ జి.శంకర్‌రాజు స్పష్టం చేశారు. శ్రీరాంనగర్ విస్‌డమ్ హైస్కూల్లో శనివారం నిర్వహించిన ట్రాఫిక్ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని సూచించారు. రహదారులు దాటేటప్పుడు జీబ్రాలైన్స్‌లోనే దాటాలని విద్యార్థులకు ఏసీపీ సూచించారు. స్కూల్ వాహనాల డ్రైవర్లు తాగి డ్రైవింగ్ చేస్తుంటే పోలీసులకు లేదా పాఠశాల యాజమాన్యానికి తెలియజేయాలని అన్నారు. ఎస్ఆర్ నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సురేష్, ఎస్ఐలు విజయానందం, కాంతరావు, బేగంపేట టీటీఐ ఎస్సైజ్యోతి, హెచ్‌సీ పద్మావతి, వాహేద్, చిరంజీవి, విస్‌డమ్ స్కూల్ కరస్పాండెంట్ ఆగస్టీన్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ సైన్స్ కళాశాలలో...

ఖైరతాబాద్: సైఫాబాద్‌లోని కమ్యూనిటీ సైన్స్ కళాశాలలోని విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్, సైఫాబాద్ ట్రాఫిక్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ శంకర్‌రాజు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. సెల్‌ఫోన్ డ్రైవింగ్, ట్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ వల్ల వచ్చే అనర్థాలను తెలియజేశారు. అసోసియేట్ డీన్ డి.రత్నకుమారి, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ జి.ప్రియ, ఎస్ఐ జ్యోతి, పద్మావతి పాల్గొన్నారు.



కమ్యూనిటీ సైన్స్ కళాశాల విద్యార్థులతో ఏసీపీ శంకర్‌రాజు తదితరులు

క్లుప్తంగా...

'అపాచీ' మరో 100 మిలియన్ డాలర్లు

10 వేల ఉద్యోగాల కల్పన



(విశాఖపట్నం లోని గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ ప్రాంగణం నుంచి సాక్షి ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటుతో రాష్ట్రంలో మరిన్ని పెట్టుబడులు పెట్టనున్నట్లు అపాచీ ఇండియా డైరెక్టర్ సెర్గియో లీ వెల్లడించారు. మరో 100 మిలియన్ డాలర్ల పెట్టుబడుల కోసం రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. తద్వారా 10 వేల ఉద్యోగాలను కల్పించనున్నట్లు చెప్పారు. శనివారం గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అపాచీకి చైనా, భారత్, వియత్నాంలో ప్లాంట్లు ఉండగా ఆంధ్రప్రదేశ్ ప్లాంటే అతి పెద్దదని వివరించారు. ఏపీలో ప్లాంట్‌పై ఇప్పటిదాకా 100 మిలియన్ డాలర్లు వెచ్చించినట్లు చెప్పారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అత్యంత తక్కువ వ్యవధిలోనే తమకు అనుమతులు లభించినట్లు గుర్తు చేసుకున్నారు. సింగిల్ విండో క్లియరెన్స్‌తో పాటు సంస్థ ఏర్పాటుకు అవసరమైన అన్ని రకాల తోడ్పాటును ప్రభుత్వం అందించిందన్నారు. వైఎస్సార్ దార్శనికతను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కొనసాగిస్తోందని ప్రశంసించారు.

ఆరోగ్య రంగంలో ఆదర్శ రాష్ట్రం

డాక్టర్ రెడ్డీస్ చైర్మన్ సతీష్‌రెడ్డి



హెల్త్‌కేర్ విభాగంలో దేశానికి ఆదర్శంగా నిలిచే సామర్థ్యం ఆంధ్రప్రదేశ్‌కు ఉందని ఔషధ రంగ దిగ్గజం డాక్టర్ రెడ్డీస్ ల్యాబరేటరీస్ చైర్మన్ సతీష్ రెడ్డి పేర్కొన్నారు. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పలు సానుకూలాంశాలతో పెట్టుబడులకు ఏపీ అత్యుత్తమ గమ్యస్థానంగా నిలుస్తోందని చెప్పారు. పారిశ్రామికంగానే కాకుండా రాష్ట్రం సామాజికంగా పురోగమించడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి జగన్ నాయకత్వంలో రాష్ట్రం వివిధ రంగాల్లో పటిష్టంగా ముందుకెళుతోందని ప్రశంసించారు. లైఫ్ సైన్సెస్ (జీవ శాస్త్రాలు) రంగంలో భారత్‌కు అపార వ్యాపార అవకాశాలున్నాయని సతీష్‌రెడ్డి తెలిపారు. మెడ్‌టెక్ జోన్‌తో మరిన్ని పెట్టుబడుల రాకకు అవకాశాలున్నాయని 'సాక్షి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

పెట్టుబడుల సదస్సు సూపర్ హిట్

దేశ పారిశ్రామిక దిక్సూచి ఏపీ అంటూ కార్పొరేట్ దిగ్గజాల ప్రశంసలు

- రెండు రోజుల్లో రూ.13.41 లక్షల కోట్ల పెట్టుబడులు
- 378 ఒప్పందాల ద్వారా 6.09 లక్షల మందికి ఉపాధి
- రెండవ రోజు రూ.3,841 కోట్ల విలువైన 14 యూనిట్లు ప్రారంభం
- ఒప్పందాలను వాస్తవ రూపంలోకి తేవడానికి సీఎస్ అధ్యక్షతన కమిటీ

విశాఖ జీఐఎస్ వేదిక నుంచి సాక్షి ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లోని అపారమైన అవకాశాలను వివరిస్తూ 'అడ్వాంటేజ్ ఏపీ'పేరుతో విశాఖపట్నంలో నిర్వహించిన రెండు రోజుల గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ సూపర్ హిట్ అయ్యింది. దేశ, అంతర్జాతీయ కార్పొరేట్ దిగ్గజాలు ఒకే వేదికపైకి రావడమే కాకుండా రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా భారీ పెట్టుబడులను పెడుతూ ఒప్పందాలు చేసుకున్నారు. రెండు రోజుల సమావేశాలకు రిలయన్స్ గ్రూపు చైర్మన్ ముఖేష్ అంబానీతో పాటు కరణ్ అదానీ, జిందాల్, భంగర్, ఒబెరాయ్, భజాంకా, దాల్మియా, మిట్టల్, జీఎంరావు, కృష్ణ ఎల్లా, అపోలో ప్రీతారెడ్డి, సతీష్ రెడ్డి, బీవీఆర్ మోహన్ రెడ్డి, మషాహిరో యమాగుచి, టెస్లా కోఫౌండర్ మార్టిన్ ఎబర్‌హార్డ్ వంటి 30కిపైగా కార్పొరేట్ దిగ్గజాలు హాజరయ్యారు. అంబానీ మొదలు రాష్ట్రంలోని పారిశ్రామికవేత్త వరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను మెచ్చుకోవడమే కాకుండా అందులో భాగస్వామ్యమవుతామంటూ ప్రకటించారు. ఈ రెండు రోజుల సమావేశాల్లో 20 రంగాల నుంచి రూ.13,41,734 కోట్ల విలువైన పెట్టుబడుల ఒప్పందాలు కుదిరాయి. 378 ఒప్పందాల ద్వారా రాష్ట్ర యువతకు ప్రత్యక్షంగా 6,09,868 ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. గత ప్రభుత్వాల వలే ప్రచారం కోసం ఒప్పందాలు కుదుర్చుకొని వదిలేయకుండా వాటిని తక్షణం అమల్లోకి తీసుకువచ్చే విధంగా ముఖ్యమంత్రి.. సీఎస్ అధ్యక్షతన ఒప్పందాల పర్యవేక్షణ కమిటీ వేశారు. ఈ కమిటీ ప్రతి వారం సమావేశమై ఒప్పందాల అమలు తీరు, అనుమతుల మంజూరు వంటి అంశాలను పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకుంటుందని సీఎం ప్రకటించడంపై పారిశ్రామికవేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అర్థవంతమైన చర్చలు

ఈ సమావేశాల సందర్భంగా 15 రంగాలపై అర్థవంతమైన చర్చలు జరిగాయి. ఇందులో ఆయా రంగాలకు చెందిన 100 మందికిపైగా ప్రముఖ నిపుణులు పాల్గొని చర్చించారు. పలు దేశాల్లో ఉన్న పరస్పర పెట్టుబడుల అవకాశాలపై వియత్నాం, నెదర్లాండ్స్, యూఏఈ, వెస్టర్న్ ఆస్ట్రేలియా దేశాలతో కంట్రీ సెషన్స్ జరిగాయి. పలు దేశాలకు చెందిన ప్రతినిధులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో వివిధ అంశాలపై చర్చలు జరిపారు. రాష్ట్రంలోని పెట్టుబడులు, ఉత్పత్తులు, ప్రభుత్వం చేపట్టిన వివిధ ప్రాజెక్టుల నిర్మాణాన్ని కళ్లకు కట్టినట్లు చూపించేలా 137 స్టాల్స్‌తో ఏర్పాటు చేసిన పారిశ్రామిక ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ముఖ్యంగా ఒక జిల్లా ఒక ఉత్పత్తి పేరుతో జిల్లాల వారీగా ఎగుమతులను ప్రోత్సహిస్తున్న ఉత్పత్తుల స్టాల్ విశేషంగా ఆకర్షించింది. 25 దేశాల నుంచి 46 మంది రాయబారులతో పాటు మొత్తం 14,000కు పైగా ప్రతినిధులు హాజరయ్యారు.

14 యూనిట్లు ప్రారంభం

మరిన్ని వివరాలకు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి

రాష్ట్రంలో వాణిజ్యపరంగా ఉత్పత్తికి సిద్ధమైన 14 యూనిట్లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, శరబానంద సోనావాల్ సమక్షంలో వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ యూనిట్ల ప్రారంభం ద్వారా రూ.3,841 కోట్ల పెట్టుబడులు వాస్తవరూపంలోకి రావడమే కాకుండా 9,108 మందికి ఉపాధి లభించనుంది. క్లింబెర్లీ క్లార్క్, బ్లూస్టార్, అంబర్, హావెల్స్, ఎక్సలెంట్ ఫార్మా, ఎన్‌జీసీ టాన్స్‌మిషన్స్, చార్ట్ ఇండస్ట్రీస్, లారస్ ల్యాబ్, అమరా లైఫ్, శారదా ఫెర్రో అల్లాయిస్, విన్‌విన్ స్పెషాలిటీ, ఏవోవీ ఆగ్రో ఫుడ్స్, ఎస్‌హెచ్ ఫుడ్, అవేరా కంపెనీలున్నాయి.

'దివీస్' మరో రెండు ప్లాంట్లు

సుమారు రూ.1,500 కోట్ల పెట్టుబడి



ఫార్మా దిగ్గజం దివీస్ ల్యాబొరేటరీస్ ఆంధ్రప్రదేశ్‌లో మరో రెండు యూనిట్లు నెలకొల్పనుంది. ఇందుకు దాదాపు రూ.1,480 కోట్లు వెచ్చిస్తోంది. ఇప్పటికే రూ.780 కోట్ల ప్రతిపాదన ఆమోదం పొందగా కొత్తగా మరో రూ.700 కోట్ల ప్రతిపాదనలకు సంబంధించి ఒప్పందం కుదుర్చుకుంది. దీంతో అదనంగా 22 వేల ఉద్యోగాల కల్పన జరుగుతుందని దివీస్ వైస్ ప్రెసిడెంట్ మధుబాబు వెల్లడించారు. కాకినాడలో రెండో దశ కింద ఒక యూనిట్, కృష్ణపట్నం దగ్గర మరొక దివీస్ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇవి ఎగుమతి ఆధారిత యూనిట్లుగా (ఈవోయూ) ఉంటాయని వివరించారు. కొన్ని సమస్యల వల్ల కాకినాడ యూనిట్ పనులు గతంలో ముందుకు సాగలేదని, అవి పరిష్కారం కావడంతో రెండో దశ పనులు చేపట్టడానికి మార్గం సుగమమైందని చెప్పారు. మిగతా ప్రక్రియ పూర్తయితే రెండేళ్లలోగా ఇది అందుబాటులోకి వస్తుందని తెలిపారు.



హెటిరో గ్రూప్ ఎండీ డాక్టర్ బండి వంశీ కృష్ణకు జ్ఞాపికను అందజేస్తున్న కిషన్ రెడ్డి, సీఎం జగన్

రెండేళ్లలో రూ. రెండు వేల కోట్లు

భారత్‌ను ఫార్మా స్యూటికల్ రంగంలో భాగస్వామిగా చేసుకునేందుకు అనేక దేశాలు పోటీ పడుతున్నాయి. ఇది ఆంధ్రప్రదేశ్‌కు ఎంతో ఉపయుక్తంగా మారనుంది. ఇప్పటికే ఫార్మా రంగంలో ఏపీ తనదైన ముద్ర వేసింది. రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, చూపిస్తున్న చొరవ, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారం కారణంగా ఏపీ వైపు చూస్తున్నాం. రాబోయే రెండేళ్లలో ఏపీలో రూ.2 వేల కోట్లు పెట్టుబడులు పెడతాం. దీని ద్వారా కనీసం 3,000 మందికి ఉపాధి లభిస్తుంది.

– వంశీకృష్ణ బండి, హెటిరో గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఎండీ

మహిళా సాధికారతపై మరింత దృష్టి: సుచిత్రా ఎల్లా



మహిళా వ్యాపారవేత్తల సాధికారతపై భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) మరింతగా దృష్టి పెడుతోందని భారత్ బయోటిక్ ఎండీ, సీఐఐ సదరన్ రీజియన్ చైర్‌పర్సన్ సుచిత్రా ఎల్లా తెలిపారు. ఇందుకోసం మరిన్ని సీఐఐ చాప్టర్లను ఏర్పాటు చేయనున్నట్లు ఆమె వివరించారు. శనివారం గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమిట్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఆమె ఈ విషయాలు చెప్పారు. స్వల్ప వ్యవధిలోనే ఆంధ్రప్రదేశ్ వివిధ రంగాల్లో అత్యంత వేగవంతమైన అభివృద్ధి సాధిస్తోందని సుచిత్రా ఎల్లా తెలిపారు. ఈ నేపథ్యంలో పలు అంతర్జాతీయ కంపెనీలు రాష్ట్రం వైపు చూస్తున్నాయని పేర్కొన్నారు. సమ్మిళిత అభివృద్ధి సాధన దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని అభినందించారు. ఏపీలో పారిశ్రామిక ప్రగతికి సీఐఐ నుంచి పూర్తిస్థాయిలో తోడ్పాటు అందిస్తామని సుచిత్రా ఎల్లా చెప్పారు.

పారిశ్రామిక హబ్‌గా ఏపీ

రాష్ట్రం పెట్టుబడులకు ఆకర్షణీయ గమ్యస్థానం

- జీఐఎస్ ముగింపు సమావేశంలో సీఎం వైఎస్ జగన్



విశాఖ జీఐఎస్ ప్రాంగణం నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడుల హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని, ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులకు రాష్ట్రాన్ని ఆకర్షణీయ గమ్యస్థానంగా నిలుపుతామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో పెట్టుబడుల వృద్ధికి కృతనిశ్చయంతో ఉన్న తమ ప్రభుత్వం.. అందుకు అవసరమైన మౌలిక వసతులు, ఇతర సదుపాయాలు కల్పిస్తుందని పారిశ్రామికవేత్తలకు భరోసా నిచ్చారు. కరోనా ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని మూడున్నరేళ్లలో ఆర్థికాభివృద్ధి సాధించడం తమ ప్రభుత్వ ఘనత అని చెప్పారు. కీలక సమయంలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో కుదిరిన 378 ఒప్పందాలతో రాష్ట్రానికి రూ.13.41 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయని వెల్లడించారు. తద్వారా రాష్ట్రంలో 6.09 లక్షల మందికి ఉద్యోగాలు లభించనుండటం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. సమ్మిట్‌లో కుదిరిన ఒప్పందాల మేరకు పరిశ్రమలను స్థాపించేలా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంతో ఓ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. 'గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్–2023'రెండవ రోజు శనివారం ముగింపు సమావేశంలో దేశీయ, అంతర్జాతీయ అగ్రశ్రేణి పారిశ్రామికవేత్తను ఉద్దేశించి మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే..

- అత్యంత కీలక సమయంలో ఈ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌ను నిర్వహించాం. దేశ, విదేశీ పారిశ్రామికవేత్తల పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్‌ను అనుకూల గమ్యస్థానంగా నిలపడంలో ఈ సమ్మిట్ విజయం సాధించింది.
- ఆటోమొబైల్, ఈవీ సెక్టార్, హెల్త్ కేర్, మెడికల్ ఎక్విప్‌మెంట్, రెన్యూవబుల్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా, అగ్రి ప్రాసెసింగ్, టూరిజం తదితర రంగాల్లో పెట్టుబడులకు రాష్ట్రంలో ఉన్న అపార అవకాశాలను సదస్సులో విశదీకరించారు. మరిన్ని రంగాల్లో మరిన్ని పెట్టుబడులకు అవకాశాలను అన్వేషించేందుకు యూఏఈ, నెదర్లాండ్స్, వియత్నాం, వెస్ట్రన్ ఆస్ట్రేలియాలను భాగస్వాములుగా చేసుకుని మరో నాలుగు సెషన్లు కూడా నిర్వహించాం.
- రెండు రోజుల సదస్సులో రూ.13,41,734 కోట్ల విలువైన పెట్టుబడులతో 378 ఎంఓయూలు కుదిరాయి. వీటి వల్ల మొత్తం 6,09,868 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి.
- ఐటీ, ఐటీ ఆధారిత రంగాలకు సంబంధించి 82 ఒప్పందాలు చేసుకున్నాం. వీటి విలువ రూ.73,819 కోట్లు. దాంతో 1,40,002 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. రెండో రోజు సదస్సులో భాగంగా రూ.1.56 లక్షల కోట్ల పెట్టుబడులతో 286 ఎంఓయూలు చేసుకున్నాం. వీటి ద్వారా సుమారు 2.09 లక్షల మందికి పైగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.
- పరిశ్రమలు స్థాపించేలా పర్యవేక్షించేందుకు ఓ కమిటీని ఏర్పాటు చేస్తున్నాం. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఏర్పాటు చేసే ఈ కమిటీలో ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ ప్రతి వారం సమావేశమై ఈ సదస్సులో కుదిరిన ఎంఓయూల అమలు దిశగా చర్యలు తీసుకుంటుంది.
- రూ.3,841 కోట్లతో స్థాపించిన 14 పారిశ్రామిక యూనిట్లను ఈ సమ్మిట్ వేదిక నుంచి ప్రారంభించాం. వాటితో 9,108 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. కింబర్లే క్లార్క్, బ్లూస్టార్, క్లెమాటిక్, లారస్ ల్యాబ్, హేవెల్స్ ఇండియా, శారదా మెటల్స్, అల్లాయిస్ తదితర కంపెనీలు ఈ పెట్టుబడులు పెట్టాయి.

ఫార్మా, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఏపీకి అపార అవకాశాలు

కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి



(విశాఖపట్నంలోని గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ ప్రాంగణం నుంచి సాక్షి ప్రతినిధి): ఆత్మనిర్భర్ భారత్ విధానంలో భాగంగా కేంద్రం 14 కీలక రంగాల్లో ఉత్పాదకత ఆధారిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకాలను అమలు చేస్తోందని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి తెలిపారు. మొబైల్స్, ఎలక్ట్రానిక్స్, ఫార్మా, ఆహార ఉత్పత్తులు, వైద్య పరికరాలు మొదలైనవి వీటిలో ఉన్నాయని చెప్పారు. శనివారం గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌కి ఉన్న సానుకూలతల దృష్ట్యా మెరైన్ ఉత్పత్తులు, ఔషధాలు, ఎలక్ట్రానిక్స్, పెట్రోలియం, ఇంజినీరింగ్ ఉత్పత్తులు మొదలైన విభాగాల్లో వృద్ధి చెందడానికి రాష్ట్రానికి పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని మంత్రి చెప్పారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్రం పూర్తి తోడ్పాటునందిస్తుందని తెలిపారు. కేంద్రం, రాష్ట్రం కలిసి పనిచేయడం ద్వారా అభివృద్ధిలో ఏపీ కొత్త గరిష్ట స్థాయిలను చేరుతుందని వివరించారు. పెట్టుబడులను ఆకర్షించడంలో, మౌలిక సదుపాయాల కల్పనలో రాష్ట్రాలు ఒకదానితో మరొకటి పోటీ పడుతున్న నేపథ్యంలో ఈ తరహా సహకారం కీలకంగా ఉంటుందన్నారు.

నగర వార్తలు

స్టడీ సర్కిల్ విద్యార్థుల సమ్మె విరమణ

డిమాండ్లను అంగీకరించిన కమిషనర్ యోగితారాణా



స్టడీ సర్కిల్ విద్యార్థులతో మాట్లాడుతున్న అధికారులు


బంజారాహిల్స్: రెండు రోజులుగా సమస్యల సాధన కోసం నిద్రాహారాలు మాని ఆందోళన చేస్తున్న బంజారాహిల్స్‌లోని టీఎస్ స్టడీ సర్కిల్ విద్యార్థుల డిమాండ్లను తెలంగాణ ఎస్సీ స్టడి సర్కిల్స్ వైస్ ప్రెసిడెంట్ అండ్ కమిషనర్ యోగితారాణా అంగీకరించారు. దీంతో విద్యార్థులు శనివారం మధ్యాహ్నం తమ సమ్మెను విరమిస్తున్నట్లు ప్రకటించారు. సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం ఉదయం నుంచి స్టడీ సర్కిల్‌లో పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న 250 మంది విద్యార్థులు ఆందోళన బాటపట్టారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులతో పోటీ పరీక్షలకు తమను సన్నద్ధం చేయాలని సిలబస్ పూర్తయ్యేదాకా గడువు పెంచాలని బుక్‌ఫండ్, స్టైఫండ్ ఇవ్వాలనే డిమాండ్లతో స్టడీ సర్కిల్ ఆవరణలో ఆందోళన చేపట్టారు. స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీధర్ విద్యార్థులకు నచ్చజెప్పేందుకు యత్నించినా వారు శాంతించలేదు. స్వయంగా కమిషనర్ యోగితారాణా స్టడీ సర్కిల్‌కు వచ్చి తమ గోడు వినాలంటూ భీష్మించుకొని బైఠాయించారు. దీంతో గతంలో ఇక్కడ డైరెక్టర్‌గా పని చేసిన వేణుగోపాల్ శనివారం మధ్యాహ్నం విద్యార్థులతో మాట్లాడి కమిషనర్ సూచనల మేరకు రాజశేఖర్, ఆశాలత, శేఖర్, ప్రశాంత్, భార్గవ్, సుమేధ తదితర విద్యార్థుల బృందాన్ని యోగితారాణా వద్దకు తీసుకెళ్లారు. వీరి సమస్యలను కూలంకషంగా విన్న ఆమె అన్ని డిమాండ్లను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రిలిమ్స్‌కు ముందే ప్రిలిమ్స్ సిలబస్ పూర్తి చేయాలని, ఆ తర్వాత అకామిడేషన్‌తో కూడిన మెయిన్ సిలబస్ పూర్తి చేయాలని డిమాండ్ చేయగా అందుకు ఆమె అంగీకరించారు. బుక్‌ఫండ్, స్టైఫండ్ కూడా విడుదల చేస్తామన్నారు. ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. పరిశుభ్రత విషయంలో కూడా సంబంధిత అధికారులకు ఆమె అక్కడి నుంచే ఆదేశాలు జారీ చేశారు. తమ సమస్యలను విని సానుకూలంగా స్పందించిన యోగితారాణాకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు ప్రమాదాల నివారణపై కార్యాచరణ

సాక్షి, సిటీ బ్యూరో: రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు హైదరాబాద్ ట్రాఫిక్ విభాగం ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. ట్రాఫిక్‌తోపాటు ఆర్టీఏ, జీహెచ్ఎంసీ, ఎస్ సీబీ, ఎన్ హెచ్ఏఐ, ఆర్ అండ్ బీ తదితర విభాగాలతో రోడ్ యాక్సిడెంట్ అనాలసిస్ గ్రూప్ (ఆర్ఏఏజీ) వాట్సాప్ గ్రూప్‌ను రూపొందించినట్టు హైదరాబాద్ అదనపు కమిషనర్ (ట్రాఫిక్) జి.సుధీర్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా విభాగాల నిరంతర విశ్లేషణతో రోడ్డు ప్రమాదాలు గత ఏడాది తో పోలిస్తే 2023లో 10–15 శాతం తగ్గాయన్నారు.

శనివారం నాంపల్లిలోని ట్రాఫిక్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ మీటింగ్ జరిగింది. ప్రతి రోడ్డు ప్రమాదాన్నీ సాంకేతికంగా విశ్లేసిస్తున్నామని తెలిపారు. పాదచారులు, వాహనదారుల భద్రత నేపథ్యంలో పెండింగ్‌లో ఉన్న రోడ్డు ఇంజినీరింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు.

హృద్రోగ బాధిత చిన్నారుల చికిత్స పరికరానికి పేటెంట్



డాక్టర్ నాగేశ్వర్‌రావు

సాక్షి, సిటీబ్యూరో: పుట్టుకతోనే గుండె సమస్యలతో జన్మించే శిశువుల కోసం రెయిన్‌బో ఆస్పత్రి వైద్యులు శస్త్ర చికిత్సకు ప్రత్యామ్నాయ చికిత్సా విధానాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఈ విషయాన్ని ఆస్పత్రి ప్రతినిధులు తెలిపారు. ప్రతి 1000 మంది చిన్నారుల్లో 10 మంది పుట్టుకతో గుండె సమస్యలతో జన్మిస్తున్నారు. వీరిలో వెంట్రిక్యులర్ సెప్టల్ డిఫెక్ట్ (వీఎస్‌డీ) అనే సమస్యతో శ్వాస తీసుకోలేకపోవడం, ఆహారం తీసుకోలేకపోవడం, తక్కువ బరువు తదితర గుండె సంబంధ అనారోగ్య లక్షణాలు కనిపిస్తున్నాయన్నారు. చికిత్స అందని చిన్నారులు తరచు న్యుమోనియా, పల్మనరీ హైపర్ టెన్షన్, గుండె ఇన్ఫెక్షన్లు వంటి తీవ్రమైన సమస్యలతో మృత్యువాతపడే అవకాశం ఉందన్నారు. వీఎస్‌డీ చికిత్స కోసం ప్రస్తుతం ఓపెన్ హార్ట్ సర్జరీ మాత్రమే అందుబాటులో ఉందన్నారు. ఈ నేపథ్యంలో నగరానికి చెందిన రెయిన్‌బో చిల్డ్రన్ హార్ట్ ఇన్‌స్టిట్యూట్‌కి చెందిన డాక్టర్ నాగేశ్వరరావు కోనేటి తన బృందంతో కలిసి ఈ సరికొత్త డివైజ్‌ను రూపొందించారని తెలియజేశారు. ది కోనార్–ఎమ్ఎఫ్ (కోనేటి నాగేశ్వరరావు మల్టీ ఫంక్షనల్) ఆక్లూడర్ అనే పేరుతో ఈ డివైజ్ ఇప్పటికే అంతర్జాతీయంగా పలు దేశాల్లో వినియోగిస్తున్నారన్నారు. తాజాగా దీనికి పేటెంట్ హక్కులు సైతం లభించాయని వివరించారు. 2009వ సంవత్సరం నుంచి తమ వైద్య బృందం చేసిన కృషి ఫలితమే ఈ పేటెంట్ హక్కు లభించిందని వారు వెల్లడించారు.

ఆగని ఫీ'జులుం'!

దిల్‌సుఖ్‌నగర్‌లోని ఓ కార్పొరేట్ జూనియర్ కళాశాల యాజమాన్యం పూర్తి ఫీజు చెల్లించలేదని విద్యార్థులపై వేధింపులకు దిగింది. ఏకంగా శనివారం ప్రథమ సంవత్సరానికి సంబంధించిన ఎథిక్స్, హ్యూమన్ వాల్యూస్ పరీక్షలు రాస్తున్న సుమారు 20 మంది విద్యార్థుల హాల్ టికెట్‌లు వెనక్కి తీసుకొని వారిని కళాశాల బయట నిలబెట్టింది. పూర్తి ఫీజు క్లియర్ చేస్తే తప్ప పరీక్షలు అనుమతిచ్చేది లేదని యాజమాన్యం స్పష్టం చేసింది. కొందరు విద్యార్థులు తమ తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి కొంత మొత్తం ఫీజులు చెల్లించడంతో హాల్ టికెట్ వెనక్కి ఇచ్చి పరీక్షలకు అనుమతించింది.

- కార్పొరేట్ కళాశాలల్లో హాల్ టికెట్లతో ఫీజుల ముడి
- ఈ నెల 15 నుంచి ప్రారంభంకానున్న ఇంటర్ పరీక్షలు
- ఆందోళనలో విద్యార్థులు

సాక్షి, సిటీబ్యూరో: కార్పొరేట్ జూనియర్ కళాశాలల్లో 'ఫీ'జులం ఆగడం లేదు. ఈ నెల 15 నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కళాశాల ఫీజుల క్లియరెన్స్ కోసం విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి పెరిగింది. ఇప్పటికే పరీక్షల భయంతో విద్యార్థులు మానసిక ఒత్తిడిలో ఉండగా, తాజాగా ఫీజుల వేధింపులు మరింత ఆందోళనకు గురి చేస్తున్నాయి. వాస్తవంగా కళాశాలను బట్టి విద్యా సంవత్సరానికి ఫీజులు రూ. 40 వేల నుంచి రూ. 60 వేల వరకు ఉన్నాయి. ఇప్పటికే 70 శాతం విద్యార్థులు పూర్తి స్థాయి ఫీజు చెల్లించగా, మిగిలిన 20 శాతం విద్యార్థుల ఫీజు కొంత పెండింగ్‌లో ఉంది. అయితే పూర్తిగా చెల్లించిన ఫీజులో సైతం 15 శాతం వరకు పుస్తకాల పేరిట కోత విధించిన యాజమాన్యం మిగతా ఫీజు క్లియర్ చేయాలంటూ వేధిస్తున్నట్లు విద్యార్థులు ఆరోపిస్తున్నారు. వార్షిక పరీక్షలు సమీపిస్తుండటంతో హాల్ టికెట్లకు ఫీజుతో ముడి వేసింది. ఇప్పటికే జారీ చేసిన హాల్ టికెట్లు సైతం వెనక్కి తీసుకుంటూ ఒత్తిడి పెంచింది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు అప్పు చేసి ఫీజులు చెల్లించే పరిస్థితి నెలకొంది.

పరీక్షలకు సన్నద్ధం

